తెలుగు జాతీయ దినపత్రిక
వార్త 21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-8-2017 శనివారం సంపుటి :23 సంచిక : 192 పేజీలు :12 వెల : 5.00

ఉపరాష్ట్రపతి పీఠంపై ఉషా'పతి'



శుక్రవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ దర్బార్‌హాల్‌లో ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడుచే ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

అచ్చ తెలుగుదనంతో దేవుడి మీద ప్రమాణం

మనం శత్రువులం కాదు రాజకీయ ప్రత్యర్థులం

సభలో నిర్ణయాత్మక చర్చలు జరిగేలా చూస్తానని వెంకయ్య హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : భారత 13వ ఉపరాష్ట్రపతిగా ఎం.వెంకయ్యనాయుడు ప్రమాణస్వీకారం చేసారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లోని దర్మార్ హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్య క్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. పూర్తి తెలుపురంగు లుంగీ, చొక్కాలతో తెలుగుదనం ఉట్టిపడే దుస్తులతో ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన దేవుని పేరిట హిందీలో ప్రమాణం చేసారు. ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ఉపరాష్ట్రపతి హన్సారీ, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, రాజ్యసభ విపక్ష నేత కాంగ్రెస్ పార్టీ నాయకుడు గులాంనబి ఆజాద్‌లతో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, బిజెపి జాతీయ పార్టీ అధినేత అమిత్‌షా, సీనియర్‌నేత అద్వానీ, సమాజ్‌వాది పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ నేత తారిక్ అన్వర్, సిపిఐనేత డిరాజా,తృణమూల్ కాంగ్రెస్‌నాయకుడు సుదీప్‌బంధో పాధ్యాయ, డెరెక్ ఒబ్రెయిన్ అన్నాడిఎంకె నేతలు పలువురు ఎంపిలు, నాయకులు, వెంకయ్య నాయుడు భార్య ఉష,కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, బీహార్ ముఖ్య మం త్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన వెంకయ్యనాయుడుకు ప్రత్యేక అభి నందనలు తెలిపారు.

సమయం సద్వినియోగం చేద్దాం: అనంతరం రాజ్యసభ ఛైర్మన్‌గానూ బాధ్యతలు స్వీకరించిన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ సభా కార్యక్రమాలునిరాఘాటంగా జరిగితేనే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని, ముందస్తుగా కేటాయించుకున్న సమయాలను సద్వినియోగం చేసుకోవాలని సభ్యులను కోరారు. అనవసర వివాదాలు, సంచలనాలకు దూరంగా సభలో జరిగే చర్చలను మీడియా ప్రజా బాహుళ్యానికి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, ≫2

వరుసగా నాలుగు రోజులు సెలవులే

హైదరాబాద్, ఆగస్టు 11: బ్యాంకులకు వరుస సెలవులు వస్తున్నాయి. శనివారంనుంచి వరుసగా నాలుగురోజులపాటు బ్యాంకులు మూతపడుతున్నాయి. ఈనెల 12వ తేదీ రెండోశనివారం, 13న ఆదివారం, 14న శ్రీకృష్ణ జన్మాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సవం కావడంతో నాలుగురోజులు బ్యాంకుల కార్యకలాపాలు నిలిచిపోతాయి. ఆన్‌లైన్ డిజిటల్ లావాదేవీలకు మాత్రమే వెసులుబాటు ఉంది. ఇప్పటికే అరకొర నగదు,పనిచేయని ఎటిఎంలు, నోక్యాష్ బోర్డులతో తలబొప్పికట్టిస్తున్న బ్యాంకులు వరుస సెలవులతో ఖాతాదారులకు మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు ఈనెల 25వతేదీనుంచి కూడా వరుసగా మూడురోజులు బ్యాంకులకు సెలవులు రానున్నాయి. 25న వినాయక చవితి, 26న నాల్గవ శనివారం, 27న ఆదివారం కావడంతో మూడురోజులు కార్యకలాపాలు నిలిచిపోతున్నాయి.



ప్రాజెక్టు పనుల జాప్యంపై సిఎస్ అసంతృప్తి

గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయండి

బాగా పనిచేసే ఉద్యోగులకు ప్రోత్సాహకాలు: దినేష్ కుమార్

విజయవాడ, ఆగస్టు11 ప్రభాతవార్త: పట్టణ ప్రాంతాల్లో సేకరించే వ్యర్థాల నుంచి విద్యుత్, సేంద్రియ ఎరువుల తయారీకి సంబంధించిన ప్రాజెక్టులను గడువులోపు పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లిప్తంగా వ్యవహరించే సంస్థలకు ఇప్పటి నుంచే హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పురపాలక, నగర పాలక సంస్థల పరిధిలో నెలకొల్పనున్న 63మెగావాట్ల విద్యుత్ ఉప్పత్తి ప్రాజెక్టు పనుల్లో జాప్యం చోటు చేసుకుంటుండటంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికి కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ ప్రాజెక్టులకు ≫2

నంద్యాల ఉపఎన్నికలో విచ్చల విడిగా డబ్బు పంపిణీ



శుక్రవారం కర్నూలులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

మద్యం, ధనప్రవాహంపై ఇసికి ఫిర్యాదు

తమిళనాడు ఆర్‌కెనగర్ ఎన్నిక కన్నా మించిన నంద్యాల: మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 11, ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికలకు టిడిపి, ప్రతిపక్ష పార్టీలు విచ్చలవిడిగా డబ్బులు చల్లి ఓట్లు వేయించుకునేలా వ్యవహరి స్తున్నాయని కాంగ్రెస్ మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. తమిళనాడు ఆర్‌కెనగర్‌లో ఎన్నికల నోటి ఫికేషన్ వెలువడగానే డబ్బులు విచ్చల విడిగా ఓటర్లకు పంపిణీ చేయడంతో ఎన్నికలను కమిషన్ వాయిద వేయడం జరిగిందన్నారు. ప్రసుత్తం నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ 2019 ఎన్నికల్లో అధికారంలోకి రావాలనే దు రుద్దేశంతో రాష్ట్ర మంత్రులు నంద్యాల్లో మకాం వేసి ఓటర్లకు డబ్బులు, అభివృద్ధి చూపిస్తు న్నారని, కాని ప్రజల అవసరాలను మరిచిపోవడం చాలా బాధాకరంగా ఉంద న్నారు. నంద్యాల్లో ఏడాదికి రావాల్సిన మద్యం ఆదాయం మూడు ≫2



వైభవంగా మంత్రి శిద్దా షష్ట్యబ్ది వేడుక




శుక్రవారం గుంటూరులో మంత్రి శిద్దా దంపతులను సత్కరిస్తున్న మంత్రి ఉమామహేశ్వరరావు, హాజరైన అతిరథులు

ఒంగోలు టౌన్, ప్రభాతవార్త: రాష్ట్ర అటవీశాఖ,పర్యావరణ శాఖమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతుల షష్టిబ్ది పూర్తి మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం స్థానిక గుంటూరు రోడ్డులోని ఏ-1 ఫంక్షన్ హాలునకు మంత్రి శిద్దా, లక్ష్మీపద్మావతి దంపతులను వేదపు రోహితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కుటుంబ సభ్యులు తోడ్కొని వచ్చారు. ఈ సందర్భంగా టిటిడి వేద పండితులు, పెనుకొండ దేవస్థానం, అష్టలక్ష్మీ పీఠం, అహోబిలం స్వామి మంత్రి శిద్దా, లక్ష్మీపద్మావతి దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సుజయకృష్ణరంగారావు, దేవినేని ఉమా, పి నారాయణ, నక్కా ఆనంద్ బాబు, అచ్చెన్నాయుడు, పత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, జవహార్, గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర వి వినయ్‌చంద్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్సీలు మాగుంట శ్రీనివాసరెడ్డి, కరణం బలరాం, పోతుల సునీత, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, డోలా స్వామి, ఆమంచికృష్ణమోహన్, గొట్టిపాటి రవికుమార్, పోతుల రామారావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, వినుకొండ, గురజాల ఎమ్మెల్యేలు జివియస్ఆర్ ఆంజనేయులు, ఎరపతినేని శ్రీనివాసరావు, మాజీమంత్రులు నందమూరి హరికృష్ణ, పీతల సుజాత, జేఆర్ పుష్పరాజ్, మాజీ ఎమ్మెల్యేలు బియన్ విజయకుమార్, డాక్టర్ దివి శివరాం, టిడిపి ఇన్‌చార్జిలు కరణం వెంకటేష్ తదితరులు పాల్గొని మంత్రి శిద్దాకు షష్ట్యబ్దిపూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

ఆగస్టు 15 నాటికి తెలంగాణ సిఎం 1 లక్ష ఉద్యోగాల ప్రకటన చేయాలి: ఒయు సదస్సులో జస్టిస్ చంద్రకుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 11, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను నిర్మూలించడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ సామాజిక జేఏసీ ఛైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో శుక్రవారం లైబ్రరీ ఐసీఎస్ఎస్ఆర్ హాల్లో తెలంగాణ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ వస్తే ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని, 1 లక్ష ఉద్యోగాలను బర్తీ చేస్తానని తెలిపిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు నీటి మూటలుగా మిగిలాయన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణలో నిరుద్యోగులను మోసంచేస్తున్నారని దుయ్యబట్టారు. చివరకు నిర్వహించిన ఎస్సై ఫలితాలను కూడి విడుధల చేయలేదన్నారు. ఆగస్టు 15 రోజున 1 లక్ష ఉద్యోగాల ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోటీపరీక్షల నింవిద్యార్థులు మాట్లాడుతూ తక్షనమే ఉద్యోగ ప్రకటన చేయకపోతే రాష్ట్రవాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. పోటీపరీక్షల నిపుణులు ఆకిల రాగవేందర్, విద్యార్థి నాయకులు సాంబగౌడ్, బాలలక్ష్మి, అంజి, తూమునవీన్ తదితరులు ఉన్నారు.

వారం - వర్జ్యం

12-8-2017 శనివారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
పంచమి రా. 9.34
ఉత్తరాభాద్ర ఉ. 6.15
రేవతి తె. 5.15
రా. ఉ. 9.00-10.30
వ. సా. 5.39-7.14

హైదరాబాద్‌కు 30 ఏళ్ల ప్రణాళిక

నగర మంచినీటి కోసం మరో 2 రిజర్వాయర్లు

హైదరాబాద్ నగరాభివృద్ధిపై తెలంగాణ కెసిఆర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు11: హైదరాబాద్‌కు పదేళ్ల ప్రణాళిక రచించాలని, అందుకు అనుగుణంగానే ఇప్పటి నుంచీ ప్రతీ పని చేసుకోవాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే 30 ఏళ్లు ఏర్పడే అవసరాలకు తగినట్లు ప్రణాళిక సిద్ధం చేయాలని, పదేళ్ల కోసం కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. నగరం కోసం రెండు మంచినీటి రిజర్వాయర్లు నిరి ్మంచడంతో పాటు రహదారులు, మురికి కాలువలు, వరద కాలువలు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం,రవాణా సదుపాయాలు, మార్కెట్లు, టాయిలెట్లు, పచ్చదనం తదితర అంశాల్లో నగరం ఎలా ఉండాలో ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. హైదరాబాద్ నగరాభి వృద్ధిపై ప్రగతి భవన్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి కెసిఆర్ సమీక్ష నిర్వ హించారు. ఈ సమీక్షలో సిఎం మాట్లాడుతూ 'హైదరాబాద్ నగరం శరవే గంగా పెరుగుతున్నది, పెరిగే జనాభాకు అనుగు ణంగా అవసరాలు కూడా పెరుగుతాయి. వీటిని దృష్టిలో పెంచుకుని మనం ప్రణాళికలు వేయాలి. రాబోయే 30 ఏళ్లకు ఈ నగరం ఎలా ఉంటుంది? జనాభా ఎంత పెరుగు తుంది? అప్పుడు ఏర్పడే అవసరాలు ఏమిటీ? అనే కల్పన ఉండాలి. దానికి అనుగుణంగా ఇప్పటి నుంచే ఏర్పాట్లు ఎలా చేయాలి? అని ఆలోచించాలి. కనీసం పదేళ్ల కోసం కార్యాచరణ ప్రణాళిక వేయాలి. ఇప్పటి నుంచి చేసే ప్రతీ పని ఆ ప్రణాళికలో భాగం అయి ఉండాలి' అని నిర్దేశిం చారు. 'ప్రజలకు నిరంతరం కరెంట్ అందివ్వడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చాం. అందులో విజయం సాధించాం. మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చేందుకు ప్రాజెక్టులు నిర్మిస్తున్నాం. రైతులకు సాగునీరు అందివ్వడం కోసం ప్రాజెక్టులు కడుతున్నాం. విద్యుత్, నీటిపా రుదల ప్రాజెక్టులు బాగా సాగుతున్నాయి. ఇక ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించే విషయంలో ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తుంది. తెలంగాణలో నగరాలు, పట్టణాల్లో నివసించే జనాభా విపరీతంగా పెరుగుతోంది. దీనికి అనుగుణంగా వస తులు కల్పించాలి. ముఖ్యంగా హైదరాబాద్ నగంరలోని కోటీ జనాభా ఉంది. ఈ నగరంపై అత్యంత ఎక్కువ దృష్టి పెట్టాలి.

SINGAM KUIL ORANGE FRIDAY
Draw No:113 DrawDate on:11/08/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 259737
2nd Prize Rs.7,000/- 36646
3rd Prize Rs.3,500/-
02220 10095 11735 24094 26827
58309 68633 70599 87976 88032
4th Prize Rs.200/-
1313 1988 2174 3401 3420 3499 7533
7671 8711 8855
5th Prize Rs.100/-
1051 1333 3494 4390 6093 6599 6624
6929 8861 9755
6th Prize Rs.50/-
0169 1528 3394 5052 6589 7952 9177
0263 1591 3445 5093 6663 8014 9277
0373 1626 3463 5202 6724 8063 9505
0406 1667 3476 5646 6727 8079 9529
0503 1677 3563 5777 6743 8086 9536
0673 1736 3591 5781 6851 8094 9555
0681 1864 3742 5876 6927 8172 9595
0686 2092 3751 5929 7208 8308 9642
0818 2316 3836 5949 7297 8350 9786
0859 2558 4156 6191 7361 8488 9884
0952 2565 4408 6257 7463 8524
1120 2990 4413 6410 7608 8560
1243 3192 4546 6471 7638 8612
1269 3198 4707 6517 7799 9053
1460 3338 4724 6573 7889 9165

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 199236
2nd Prize Rs.7,000/- 31776
3rd Prize Rs.3,500/-
06634 22977 24693 34082 49872
71318 82739 86155 93791 98896
4th Prize Rs.200/-
0253 0864 2957 3140 3710 4205 5099
6205 7536 8821
5th Prize Rs.100/-
2780 4324 5806 6075 6103 7908 8044
8727 8954 9493
6th Prize Rs.50/-
0172 2162 3232 4521 5648 7429 9160
0372 2181 3342 4621 5684 7659 9222
0427 2187 3413 4729 5844 7752 9270
0535 2238 3477 4827 5966 7909 9348
0706 2512 3559 4828 6046 7931 9395
0710 2560 3657 4873 6251 7937 9720
1126 2598 3756 4973 6271 8109 9723
1263 2663 3849 4981 6352 8132 9804
1325 2723 3987 5085 6562 8239 9816
1346 2803 4070 5134 6640 8307 9935
1458 2814 4098 5258 6672 8354
1516 2825 4333 5437 6787 8480
1808 2835 4386 5453 6913 8654
1979 2947 4427 5472 7154 8961
2157 3183 4485 5482 7184 9153

ROSA DEER GOLD FRIDAY
Draw No:113 DrawDate on:11/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 928239
2nd Prize Rs.7,000/- 96763
3rd Prize Rs.3,500/-
12077 30014 35246 47336 50052
60569 66822 75030 78740 93255
4th Prize Rs.200/-
1352 1746 5164 5544 5757 6327 6497
8796 9242 9417
5th Prize Rs.100/-
1082 2394 3241 3244 3798 7005 7063
7171 8814 9273
6th Prize Rs.50/-
0028 2118 3284 4726 6901 8227 9027
0291 2137 3285 4946 7037 8401 9052
0548 2261 3524 4990 7103 8477 9105
0555 2349 3632 5129 7170 8512 9109
0685 2412 3661 5209 7294 8515 9281
0698 2434 3688 5605 7298 8544 9551
0929 2494 3706 5847 7478 8614 9577
0971 2724 3779 6062 7542 8642 9578
1116 2732 3800 6331 7603 8686 9596
1367 2742 3936 6564 7715 8734 9974
1380 2777 4010 6583 7847 8749
1459 2832 4028 6628 7873 8762
1465 3063 4469 6720 7995 8788
2030 3068 4614 6749 8187 8793
2081 3227 4637 6796 8197 8953

DEER SERIES
1st Prize Rs.10,000/- D 757685
2nd Prize Rs.7,000/- 59889
3rd Prize Rs.3,500/-
11594 24712 29786 30172 31311
50062 51324 63579 90600 92136
4th Prize Rs.200/-
0468 0939 1552 1852 2537 3593 3989
4302 8074 9210
5th Prize Rs.100/-
1641 2023 3271 4949 5002 5858 6460
7012 7389 8663
6th Prize Rs.50/-
0151 1392 2699 3866 6092 7253 9143
0151 1416 2712 4129 6145 7266 9219
0271 1470 2875 4135 6218 7548 9506
0430 1537 2978 4310 6220 7604 9510
0615 1562 3033 4454 6484 7665 9588
0649 1570 3044 4488 6536 7677 9668
0689 1770 3098 4591 6606 7740 9700
0795 1921 3124 4687 6685 7918 9725
0823 1932 3184 5622 6693 7946 9868
0914 2326 3214 5766 6797 8279 9957
1115 2365 3229 5837 7060 8609
1279 2373 3298 5955 7071 8664
1317 2383 3364 5993 7145 8709
1329 2421 3651 6007 7155 8799
1389 2444 3679 6071 7249 9000

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:113 DrawDate on:11/08/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 928751
2nd Prize Rs.7,000/- 30419
3rd Prize Rs.3,500/-
04373 12471 20087 35873 41160
47030 55507 56624 57677 62377
4th Prize Rs.200/-
3159 4312 4538 5066 6038 6056 6121
9368 9820 9912
5th Prize Rs.100/-
0349 0516 1891 2998 3766 3992 5523
7397 8260 9572
6th Prize Rs.50/-
0122 1717 2983 4143 5400 7026 8773
0241 1739 3062 4215 5411 7038 9163
0280 1848 3083 4354 5422 7040 9312
0343 1898 3202 4441 5675 7195 9393
0408 1994 3315 4772 5780 7330 9608
0547 1995 3374 4830 5915 7480 9609
0738 2367 3491 4852 5920 7558 9620
0830 2425 3512 4896 5940 7736 9810
0874 2546 3528 4922 6169 7874 9841
1091 2621 3553 4994 6333 7879 9858
1124 2631 3590 5025 6401 8042
1162 2651 3603 5149 6485 8137
1275 2675 3726 5226 6567 8178
1439 2707 3782 5376 6605 8551
1593 2772 4080 5386 6701 8770

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 152160
2nd Prize Rs.7,000/- 52620
3rd Prize Rs.3,500/-
11417 16489 31757 32613 33568
40904 45259 83006 93309 94893
4th Prize Rs.200/-
0164 1013 1164 2126 2414 3773 5479
5918 6619 8672
5th Prize Rs.100/-
0322 0400 1724 2737 3346 3382 4002
6031 6623 8690
6th Prize Rs.50/-
0097 1728 3109 4363 6308 7785 9289
0276 1760 3158 4457 6351 7842 9322
0420 1935 3304 4634 6462 7902 9466
0546 2064 3307 4904 6490 8026 9490
0601 2182 3683 4913 6516 8151 9517
0650 2189 3761 5041 6549 8290 9724
0912 2200 3872 5095 6636 8326 9898
0955 2263 3919 5347 6707 8355 9955
1251 2298 3955 5396 7150 8363 9966
1327 2344 3975 5419 7178 8423 9998
1475 2351 3981 5455 7270 8702
1510 2451 4020 5471 7349 8940
1538 2773 4240 6035 7589 8994
1605 2973 4252 6163 7689 9019
1702 3108 4360 6263 7706 9255

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:113 DrawDate on:11/08/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 940737
2nd Prize Rs.7,000/- 76146
3rd Prize Rs.3,500/-
15828 19147 25563 38394 43726
49402 74524 80016 97052 98340
4th Prize Rs.200/-
0059 0622 3236 4065 4272 5040 6506
6535 7848 9768
5th Prize Rs.100/-
0008 2700 3415 4367 4848 5010 5800
7000 7126 9523
6th Prize Rs.50/-
0042 2010 2731 4234 5739 7312 9183
0098 2037 2822 4242 6280 7455 9276
0588 2076 2906 4275 6365 7476 9622
0596 2096 2975 4308 6388 7568 9641
0806 2105 3143 4323 6441 7716 9696
0841 2155 3145 4514 6498 7743 9794
0946 2163 3165 4680 6533 7748 9844
1054 2252 3207 4775 6559 7990 9859
1241 2274 3257 4915 6625 7992 9954
1386 2472 3385 5021 6776 8073 9985
1394 2479 3546 5153 7056 8314
1408 2520 3787 5558 7144 8479
1529 2614 3803 5624 7190 8568
1569 2694 4023 5686 7200 8588
1635 2721 4058 5734 7235 9047

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 046609
2nd Prize Rs.7,000/- 13226
3rd Prize Rs.3,500/-
02639 10335 17266 38704 43950
55294 64458 79918 80119 94577
4th Prize Rs.200/-
5001 6013 6745 7110 7846 8319 8360
8645 8939 9687
5th Prize Rs.100/-
1267 3047 5254 6802 6919 7262 7553
8593 8594 9926
6th Prize Rs.50/-
0005 2239 3643 5090 6364 7884 9098
0113 2276 3770 5180 6366 7974 9099
0571 2348 3833 5211 6393 7997 9124
0905 2485 4095 5425 6565 8078 9352
0970 2603 4269 5440 6830 8157 9472
0996 2682 4350 5612 6831 8618 9495
1354 2708 4391 5660 6965 8661 9830
1384 2865 4632 5667 7062 8708 9832
1419 3019 4696 5704 7464 8752 9903
1734 3026 4838 5809 7519 8805 9994
2103 3042 4891 5824 7576 8872
2134 3079 4938 5894 7641 8902
2135 3209 4995 6182 7658 8962
2178 3288 5062 6305 7668 9002
2203 3460 5065 6309 7705 9096

ఉషా'పతి'



ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకయ్యనాయుడు

>> ఇందుకు తగినట్లు మీడియా యాజమాన్యాలు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. సభలో నిర్ణయాత్మక చర్చలు జరిగేలా చూస్తానని, అందుబాటులో ఉన్న సమయం ఆధారంగా సభ్యులందరికీ అవకాశాలిస్తానని అన్నారు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. వివిధ రాజకీయ పక్షాల నుంచి వచ్చిన సభ్యులు శత్రువులు కాదని, కేవలం రాజకీయ ప్రత్యర్థులం మాత్ర మేనని గుర్తించుకుని సభలోకి రావాలని, అర్ధవంతమైన చర్చలకు సంసిద్ధం కావాలని సూచించారు.

తన రాజకీయ జీవితంలో ఎక్కువ కాలం ప్రతి పక్షంలో ఉన్నందునే అనేక అంశాలపై అవగాహన పెంచుకోగలిగానని, అయితే ప్రస్తుతం చట్టసభలు కేవలం నంబర్‌గేమ్‌లకు వేదికలుగా మారి పోతుండటం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. దేశవ్యవహారాలపై ఇప్పు డిప్పుడే యువతరం ఆసక్తి చూపుతోందని, యువత నిర్ణయాలు అనేక దేశాలలో చరిత్ర సృష్టించిన విషయాన్ని సభ్యులు గుర్తించడం ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకునే ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామిక దేశంలో అనేక భావనలు, ఆలోచనలు ఉండొచ్చు, కానీ అన్నింటినీ కలగులుపుకుంటూ, ప్రజల తీర్పులను గౌరవించుకుంటూ ముందుకుసాగాలని అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా వివిధ నేపథ్యాలున్న పార్టీలలో ఉన్న మనమంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు.

అనుభవానికి స్వాగతం: సుదీర్ఘకాలం పార్లమెంటు సభ్యుడిగా పనిచేసిన వెంకయ్యనాయుడు సాధారణ రైతు కుటుంబం నుంచి భారతీయ పాలనకు ఉపరాష్ట్రపతిగా ఎదగటం హర్షణీయమని అన్నారు ప్రధాని మోడీ. ఆయన సుదీర్ఘ అనుభవం ఈ దేశాన్ని మరింత ఎత్తుకుతీసుకు వెళ్తుందని తను కాంక్షిస్తున్నానని అన్నారాయన.

సుశిక్షితుడైన సభా సంరక్షకుడు : తనదైన శైలిలో ఇతరులపై మాటల తూటాలు పేల్చిన వెంకయ్యనాయుడు ఇప్పుడు రాజ్యసభ ఛైర్మన్‌గా సరికొత్త పాత్ర పోషించనుండటం ఆసక్తి కర పరిణామమని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. సున్నిత అంశాలపై, అర్ధవంతమైన చర్చలు జరిగేలా చూడగల సుశిక్షితుడైన సభా సంరక్షకుడు లభించాడని, రాజ్యాంగ నియమాలు, విధా నాలు, సభని సజావుగా నడిపించగలరన్న ధీమా తనకు ఉందని, ఇం దుకు సభ్యులు కూడా సహకరించాలని కోరారు.

డబ్బు పంపిణీ

>> నెలల్లో వచ్చిందంటే ఎంత వరకు ప్రజలను పక్కదారి పట్టిస్తున్నా రో అర్థ అవుతుందన్నారు. నంద్యాల్లో ఓటర్లకు డబ్బులు విచ్చలవిడిగా పంపి ణీ జరగుతున్న విషయాన్ని పట్టించు కుని ఎన్నికలను వాయిద వేసే విష యంపై నిర్ణయం తీసుకోవాలని కోరా రు. నంద్యాల్లో జరుగుతున్న అక్రమ మద్యం ధన ప్రవాహంపై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల వాఖ్యల వల్ల నంద్యాల ఓటర్లు భయభ్రాంతులకు గురవుతున్నా రు. తక్షణమే ఈసి దృష్టికి కలెక్టర్ తీసుకు వెళ్లాలని కోరారు. శ్రీశైలంలో డ్యాంలో తాగడానికి చుక్కనీరు లేదు కాని నంద్యాల్లో మద్యం ఏరులై పారు తున్న కలెక్టర్ కాని ఎన్నికల కమిషన్ ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థ కావడం లేదన్నారు. ఈసీ కూడ అధి కార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తుందా అనే అనుమానాలు వ్యక్తం మవుతున్నా యన్నారు. నాయకలు చేస్తున్న వాఖ్యల పై ఉప ఎన్నికలు ప్రాంతం మంచి వా తావరణంలో జరిగే అవకాశం లేదన్నా రు. 20ఎళ్లుగా ఫ్యాక్షన్ అనేదే లేదు టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హత్యలు ఎక్కవగా జరుగుతు న్నాయన్నారు. అధికారం కోసం చం ద్ర బాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు చేయక పోగా నంద్యాల అభివృద్ధి చేస్తామని అసత్య ప్రచారాలు చేసి ఓట్లు వేయించుకోవాలని చూస్తే ప్రజలు నమ్మరన్నారు. తెలుగు రాష్ట్రాల విభజ న సమయంలో టిడిపి, బిజెపి రెండు పార్టీలు బలపరిచి నందు వల్లే రాష్ట్ర విభజన జరిగిందే తప్ప కాంగ్రెస్ ఏక పక్షంగా తీసుకున్న నిర్ణయం కాదని ఇది ప్రజలు తప్పక గ్రహించాలన్నారు. అలాంటి తప్పుడు వాగ్దానాలతో కేంద్రం లో మోది, రాష్ట్రంలో టిడిపి చంద్రబా బునాయుడు అధికారం చేజిక్కించుకు న్నారన్నారు. గత మూడేళ్లుగా బిజిపి టిడిపి పార్టీ పరిపాలను ప్రజలు చూస్తు న్నారని, తిరగి 2019 ఎన్నికల్లో కేం ద్రంలో, రాష్ట్రం కాంగ్రెస్ తప్పక అధికారంలోకి వస్తుందన్నారు. ప్రత్యేక హోదా విషయంలో టిడిపి,వైసిపి పార్టీలు పాంత్రీయ పార్టీలు ప్రత్యేక హోదా తేవాలంటే జాతీయపార్టీ అయిన కాంగ్రెస్‌కే సాధ్యం అవుతుందే తప్ప ఏ పార్టీలకు సాధ్యం కాదని అవి కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఉద్దేశం తప్ప ప్రజలను పాలించాలనే ఆలోచన లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు మరిచిపోలేదని తమ పార్టీని కూడ ఉనికి చాటుకునేందుకు పోటీలో దిగామని తప్పక ప్రజలు గుర్తిస్తారన్నారు. గుండ్రేవుల నిర్మాణాం చేపడుతామని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి నిర్మాణా విషయం ఊసేలేదన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాదిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి ఛైర్మన్ ఆకెపోగు వెంకటస్వామి, డిసిసి ఉపాధ్యాక్షుడు అశోక్‌రత్నం, మదనగోపాల్, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, పెద్దారెడ్డి, ఖలీల్ బాష, చున్నిమియ్య, సారమ్మ పాల్గొన్నారు.

సిఎస్ అసంతృప్తి



శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న సీఎస్ దినేష్‌కుమార్

>> అవసరమైన స్థలాన్ని గుర్తించకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018మార్చి నాటికి గుంటూరు 15మెగావాట్లు, విశాఖపట్టణం 15మెగావాట్లు, తిరుపతి 6మెగావాట్లు పూర్తి అవుతాయని అధికారులు చెప్పారు. విజయనగరం, తాడేపల్లిగూడెం, మచిలీపట్నం, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప ప్రాంతాల్లోని విద్యుత్ ప్రాజెక్టులను కూడా ఒప్పందం ప్రకారం గడువులోపు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విదు ్యత్ ప్రాజెక్టులు నెలకొల్పనున్న ప్రాంతాలు మినహాయించి మిగిలిన పురపాలక సంఘాల్లో వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులు తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వ్యర్థాల నుంచి సేకరించే ప్లాస్టిక్‌ను గ్రామాల్లో రహదారులు నిర్మాణానికి ఉపయోగించు కోవాలని చెప్పారు. పురపాలక సంఘాల పరిధిలో తీసుకువచ్చిన సం స్కరణలు, అమలుపై సీఎస్ అంతృప్తి వ్యక్తం చేశారు. వీధి కుక్కలను నియంత్రించడానికి వివిధ పురపాలక, నగర పాలక సంస్థల పరిధిలో ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు నెలకొల్పినట్లు సీడీఎంఎ కె కన్నబాబు చెప్పారు. దీనివల్ల కుక్కలకు సంబంధించిన ఫిర్యాదులు చాలా వరకు తగ్గాయని చెప్పారు. అయితే వివిధ ఆసుపత్రుల్లో నమోదవుతున్న కేసులతో ఫిర్యాదు లెక్కలను పోల్చిచూడాలని అధికారులకు సిఎస్ సూచించారు. పురపాలక సంఘాల పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద 1045అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ స్కూల్స్ కింద అప్‌గ్రేడ్ చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. ఇందులో 685చోట్ల ఎల్ఈడీ టీవీలను అమర్చడం, పిల్లలను ఆకర్షించే విధంగా ఆ కేంద్రాల్లో వివిధ రంగుల బొమ్మలను ప్రద ర్శించడం, ఉచితంగా యూనిఫారం పంపిణీ చేసినట్లు అధికారులు చెప్పారు. దీనివల్ల పిల్లల హాజరుశాతం 23శాతం పెరిగిందని అధికారులు చెప్పారు. హాజరుశాతం పెరగడంపై సీఎస్ సంతృప్తి వ్యక్తం చేస్తూనే పట్టణ ప్రాంతాల్లో ఐఎంఆర్, ఎంఎంఆర్ విషయంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పురపాలక సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో బాగా పనిచేస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించాలని చెప్పారు. బాగా పనిచేసే ఉద్యోగులకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డులు అందజేస్తామ న్నారు. దీనివల్ల ఉద్యోగుల్లో కూడా ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి కరికల వలవన్, సీడీఎంఎ కె.కన్నబాబు, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ నుంచి పి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్లమ్ బిలియనీర్

కోట్లకు వారసుడు... సామాన్యుని చెంతకు... కుమారునికి ఓ వజ్రాల వ్యాపారి పరీక్ష!

నెల రోజుల పాటు మురికివాడలో జీవించిన కుమారుడు

నగరాన్ని వీడుతూ మీడియాతో అనుభవాన్ని పంచుకున్న హితార్థ్



హితార్థ్

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 11, ప్రభాతవార్త: అయన దేశంలోనే పేరుగాంచిన వజ్రాల వ్యాపారి. లక్షల కోట్లకు అధిపతి. ప్రతి ఏటా వేల కోట్ల టర్నోవర్. విలాసవంతమైన జీవితం. అయితే మనం ఇలాంటి వ్యక్తి కుమారులు ఎలా ఉంటారు అనుకుంటాం, లగ్జరీ కార్లతో తిరుగుతూ, జల్సా చేస్తూ జీవిస్తుంటారని అనుకుంటాం. కానీ స్వశక్తితో కష్టపడి పైకి వచ్చిన ఈ వ్యాపారి తన కుమారులను మాత్రం విలాసవంతంగా పెరిగేందుకు ఆసక్తి చూపలేదు. కష్టం అంటే ఏంటి, ఆ కష్టంలో ఉన్న సుఖం, దుఖం పిల్లలకు తెలియజేయాలనుకున్నాడు. ఈ క్రమంలో తన కుమారుడిని తన పేరు, పరపతి ఉపయోగించకుండా ఒక నెల పాటు కష్టపడి బ్రతకాలని సూచించాడు. తానెవరో ఎక్కడుంటాడో ఎవరికి తెలియకుండా సొంతంగా ఒక ఉద్యోగం సంపాదించుకొని పనిచేయాలని చెప్పాడు. కోట్లకు వారసుడైన ఆ కుమారుడు తన తండ్రి మాటను గౌరవించి తండ్రి ఇచ్చిన ఐదు వందల రూపాయల నోటుతో ఇంట్లో నుంచి బయకు వచ్చాడు. ఎక్కడా ఏం పనిచేయాలో ఆలోచించుకుంటూ హైదరాబాద్ నగరానికి చేరుకున్నాడు. నగరంలోని ఒక మురికివాడలో ఉన్న ప్లైవుడ్ షాప్ ఓనర్‌ను కలిసి తనకు పని ఇప్పించమని కోరాడు. అయితే ఆ యజమాని గుర్తింపు కార్డు అడిగినప్పటికీ తన వద్ద లేదని చెప్పి బ్రతిమిలాడుకొని పనిలో చేరాడు. అలా నెల రోజుల పాటూ మరో మూడు ప్రాంతాల్లో అడిడాస్, నైక్, మెక్‌డోనాల్డ్స్ లాంటి షోరూంలలో పనిచేసి చిన్న షాపుల్లో పనిచేస్తూ డెలివరీ బాయ్‌గా కూడా వస్తువులను మోస్తూ చాలీచాలనీ డబ్బులతో భోజనం చేస్తూ గడిపాడు. బస చేసేందుకు ఓ మురికివాడలోని తనతో పనిచేసే వారి గదిలో పదిమందితో కలిసి ఉన్నాడు. డబ్బు ఉండగానే కాదు ఆ డబ్బు కష్టపడితేనే వస్తుందని ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా చేసిన ఆ యువకుడి పేరు హితార్థ్ ధోలకియా వయస్సు 23 సంవత్సరాలు. దేశంలోనే పేరుగాంచిన గుజరాత్ రాష్ట్రం సూరత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి ఘన్ శ్యామ్ ధోలకియా చిన్న కుమారుడు. ఘన్ శ్యామ్ గత సంవత్సరం క్రితం దీపావళీ పండుగ రోజు తన ఉద్యోగులకు వందల సంఖ్యలో కార్లు, నివాసాలు బహుమతిగా ఇచ్చి వార్తల్లోకి ఎక్కారు. అదే విధంగా తన పెద్ద కుమా రుడు కూడా కేరళలోని ఓ బేకరీలో గుమస్తాగా పనిచేసి ఆయన పరిక్షను నెగ్గాడు. ఈ క్రమంలో చిన్న కుమా రుడు హితార్థ్ నెల రోజులు పూర్తి చేసుకున్న సంధ ర్భంగా ఆయన కుటుంబస భ్యు లందరూ కుమారుడిని చూసేందుకు హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈ సంధ ర్భంగా ఏర్పాటుచేసిన మీడి యా సమావేశంలో హితార్థ్ తన సాధారణ జీవితం, హైదరాబాద్ ప్రజలు, తాను ఎదుర్కొన కష్టాలు, సుఖాలను మీడియాకు వివరించాడు. తన తండ్రి సాంప్రదాయ జీవితంలో బాగంగా ఆయన ఆదేశాల మేరకు నగరానికి వచ్చి ఎవరికి తెలియకుండా సాధారణ జీవితం గడిపినట్లు తెలిపాడు. మొదట భాష సమస్య ఎదురైనప్పటికీ ఆ తరువాత ఇక్కడ తన తోటి వర్కర్‌లతో సఖ్యతగా గడుపుతూ పనిచేసుకున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం తనకు ఎంతగానో నచ్చిందని ధనవంతులు మొదలు చిన్నస్థాయి కూలీ వరకూ హైదరాబాద్‌లో బ్రతకవచ్చని అందుకు తగ్గ వాతావరణం ఇక్కడ ఉందన్నారు. తనకు అన్నం తినడం అలవాటు లేనప్పటికీ ఇక్కడికి వచ్చాక కడుపునిండా అన్న తిన్నట్లు తెలిపారు. ఇక హితార్థ్ సోదరుడు పింటూ, చిన్నాన్న సవుజీ భాయ్, చెల్లెలు కృపాలీ మాట్లాడుతూ మొదట హితార్థ్ గురించి ఎంతో ఆందోళన చెందామని కానీ ఇక్కడికి వచ్చాక హితార్థ్ హైదరాబాద్ గూర్చి గొప్పగా చెప్పడమే కాకుండా తాను పడ్డకష్టంలో ఎంతో సుఖంఉందని చెప్పడం సంతోషాన్ని ఇచ్చిం దన్నారు. వీరి కుటుంబానికి ఎంతో సన్నిహితుడైన విజిలెన్స్ రాజీవ్ త్రివేదీ కూడా మీడియా సమావేశంలో మాట్లాడుతూ పిల్లలను స్వశక్తితో ఎదిగేలా తల్లిదండ్రులు ప్రయత్నంచేయడంమంచిదన్నారు. ఘన్‌శ్యామ్ తనకు చిరకా లమిత్రుడని ఆయన కుటుంబంతో ఎంతోసాన్నిహిత్యం ఉందని తెలిపారు.

బిసి ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తు గడువు సెప్టెంబర్ 30

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త : బిసి ఓవర్సిస్ విద్యానిధి పథకం కింది విదేశాల్లో ఉన్నత చదువులు చదివేందుకు అర్హులైన బిసి విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ పథకం కింద అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30 లోగా రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని బిసి సంక్షేమ శాఖ సూచించింది. 30 ఏళ్ళ లోపు వయస్సు ఉండి విద్యార్థి కుటుంబ వార్శికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలకు మించి ఉండరాదని, ఫౌండేషన్ డిగ్రీ ఇన్ ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ప్యూర్ సైన్స్ అగ్రికల్చర్ సైన్స్, మెడిసిన్ నర్సింగ్, సోషల్ సైన్స్, హ్యూమానిటీస్‌లలో 60 శాతం మార్కులు కలిగి ఉండాలని సూచించారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకొను విద్యార్థులు మీసేవ నుండి పొందిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఈ పాస్ ఐడి నంబర్, నివాస ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ కాపి, పదోతరగతి, ఇంటర్, డిగ్రీ, పిజి స్థాయి మార్కుల జాబితా, టోఫెల్, ఐఇఎల్‌టిఎస్, జీఆర్ఇ, జీఎంఏటి , అడ్మిషన్ ఆఫర్ లెటర్, తాజా ఐటి అస్సెస్‌మెంట్ లెటర్, బ్యాంకు పాస్‌బుక్, ఫొటో స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు.

పోలీసులకు వరుస ఎదురు దెబ్బలు

కేసుల నమోదులో ఉత్సాహం... ఆనక నిర్లిప్తత...ఆ తదుపరి సమన్వయ లోపం

నాంకే వాస్తేగా లీగల్ సెల్...

కీలక కేసులు కోర్టులో వీగిపోతున్నా ఏమీ చేయలేక పోతున్న హోం శాఖ

మొన్న పోలీసు స్టేషన్లపై బాంబు దాడులు, నిన్న బాలకృష్ణ ఇంట్లో కాల్పుల ఘటన, మాఫియా డాన్ బాబారెడ్డి, అంబర్‌పేట్‌లో ఐదు హత్యల ఉదంతం నేడు టాస్క్‌ఫోర్స్‌పై ఆత్మాహుతి దాడి

మక్కా మసీదులో బాంబు దాడిలో అమాయకులను నేరగాళ్లుగా చిత్రీకరించి చివరకు అసలు విషయం తెలియడంతో నష్ట పరిహారం చెల్లించిన సర్కారు

(డి.మురళీధర్ అమర్‌నాథ్, హైదరాబాద్)

పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న కేసుల విషయంలో వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు...ఐదేళ్ల వ్యవధిలో పోలీసులు అహర్నిషలు శ్రమ కోర్చిన పలు ముఖ్యమైన కేసులు కోర్టులో వీగిపోవడం హోం శాఖతో పాటు సర్కారుకు పెద్ద వెలితిగా చెప్పాలి. 1990లో సంచలనం రేపిన పోలీసు స్టేషన్లపై వరుస బాంబు దాడుల ఘటన, 2005లో సినీ నటుడు బాలకృష్ణ ఇంట్లో జరిగిన కాల్పుల ఉదంతం, 2008లో మాఫియా డాన్ బాబా రెడ్డి ఆయు ధ స్మగ్లింగ్, అరాచక పర్వం, ఐదేళ్ల క్రితం అంబర్‌పేట్‌లో కుటుంబ కలహాల కారణంగా ఒకే ఇంట్లో జరిగిన ఐదు హత్యల ఉదంతం మొదలుకొని 2005 దసరా పండగ రోజున బేగంపేట్‌లో వుండిన సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై ఐఎస్ఐ ఆత్మాహుతి దాడి వరకు పలు కేసులను సరైన సాక్ష్యాలు లేవని కోర్టులో కొట్టి వేయడం పోలీసు శాఖ వైఫల్యాలకు పెద్ద ఉదాహరణగా చెప్పాలి. పోలీసులు నమోదు చేస్తున్న కేసులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు, నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడేలా చేసేందుకు డిజిపి స్థాయి అధికారి నేతృత్వంలో ప్రత్యేకంగా ఒక లీగల్ సెల్ వున్నా ముఖ్యమైన కేసుల విషయంలో కూడా పోలీసు శాఖకు భంగపాటు తప్పడం లేదు. కీలక కేసులు కోర్టుల్లో వీగి పోవడం వెనుక పోలీసుల వైఫల్యంలో ప్రధాన కారణం, కేసుల నమోదులో చూపుతున్న అత్యుత్సాహం ఆ తరువాత కానరాక పోగా నిర్లిప్తంగా వ్యవ హరించడం, ఇదే సమయంలో అధికారుల మధ్య సమన్వయ లోపంగా నిపుణులు చెబుతున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన మక్కా మ సీదు బాంబు పేలుడు ఘటనలో 30 మంది అమాయకులను పోలీసులు నేరగాళ్లుగా చిత్రీకరించి కొన్నేళ్ల పాటు వారిని జైల్లో వుంచగా చివరకు వీరంతా నిర్దోషులని తేలడంతో సర్కారు నష్ట పరిహారం కూడా చెల్లించడం మరో ఎత్తు. ఏదైనా సంఘటన జరిగినపుడు పోలీసులు కేసులు నమోదు చేయడం అందరికి తెలిసిందే. కేసుల నమోదు సమయంలో పోలీసుల హడావిడి, ఉత్సాహం కూడా విదితమే. నిందితులుగా వున్న వారి వివరాల నమోదు మొదలుకొని, సాక్షుల వాంగ్మూలం, ఘటనా స్థలంలో లభించే ఆధారాల సేకరణ, ఇతరత్రా వివరాల విషయం లో పోలీసుల హల్‌చల్ అంతా ఇంతా కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఏటా లక్ష పైచిలుకు కేసులు నమోదవుతుండగా ఇందులో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధుల్లోనే 40 వేల వరకు కేసులు వుంటున్నాయి. ఈ కేసుల్లో కీలకమైనవిగా వున్నవి పదుల సంఖ్యలోనే కావడం గమనార్హం. ముఖ్యమైన కేసు ల విషయానికి వస్తే పోలీసులు లేదా పోలీసు స్టేషన్లపై దాడులు జరగడం, ఆత్మాహుతి దాడుల ఉదంతం, ఐదారు మంది హత్యలకు గురవడం, సినీ వివిఐపిల ఇం ట్లో జరిగే బడా నేరాలు, మాఫియా కార్యకాలపాల నేరాలు, మాదకద్రవ్యాల రాకెట్‌ల వంటివి పోలీసులకు ఎంతో ప్రతిష్మాత్మ ంగా వుంటాయని చెప్పాలి. ఈ తరహా కేసుల విషయంలో పోలీసులు మొదటి నుంచి పగడ ్బందీగా వ్యవహరిస్తుంటారు. నిందితుల అరెస్టు, సాక్షుల విచారణ, ఆధారాల సేకరణతో పాటు కోర్టుల్లో సకాలంలో ఛార్జిషీటు దాఖలు చేసే వరకు పోలీసులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తుంటారు. అయితే ఇంతా చేస్తే కోర్టుల్లో కేసులు నిలవక పోవడం వెనుక పోలీసుల సమన్వయ లోపం, ఇటువంటి సమయాల్లో పోలీసు శాఖకు వెన్ను దన్నుగా వుండాల్సిన లీగల్ సెల్ నుంచి ఆశించిన మేరకు సహాయం అందక పోవడం ప్రధాన కారణంగా నిపు ణులు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్‌లో గడచిన రెండున్నర దశాబ్దాల కాలంలో అనేక సంచలన ఘటనలు జరిగాయి. ఇందులో బాబరీ మసీదు విధ్వంసం త రువాత 1993లో హుమాయూన్‌నగర్, అబిడ్స్ పోలీసు స్టేషన్‌లపై జరిగిన బాంబు దాడుల ఘటన ముఖ్యమైనదిగా చెప్పాలి. ఈ కేసు విచారణ పదేళ్ల పాటు సాగి చి వరకు పోలీసులు దోషులుగా పేర్కొన్న వారంతా కోర్టులో నిర్దోషులుగా తేలారు. ఈ ఘటన తరువాత హైదరాబాద్‌లో అనేక సంచలన ఘటనలు జరిగినా 2004 జూ న్‌లో సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటన అప్పట్లో రాజకీయ, పోలీసు వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు రేపింది. ఈ కాల్పుల ఘటనలో ఇ ద్దరు సినీ నిర్మాతలు తీవ్రంగా గాయపడి ఆ తరువాత ఆసుపత్రిలో కోలుకున్నారు. వీరిపై కాల్పులు జరిపింది బాలకృష్ణ అని అప్పటి సిటీ పోలీసు కమిషనర్ ఆర్‌పి సింగ్ మీడియాకు వెల్లడి ంచారు. ఈ కేసు ఏడాది తిరక్కుండానే కోర్టులో వీగిపోయింది. అప్పుడు కూడా కమిషనర్‌గా వున్న ఆర్.పి సింగ్ దీనిపై హైకోర్టులో సవాల్ చేస్తామని మీ డియాకు తెలిపారు. అయితే దీనిపై పోలీసు శాఖ దర్యాప్తు, హైకోర్టుకు వెళ్లడం వంటివి ఏ స్థాయిలో వుందనేది ఇంత వరకు తెలియరాలేదు. ఇక దీని తరువాత మరో అతి ముఖ్యమైన కేసు దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన పాతబస్తీలోని మక్కా మసీదులో పేలుడు. 2007 మే 18వ తేదీన జరిగిన ఈ ఘటనలో పేలుడు ధాటికి, అ నంతరం జరిగిన పోలీసు కాల్పుల్లో 16 మంది మరణించారు. ఈ ఘటనకు ఐఎస్ఐ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిబాతో పాటు దాని అనుబంధ ఉగ్రవాద సంస్థలు కారణ మని అప్పట్లో పోలీసులు నిర్ధారించి పాతబస్తీకి చెందిన 30 మందిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. అయితే అనూహ్యంగా ఈ ఘటనకు మరో ఉగ్రవాద సంస్థ కా రణమని తేలడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారు. దీంతో 2112లో ఈ కేసు కోర్టులో వీగిపోవడంతో పాటు అంతకు ముందు పోలీసులు దోషులుగా పేర్కొన్న 30 మందికి అప్పటి కిరణ్ కుమార్ రెడ్డి తలా మూడు లక్షల రూపాయల నష్ట పరిహారం ఇచ్చి, తొలిసారిగా వారందరికి మంచి వారుగా సర్టిఫికేట్ కూడా ఇచ్చింది. ఈ ఘ టన అప ్పట్లో దేశ వ్యాప్తంగా సంచలని రేపింది. మక్కా మసీదు పేలుడు ఘటనలో పోలీసుల విచారణ సవ్యంగా సాగలేదని జాతీయ దర్యాప్తు సంస్థ వ్యాఖ్యానించడం గమనార్హం. దీని తరువాత ముంబాయి మాఫియా డాన్ బాబా రెడ్డి అలియాస్ అజీజ్ రెడ్డి విషయంలో పోలీసుల వైఫల్యం అంతా ఇంతా కాదు. ము ంబాయి తరహా లో హైదరాబాద్‌లో మాఫియా కార్యకలాపాలకు దిగి అనేక మంది సినీ తారలు, బడా నేతల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, ఆయుధాల స్మగ్లింగ్‌కు పాల్పడి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. 2008 మే ఒకటవ తేదీన ఈ ఘటన జరగగా బాబా రెడ్డి సహా నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఏడాదిన్నర తిరగకుండానే ఈ కేసు కోర్టులో వీగిపోయి ముంబాయి, హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో వందకు పైగా కేసుల్లో నిందితుడుగా వున్న బాబా రెడ్డితో పాటు అతని అనుచరులంతా నిర్దోషులుగా విడుదలయ్యారు. అయితే అనూహ్యంగా 2009లో బాబారెడ్డి బేగంపేట్ వద్ద పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమ య్యాడు. బాబా రెడ్డి బృందాన్ని అరెస్టు చేసే క్రమంలో టాస్క్‌ఫోర్ ్స పోలీసులు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఈ ఘటన ఇలావుంటే ఐదేళ్ల క్రితం అంబర్‌పేట్ పరి ధిలో ఒక వ్యక్తి తన భార్య కాపురానికి రావడం లేదనే కక్షతో ఒక్కసారిగా ఉన్మాదిగా మారి భార్యతో పాటు అత్తవారి కుటుంబంలో మొత్తం ఐదుగురిని దారుణంగా హ త్య చేశాడు. ఈ ఘటన అంబర్‌పేట్‌లో జరగగా ఉన్మాదిగా మారిన వ్యక్తితో పాటు అతనికి సహకరించిన వారిని కూడా పోలీసులు అరెస్టు చేసినా ఏడాదిన్నర తిరగకుం డానే కోర్టులో కేసు వీగిపోవడంతో నిందితులంతా నిర్దోషులుగా విడుదలయ్యారు. ఈ కేసును పోలీసులు హైకోర్టులో సవాల్ చేసినా ఇది ఏ దశలో వుందో ఎవరికీ తె లియదు. ఇక తాజా విషయానికి వస్తే 2005 అక్టోబర్‌లో దసరా పండగనాడు అప్పట్లో బేగంపేట్‌లో వున్న సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఐఎస్ఐ ఆత్మా హుతి దాడిలో సత్యనారాయణ అనే హోంగార్డు మరణించాడు. ఆ రోజు దసరా పండగ కావడంతో అప్పటి అదనపు డిసిపి వెంకట్ రెడ్డి సహా ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలంతా బందోబస్తులో వున్నారు. ఈ విషయం తెలియని బంగ్లాదేశ్‌కు చెందిన ఆత్మాహుతి సభ్యుడు దాలిన్ తనను తాను పేల్చుకున్నాడు. ఈ దాడి సమయంలో అధికారులు, ఇతర సిబ్బంది వుండి వుంటే ప్రాణ నష్టం ఊహించని విధంగా వుండేది. ఈ కేసును అప్పట్లో సిసిఎస్ ఆధ్వర్యంలో సిట్ అధికారులు విచారించి 19 మందిపై అభియోగాలు నమోదు చేశారు. ఈ కేసు విచారణ జరుగుతున్న సమయంలో పాకిస్తాన్‌కు పారిపోయిన ఉగ్రవాద సోదరులు షాహిద్ బిలాలు, బిలాల్‌లు అక్కడ పేలుడులో మరణించగా మరో ఇద్దరు ఇండియాలో వేరు వేరు ప్రాంతాలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. పోలీసులకు పట్టుబడ్డ పది మందిలో ఒకరు అనారోగ్య కారణాల లో ముందుగానే బెయిలు పొందగా మిగతా తొమ్మిది మిందిపై ఆరోపణలను నాంపల్లి కోర్టు కొట్టి వేయడంతో వీరంతా గురువారం విడుదలయ్యారు. టాస్క్‌ఫోర్స్ కా ర్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడిని కేంద్రం కూడా తీవ్రంగా పరిగణించింది. దేశంలో జరిగిన మొదటి ఆత్మాహుతి దాడి ఇదే కావడం గమనార్హం. అయినప్పటి కీ ఈ కేసులో నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు.

నాంకే వాస్తేగా మారిన లీగల్ సెల్

ఇదిలావుండగా పోలీసు శాఖలో కీలక కేసుల విచారణ విషయంలో ఆయా ప్రాంతాల పోలీసులకు సహకరించేందుకు ప్రత్యేకంగా ఒక లీగల్‌సెల్‌ను సర్కారు ఏర్పాటు చేసింది. ఇందు కోసం ప్రత్యేకంగా న్యాయవాదులు, పోలీసు ఉన్నతాధికారులు వున్నారు. హోం శాఖ ఆధ్వర్యంలో ఈ విభాగం పనిచేస్తుంది. అయినప్పటికీ చిన్నా చితక కేసులు మినహా కీలక కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో ఈ విభాగం సఫలం కాలేక పోవడం గమనార్హం. ఈ విషయంలో పోలీసుల సమన్వయ లోపం కూడా వుందని చెప్పాలి. కేసుల నమోదు సమయంలో వుండే అధికారులు కోర్టుల్లో విచారణ వచ్చే సరికి మరో ప్రాంతానికి మారి పోతుంటారు. ఇందులో చాలా మం ది విధి నిర్వహణలో ఒత్తిళ్ల కారణంగా కోర్టులకు సరిగ్గా హాజరు కావడం లేదు. ఇదే సమయంలో సాక్షులను పరిరక్షించుకునే ప్రత్యేక వ్యవస్థ కూడా ఇండియాలో లేక పోవడం మరో విశేషం. ఇలా కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లుగా రాష్ట్రంలో నమోదవుతున్న అనేక సంచలన కేసులో అంతకు మించిన కారణాల వల్ల కోర్టుల్లో వీగి పోతున్నాయి. తాజా ఘటన తరువాతైనా సర్కారు ఈ విషయంలో మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

మీసల్స్-రూబెల్లా నియంత్రణకు కేంద్ర సహకారం

2020 వరకల్లా పూర్తిస్థాయి నివారణే లక్ష్యం

ఆరోగ్య భారత్ నిర్మాణంలో తెలంగాణ

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: తెలం గాణలో మీసల్స్-రూబెల్లా నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. స్వాస్త్య భారత్ (ఆరోగ్య భారత్) నిర్మాణంలో భాగంగా ఈ వ్యాధుల నివారణకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగా 7 నుంచి 25 వరకు రాష్ట్రంలో గుర్తించిన 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ తట్టు టీకాలు వేయనున్నా రు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 2020 వరకల్లా ప్రాణాంతకమైన మీసల్స్-రూబెల్లా-తట్టు వ్యాధిని నివారించడం లక్ష్యంగా ప్రకటించింది. ఇందులో భాగంగా ఈ వ్యాధుల నియంత్రణకు కేవలం ప్రైవేటు రంగంలోనే అందుబాటులో ఉన్న ఈ టీకాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దేశంలోని 650 జిల్లాలు ఉండగా, వాటిలో టీకాలు వేయించడంలో 108 జిల్లాలు వెనుకబడి ఉన్నట్లు కేంద్ర ప్రభు త్వం గుర్తించింది. కర్నాటక, తమిళనాడు, గోవా, పాండిచ్చేరి, లక్షద్వీప్‌లలో 3.3 కోట్ల మంది పిల్ల లకు టీకాల కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేశారు. మీసల్స్-రూబెల్లా రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం, ఒకవేళ వచ్చినా తొలి దశలోనే గుర్తించడం, ఆ తరువాత అవసరమైన చికిత్స తీసుకోవడం తప్ప నిసరని అవగాహన కలిగిస్తున్నారు. ఇదిలా ఉండగా, చిన్న పిల్లలకు టీకాలు వేయడంలో ప్రస్తుతం దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో కొన సాగుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 68 శాతంగా ఉండగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత అది 90 శాతానికి చేరడం గమనార్హం. మీసల్స్-రూబెల్లా వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సి న టీకాలపై ప్రజలలో అనేక సందే హాలు ఉన్నాయి. గతంలో దీనికి సంబంధించిన టీకాలు వేయించుకున్నప్పటికీ అదనపు డోసును మరోసారి వేయించుకోవచ్చునీ, ఈ టీకాలు వేయడం వల్ల సాధారణ జ్వరం తప్ప వేరే ఏ ఇబ్బందీ ఉండదనీ అధికారులు పేర్కొంటున్నారు. మీసల్స్-రూబెల్లా వ్యాధుల నివారణకు ముందు జాగ్రత్త చర్యల కన్నా అవగాహనే ముఖ్యమనీ, అందుకే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు దీని గురించి అవగాహన కలిస్తున్నారు. దీనిపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి శుక్రవారం పోస్టర్‌ను విడుదల చేశారు. భవిష్యత్తులో మీసల్స్-రూబెల్లా-తట్టు టీకాలకు బదులుగా ఎమ్మార్ టీకాలు వేస్తారని చెప్పారు. ఏదైనా వ్యాధి వచ్చిన తరువాత తీసుకునే చికిత్సల కంటే అవి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మేలనీ, ఇందుకు అవగాహన కలిగించడమే ఉత్తమమని పేర్కొన్నారు. ఈ టీకాలపై చాలా మందికి అవగాహన లేదనీ, 1985 నుంచీ ప్రైవేటు రంగంలో ఈ టీకాలు వేస్తున్నప్పటికీ ఎలాంటి సమస్యలు రాకపోవడమే ఇందుకు ఉదాహరణగా చెప్పారు. ప్రభుత్వ రంగంలోని ఆసుపత్రులైన కోరంటి, నీలోఫర్ ఆసుపత్రులలనూ చాలాకాలంగా వేస్తున్నప్పటికీ ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు. కాగా, మీసల్స్-రూబెల్లా టీకాలను గుర్తించిన పిల్లలందరికీ అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలు, ప్రభుత్వ దవాఖానాలలో వేయనున్నారు.

జిఎస్టీతో చేనేతకు రూ.8.50 కోట్ల భారం

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: జిఎస్టీ కారణంగా చేనేత రంగానికి మోయలేని భారం అవుతోంది. ఏడాదికి దాదాపు 8.50 కోట్ల రూపాయల మేర చేనేత రంగంపై అదనపు భారం పడుతోం దని చేనేత, జౌళిశాఖ అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని చేనేత రంగానికి జీఎస్టీ నుండి మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళిశాఖ కమిషనర్ ఇప్పటికే ప్రభు త్వాన్ని కోరారు. కేంద్రం కాటన్, చిలవ నూలు, కాటన్ వస్త్రాలపై 5 శాతం వస్తు సేవల పన్నును విధిస్తోంది. ఇందువల్ల వస్త్రాల ధరలపై తీవ్ర ప్రభావం చూపనుందనే ఆందోళన అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే మార్కెట్‌లో మిల్లు వస్త్రాల ధరలు చేనేత వస్త్రాల కంటే తక్కువగా ఉన్నాయి. ఈ పన్ను కారణంగా ధరల్లో తీవ్ర వ్యత్యాసం పెరిగి మార్కెట్‌లో చేనేత వస్త్రాలకు డిమాండ్ తగ్గే ప్రమాదం ఉందని అధికారవర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఫలితంగా చేనేత సహకార సంఘాలలోని సభ్యులు, సహకారేతర సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదర్కోక తప్పని అంటునా న్నరు. ఇందువల్ల సంప్రదాయ చేనేత రంగం కుంటుపడిపోయే అవకాశం ఉంటుందని అంటున్నారు. మిల్లు వస్త్రాల పోటీని తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న చేనేత రంగానికి 5 శాతం వస్తు సేవల పన్ను గొడ్డలిపెట్టులాంటిదని వాపోతున్నారు. ఇందువల్ల సంప్రదాయ చేనేత కార్మికులు ఉపాధికోల్పోయి ఆర్థికంగా నష్టాల్లో కూరుకు పోయి, వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడనుందని భావిస్తున్నారు. ఈనేపథ్యంలో జీఎస్టీ నుండి చేనేత రంగానికి మినహాయింపు ఇచ్చేలా కేంద్రంపై వత్తిడి తేవాలని చేనేత, జౌళి శాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించారు.

గణేష్ మండపాలకు విద్యుత్ మీటర్లు

తాత్కాలిక ప్రాతిపదికన కనెక్షన్లు

ప్రత్యేక రుసుం వివరాలు ప్రకటించిన డిస్కం

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని గణేష్ మండపాలకు విద్యుత్ కాంతులీనేందుకు తాత్కాలిక ప్రాతిపదికన విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 4 వరకు 11రోజుల పాటు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. వాట్‌ల వారిగా కేటగిరీలను ప్రతిపాధించింది. 250వాట్‌ల సామర్థ్యంలోపు విద్యుత్ వినియోగించే గణేష్ మండపాలకు రూ.500, 250 వాట్‌ల సామర్థ్యంనుంచి 500వాట్లలోపు వరకు విద్యుత్ వినియోగించే వినియోగదారులకు రూ.1000, 500 వాట్ల పైగా విద్యుత్ వినియోగించే వారు రూ.1500, అంతే కాకుండా ప్రతి 500వాట్లకు రూ.750చొప్పున చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఒక వేళ దరఖాస్తు దారులు మీటరు విద్యుత్ సరఫరా కోరినట్లయితే అమలులో ఉన్న నిబంధన ప్రకారం ఎల్‌టి తాత్కాలిక సరఫరా ఇవ్వబడుతుందన్నారు. విద్యుత్ తీగలకు కొండీలు తగిలించి విద్యుత్ సరఫరా పొందడం నేరం, అపాయకరమని తెలిపారు. ఇలా చేయడం ద్వారా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులతో స్థానిక విద్యుత్‌శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మాట్లాడి విద్యుత్ కనెక్షన్ పొందే విధంగా ప్రోత్సహించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీసంస్థ సిఎండి రఘుమారెడ్డి సూపరింటెండెంట్ ఇంజనీర్లను ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003 ప్రకారం విద్యుత్ చౌర్యం, హానీకరమని, గణేష్ మండప నిర్వాహకులు తమ మండపాల్లో విద్యుత్ వినియోగానికి విధిగా కనెక్షన్లు తీసుకోవాలని డిస్కం ఆదేశాలు జారీ చేసింది.

ఆదివాసీలపై భయంకరమైన హింస కొనసాగుతోంది

ఆందోళన వ్యక్తం చేసిన విరసంనేత వరవరరావు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 11, ప్రభాతవార్త: ఆదివాసీలపై భయంకరమైన హింస కొనసాగుతోందని విరసం నేత వరవరరావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఆదివాసీలపై అక్రమ కేసులు, హక్కుల ఉల్లంఘనపై ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వరవరరావు పాల్గొని ప్రసంగించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం బహుళజాతి కంపెనీల చేతుల్లో కీలుబొమ్మగా మారిందని, ఫలితంగా ఆదివాసీలపై నిర్బంధాన్ని కొనసాగిస్తూ వారి హక్కులను కాలరాస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తర్వాత ఉన్న ఆస్తులు కాస్తా హరించుకుపోయాయని, ఇక ఆస్తులు మిగిలే పరిస్థితి లేకుండాపోయిందన్నారు. 1945 సంవత్సరంలో కొమురంభీమ్ లాంటి గొప్ప వ్యక్తి 'మా ఊళ్లో మారాజు' అదే తరహాలో ఆదివాసీలకు స్వయం ప్రతిపత్తి కల్పించడానికి పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలుగా గడిచినా గోదావరి పరివాహక ప్రాంత జిల్లాలు వరంగల్, ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల్లోని పోరుభూములు సాగు చేసుకుంటున్న ఆదివాసీ రైతాంగంపై తీవ్ర నిర్భంధాలు, అక్రమ అరెస్టులు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 'బంగారు తెలంగాణ'లో ఆదివాసీలను భూనిర్వాసితులుగా, బాధితులుగా మార్చివేస్తోందన్నారు. అన్యాయాన్ని, నిర్వసిత్వాన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతున్న తుడుందెబ్బ నాయకులను, కార్యకర్తలను పోలీసుస్టేషన్‌కు పిలిపించుకుని నక్సలైట్ల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తప్పుడు కేసులు బనాయించి, అక్రమంగా జైళ్లలో పెడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆదివాసీ వ్యతిరేక జీవోలను అమలు చేసేందుకు ఆదివాసీ నాయకత్వాన్ని తప్పుడు కేసులు పెట్టి భయపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పి.ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని టిఆర్ఎస్ ప్రభుత్వం సమర్థిస్తూ అవే విధానాలను పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అమలు చేయడం అత్యంత దుర్మార్గమైందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ చట్టాలను, రాజ్యాంగాన్ని గౌరవించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నేరెళ్ల ఘటనపై డిజిపిని కలిసిన అఖిలపక్షం నేతలు

ఎస్‌పి విశ్వజిత్ సహా మరికొందరు అధికారులపై చర్యలకు డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: సంచలనం రేపిన నేరెళ్లలో ఇసుక లారీల దాష్టికానికి పోలీసుల చేతి లో చావుదెబ్బలు తిన్న దళితులకు న్యాయం చేయాల ని కోరుతూ అఖిలపక్షం నేతలు శుక్రవారం డిజిపిని కలిశారు. నేరెళ్ల ఘటనలో పోలీసులు అమాయకులైన దళితులపై విచక్షణారహితంగా లాఠీఛార్జి చేయడంతో చాలా మంది ఇప్పటికీ కోలుకోలేకుండా వున్నారని అఖిల పక్షానికి నేతృత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు బట్టి విక్రమార్కతోపాటు టిటిడిపినేత రేవంత్‌రెడ్డి, సిపిఐనేత చాడ వెంకట్‌రెడ్డిలు వెల్ల డించారు. డిజిపిని కలిసిన తరువాత అఖిలపక్షం నేతలు మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో దళితు లకు రక్షణ కరువైందని, సామాన్య ప్రజల బతుకు మరింద దుర్భరమైందని దుమ్మెత్తి పోశారు. నేరెళ్ల ఘటన అనుకోకుండా జరిగిందని కెసిఆర్ త నయుడు కెటిఆర్ అనడం వింతగా వుందని వారు ఎద్దేవా చేశారు. ఇసుక మాఫియా ఆగడాలపై అక్కడి ప్రజలు రెండేళ్లుగా పోరాడుతున్నా ఎవరూ పట్టించుకోక పోవడంతో బాధితులు ప్రత్యక్ష పోరాటానికి దిగారని అఖిలపక్షం నేతలు తెలిపారు. ఇసుక లారీలవల్ల జరిగిన ప్రమాదాల్లో అమాయ కులు మరణించడంతో కో పోద్రిక్తులైన ప్రజలు రెండు లారీలను దగ్ధం చేస్తే ఏ పాపం తెలియని వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ పేరిట లాఠీలతో కుళ్లపొడిచారని వారు విమ ర్శించారు. ఈ ఘటనకు సిరిసిల్లా ఎస్‌పి విశ్వజిత్ ప్రధాన కారణమని, అతనిపై బాధితులు ఫిర్యాదు కూడా చేశారని, ఆయనతో పాటు మరికొం దరు అధికారుల పైనా ఫిర్యాదు చేసినా దీనిపై ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని అఖిల పక్షం నేతలు విమర్శించారు. చివరగా కంటి తుడుపు చర్యగా కేవలం ఒక ఎస్ఐ ని సస్పెండ్ చేసి, ఇంతకు మించి తాము ఏమీ చేయలేమని చెప్పడం విడ్డూరంగా వుందని వారు అన్నారు. బాధితులుగా వున్న దళితుల ఫిర్యాదు మేరకు ఎస్‌పి తో పాటు ఇతర అధికారులపై ఎస్‌సి,ఎస్‌టి చట్టం కింద కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై డిజిపి స్పందించారని, తమ వారు అతి చేశారని ఆయన అంగీకరించారని అఖిల పక్షం నేతలు వెల్లడించారు. పోలీసులతో సంబంధం లేకుండా ఎస్ఐని సస్పెండ్ చేసినట్లు కెటిఆర్ మీడియాకు ఎలా చెబుతారని అఖిల పక్షం నేతలు ప్రశ్నించారు. ఈ కేసులో ఇసుక లారీల యాజమాన్యాలపైనా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కెసిఆర్ తనయుడు కెటిఆర్ నియోజిక వర్గంలో అరాచకాలపై పోలీసులు వెంటనే చర్య లు తీసుకోవాలని, అక్కడి అరాచకాండకు వెంటనే ముగింపు పలకాలని వారు డిజిపిని కోరారు.

వాల్మెట్ ధరించకుండా వాహనం నడిపినందుకు కానిస్టేబుల్‌పై అటాచ్ వేటు

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ఆగస్టు ఒకటవ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన నూతన ట్రాఫిక్ నిబంధనల వి షయంలో పోలీసు, రవాణా విభాగాలు ఒకింత కటువుగానే వ్యవహరిస్తుండడం తెలిసిందే. ఈ విషయంలో మన, పర అనే బేధం కూడా ఉన్నతాధికారులు చూడడం లే దు. నగరంలోని రాంగోపాల్‌పేట్ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కె. రాకేష్ సాగర్ నూతన ట్రాఫిక్ నిబంధనల విధానం అమల్లోకి వచ్చిన తరువాత హె ల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతూ మీడియాకు దొరికిపోయాడు. ఈ ఉదంతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. ఆయనతో పాటు మరికొందరు పోలీసు లు కూడా ఇలా మీడియాకు దొరికిపోయారు. వీరిపై విచారణ చేబట్టిన ఉన్నతాధికారులు ఇలా హెల్మెట్ లేకుండా వెళ్లిన వారిలో ఒకరిని కానిస్టేబుల్ రాకేష్ సాగర్‌గా గుర్తించారు. ఇతను సిటీ ప్రత్యేక సాయుధ బలగం కానిస్టేబుల్‌గా తేలింది. రాంగోపాల్‌పేట్‌లో ఇతను విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనిపై వచ్చిన అభియోగాలను పరిశీ లించిన ఉన్నతాధికారులు ఇది తప్పని తేల్చారు. ఈ నేరానికిగాను సదరు కానిస్టేబుల్‌కు వంద రూపాయల జరిమానా, హెల్మెట్ లేకుండా ది ్వచక్ర వాహనం నడిపినం దుకు ఒక జరిమానా పాయింట్ విధించడంతో పాటు రాంగోపాల్‌పేట్ పోలీసు స్టేషన్ నుంచి అతని మాతృత్వ శాఖ సాయుధ బలగానికి అటాచ్ చేశారు. ఇతనికి ఇం కా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఈ మేరకు సిటీ పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వికలాంగుల రిజర్వేషన్లు పెంపు

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: పేదరిక నిర్మూలన పథకాల్లో వికలాంగుల రిజర్వేషన్లను 3 శాతం నుంచి 5 శాతానికి పెంచారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిజికల్, ఫైనాన్షియల్ కవరేజీకి సంబంధించి వికలాంగులకు 5 శాతానికి తగ్గకుండా రిజర్వేషన్లు కల్పించాలని అన్ని విభాగాలకు కోరండం జరిగింది. సచివాలయంలోని అన్ని విభాగాల హెడ్స్, జిల్లా కలెక్టర్లకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. పై ఆదేశాలకు అనుగుణంగా అన్ని విభాగాలు వికలాంగులకు నిధులు కేటాయించాలని మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ సూచించింది.

స్ఫూర్తియాత్రను అడ్డుకోవడాన్ని ఖండించిన సిపిఎం

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: తెలంగాణ రాజకీయ జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ కొదండరామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరవీరుల స్ఫూర్తి యాత్రను టిఆర్ఎస్ శ్రేణులతోపాటు పోలీసులు అడ్డుకోవడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. కామారెడ్డి జిల్లా బస్వాపూర్ గ్రామంలో యాత్రను అడ్డుకుని నిర్వహకులతోపాటు అందులో పాల్గొన్న వారిపై దాడి చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలి పారు. యాత్రకు సంఘీభావం తెలిపిన విద్యార్థు లను కూడా వదలకుండా పోలీసులు వారిపై లాఠీ ఛార్జీ చేశారని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కల్పిండచంతో ప్రజా ఉద్యమా లపట్ల ప్రభుత్వ నిరంకుశవైఖరికి నిదర్శమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలను చైతన్యపరుస్తూ చేపడు తున్న ఉద్యమాలను అడ్డుకోవడం, పోలీసులద్వారా ప్రభుత్వం అణిచివేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య ప్రభుత్వానికి తగదన్నారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే.. ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.

అరాచకశక్తులకు అడ్డాగా మారుతున్న హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం ఆరాచక శక్తులకు మారుతుందని సిపిఎం ఆందోళన వ్యక్తం చేసింది. హవాలా, డ్రగ్స్, పబ్‌లు, విచ్చలవిడిగా మద్యం అమ్మ కాలు తదితర అసాంఘిక కార్యక్రమాలకు వేదికవుతుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో అసాంఘిక కార్యక్రమాల తోపాటు నేరాలను ఆరికట్టేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతి పదికన చర్యలు తీసుకోవా లని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. డ్రగ్స్ కుంభ కోణంలో హైదరా బాద్ మరో పంజాబ్‌ను తలపిస్తుందని విమర్శిం చారు. విచ్చలవిడిగా పెరిగిన పబ్‌సంస్కృతి యువతను డ్రగ్స్, మద్యం వినియోగానికి బానిసలన చేస్తూ.. నేరస్తులుగా మారుస్తున్నద న్నారు. హైదరాబాద్ నగరం ఆర్థిక నేరాలకుసైతం అడ్డాగా మారిందన్నారు. ఈ ఘటనలు వెలుగులోకి వచ్చిన సందర్భంగా ప్రభుత్వం హడావిడి చేయడం తప్ప వీటిని సమూలంగా నిర్మూలిం చేందుకు పాలకులు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. విశ్వనగరంగా పేర్కొన్న హైదరాబాద్‌లో రోడ్లన్నీ ప్రతిరోజూ ట్రాఫిక్ జామ్‌లతో, వర్షపు నీటితోనిండి ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులు, మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్ ప్రకటనలకే పరిమితం కాకుండా మూలాల్లోకి వెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుని హైదరాబాద్ ప్రతిష్టను, సంస్కృతిని కాపాడేలా చర్యలు తీసుకోవాలని తమ్మినేని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

టిఎస్‌పిఎస్సి ఛైర్మన్‌కు భారీగా పెరిగిన వేతనం

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్సీ) ఛైర్మన్, సభ్యుల వేతనాలు భారీగా పెరిగాయి. ఛైర్మన్ వేతనం 80 వేల రూపాయల నుంచి 2.25 లక్షల రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం శుక్రవారం జీవో విడుదల చేసింది. అలాగే సభ్యుల వేతనం 79 వేల రూపాయల నుంచి 2 లక్షల 24 వేల రూపాయలకు పెంచారు. పెంచిన వేతనాలు 2016 జనవరి 1వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని ఈమేరకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏడో కేంద్ర వేతన సవరణ సంఘం సిఫార్సులకు అనుగుణంగా వీరి వేతనాలు పెంచినట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

వార్త

ఇతరులకు ఉదారంగా ఇచ్చిన దానినే చనిపోయిన వ్యక్తి తన పిడికిలితో తీసుకువెళ్తాడు.

-ఎల్బర్ట్ హబ్బర్డ్

రోగమొకటి మందు మరొకటి

మానవ సమాజానికి సమాజంలో జరుగుతున్న అనేక అనర్థాలకు మూలమైన మద్యాన్ని వదిలి మరెన్నో చర్యలు తీసుకోవడం అర్థరహితం. మద్యం మాదకద్రవ్యాలు మానవ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయి. ఒకటి రాక్షసి అయితే మరొకటి పిశాచి. మత్తు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కఠినపరంగానే వ్యవహరిస్తున్నది. ఎందుకోఏమోకాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదకద్రవ్యాల విషయంలో అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదు. తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు లాంటి ప్రదేశాల్లో మత్తుపదార్థాల విక్రయ, వినియోగాలు భారీగానే జరుగుతున్నట్లు సమాచారం. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం అడవుల్లో గంజాయి వందలాది ఎకరాల్లో సాగు అవుతున్నది. దీనిని నిరోధించేందుకు ఎక్సైజ్‌శాఖలో సిబ్బంది కొరత, పోలీసుల పనిభారం పెరగడంతో గంజాయి సాగు, అమ్మకాలు జోరందుకుంటున్నాయి.

ఇకపోతే మద్యం విషయంలో మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల పాలకులు పెంచి పోషిస్తున్నారని చెప్పొచ్చు. మద్యాదాయాన్ని ఎలా పెంచుకోవాలనేది నిత్య అన్వేషణగా మారిపోయింది. సర్వోన్నత న్యాయస్థానం రహదారులపై మద్యం షాపులు ఉండకూడదని ఆదేశాలు ఇస్తే రహదారుల స్థాయినే మార్చేశారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలు సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావాన్ని చూపుతున్నాయి. తాగుడు కారణంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగిక వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా నమోద వుతున్న నేరాల్లో అధిక శాతం మద్యం మత్తులోనే జరుగుతున్నాయి. ఉభయ రాష్ట్రాల్లో ఏటా పదిహేను వేల మందికిపైగా రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందు తున్నారు. మరో యాభైవేల మంది వరకు క్షతగాత్రులవుతున్నారు. వీరిలో కొందరుశాశ్వతంగా అంగవికలురై మంచానికే పరిమితమై కుటుంబానికి కూడా భారమైపోతున్నారు. ఈ ప్రమాదాలు అంతకంతకు పెరుగుతుండటంతో పోలీసుశాఖ రకరకాల చర్యలు చేపడుతున్నది. భద్రతావారోత్సవాలని, రోడ్డు సేఫ్టీ విభాగాలంటూ అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను మరింత కట్టుదిట్టం చేసేందుకు భద్రత కల్పించేందుకే అనేక చర్యలు చేపడుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు ప్రకటిస్తున్నారు. సీటు బెల్టు, హెల్మెట్ లాంటివి తప్పనిసరిచేసి పాయింట్ల విధానాన్ని కూడా ప్రవేశపెట్టారు. నిర్ణీత పాయింట్లు మించితే శాశ్వతంగా డ్రైవింగ్ చేయకుండా చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఇదంతా ప్రమాదాల నివారణకే చేస్తున్నట్లు ప్రకటనల మీదప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ ఈ ప్రమాదాలకు మూలకారణమైన మద్యం విషయంలో పాలకులు మాట్లాడటంలేదు. ఉభయరాష్ట్రాల్లో జరుగుతున్నప్రమాదాల్లో ఎనభైశాతం పైగా మద్యంమత్తులో జరుగుతున్నవే. దానిని నివారించేందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు. తాగి వాహనాన్ని నడిపితే ఫైన్‌వేస్తున్నారు కానీ తాగకుండా నివారించలేకపోతున్నారు. పాలకులే ఆదాయంకోసం వీధికోషాపుపెట్టి అమ్మిస్తున్నారు. మద్యం ప్రజారోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. రకరకాల వ్యాధులకు కారణమవుతున్నది. ఉభయ రాష్ట్రాల్లో సారాను నిషేధించినా పూర్తిగా అమలుచేయలేకపోతున్నారు. ఫలితంగాతండాలు, కుగ్రామాలు నాటుసారా కుటీరపరిశ్రమగాతయారవుతున్నాయి. రాజ్యాంగంలోని 47వ అధికరణప్రకారం ప్రజల జీవనప్రమాణాలు పోషకాహార స్థాయిని పెంచాల్సిన బాధ్యతప్రభుత్వాలదే. దీనిని పూర్తిగా విస్మరిస్తున్నారు. రోగగ్రస్థసమాజాన్ని తయారు చేసేందుకుసర్కారేరంగంలోకిదిగడం అత్యంత దురదృష్టకరం.


అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, తదితర దేశాల్లో మద్యం విధానాలు రూపొందించేటప్పుడు అనేక అంశాలు పరిగణనలోకితీసుకుంటున్నారు. విధానాలలో అవసరమైనప్పుడు మార్పులు కూడా చేస్తున్నారు. అమెరికా లాంటి దేశాల్లో వ్యక్తిగత కొనుగోలుపైన మద్యం సేవనంపైన కచ్చితమైన పరిమితులున్నాయి. బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కనీసవయస్సు, అమ్మకంవేళలు, విక్రయ కేంద్రాల ఏర్పాటు తదితర విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మద్యం విక్రయాలను సాధ్యమైనంతవరకు తగ్గించాలనే ధ్యేయంగా అక్కడి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం వల్ల జరిగే అనర్థాలను, ముప్పును తగ్గించేందుకు బ్రిటన్ ఒకటిన్నర దశాబ్దం క్రితమే ఒక జాతీయ వ్యూహం రూపొందించుకున్నది. మద్యపానానికి సంబంధించిన నేరాలను అదుపు చేసేందుకు 1992లో ఐరోపా దేశాలు కలిసికట్టుగా ఆల్కహాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో మద్యపానాన్ని దశలవారీగా నియంత్రి స్తామని ఒకపక్క చెప్తూనే మరొకపక్క ఆదాయాన్ని పెంచుకునేందుకు విస్తరించుకుంటూ పోతూనే ఉన్నారు. అందుకే మద్యం సేవించేవారు అంతకంతకు పెరిగిపోతున్నారు. అదే స్థాయిలో నేరాలు పెరుగుతున్నాయి. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలను కూడా పాలకులు తమకు అనుకూలంగా మార్చుకొని విక్రయాలు పెంచి ఆదాయాన్ని పెంచే మార్గంలో అడుగులు వేస్తున్నారు. మద్యం కారణంగా లక్షలాది కుటుంబాలు చితికిపోయాయి. చితికిపోతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని నిషేధించకుండా ఇతర మార్గాల్లో ప్రమాదాల నివారణ, నేరాలనియంత్రణకు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమో పాలకులే విజ్ఞతతో ఆలోచించాలి.

"జాతీయ క్రీడలు, సినిమాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి. అప్పుడే మహిళలు అన్ని రంగాల్లో ఎటువంటి వివక్ష లేకుండా రాణించగలుగుతారు."



■ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపి శతాబ్ది రాయ్

"దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నా అన్సారీ వంటి వ్యక్తులవల్లే పురోగమిస్తోంది."



■ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్

ప్రజావాక్కు



నిర్దేశిత సూత్రాలను అమలుచేయాలి

టి.వి ఛానెళ్ల విషయంలో గత కేంద్ర ప్రభుత్వం యూపీఏ హయాంలో నియంత్రణ లోపించింది. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బుల్లితెర ప్రసారాల విషయంలో కొన్ని మౌలిక నిబంధనలను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయడానికి ప్రయత్నించారు. కాని పూర్తిస్థాయిలో ప్రసారాలపై అదుపు సాధించలేదు. పిల్లల మనస్సులపై ప్రభావం చూపే నేరాలు, అసభ్యతకు సంబంధించిన దృశ్యాలువిచ్చలవిడిగా ప్రసారమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రసారాల విషయంలో అన్ని ఛానెళ్ల నిర్దేశిత సూత్రాలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

మహిళలకు రక్షణ కల్పించాలి

విశాఖ నగరంలో రైల్వే స్టేషన్, చావుల మదుం, కంచరపాలెం, వైర్‌లెస్ కాలనీ, నవీనగర్ ప్రాంతాలలో దొంగతనాలు అఘాయిత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అన్నిటికంటే హైటెక్ వ్యభిచారం విచ్చలవిడిగా సాగుతోంది. వివిధ రాష్ట్రాల నుండి కూడా అమ్మాయిలను తీసుకువచ్చి అక్రమార్కులు వ్యభిచారం చేయిస్తున్నారు. ముఖ్యంగా రైల్వేస్టేషన్ ప్రాంతంలో రాత్రి పదిగంటలు దాటాక ప్రయాణీకులపై దొంగలు విరుచుకు పడుతున్నారు. రైల్వేశాఖ ఈ ప్రాంతంలో ఆర్.పి.ఎఫ్ పహారా ఏర్పాటు చేసినా పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. ఇకపై ఊరు నుండి వచ్చే ప్రయాణీకులపై ఆటోవాలాల ఆగడాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. ఒంటరిగా ప్రయాణించే మహిళలకు రక్షణ మృగ్యమవుతోంది.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

వీరు క్షమార్హులు కారు

గతంలో లాలూ ప్రసాద్ యాదవ్ పశుగ్రాసం కుంభకోణానికి పాల్పడినట్టు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో ఆయన జైలుకి వెళ్లి కొంత కాలం శిక్ష కూడా అనుభవించారు. ఇదికాక ఇంకా చాలా కేసులలో లాలూ యాదవ్ ఆరోపణలు ఎదుర్కొంటు అవస్థపడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడు తన జీవిత కాలంలో ఇన్ని కేసులను ఎదుర్కొని ఉండడు. ఆయన ఆస్తులపై సి.బి.ఐ ఈడి అధికారులు ఎడాపెడా దాడులు నిర్వహిస్తున్నారు. కాస్త రాజకీయ అనుభవం ఉన్న ఏ బచ్చాగాడిని అడిగినా లాలూ వివరాలను అందించగలడు. ఆయన అవినీతి భాగోతాన్ని చక్కగా చెప్పగలడు. అలాంటి అవినీతి పరుడితో నితీష్‌కుమార్ జతకట్టారు. రెండేళ్ల క్రితం జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఆయనతో కలిసి పనిచే సారు. ఒక అవినీతి పరుడి మద్దతుతో బీహార్ ముఖ్యమంత్రి కాగలిగారు. తర్వాత రాజీనామా చేశారు. మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఏమిటిదంతా? రాజకీయ నాయకులు ఎందుకిలా అవకాశవాదులుగా మారిపోతున్నారు. అధికారంకోసం పదవుల కోసం ఎందుకింత దిగజారిపోతున్నారు. ఎందుకిన్ని డ్రామాలాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారు?

● ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

పర్యావరణంపై పాఠాలు

పర్యావరణంపై పిల్లల్లో అవగాహన పెంచేందుకు ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాషల్లో పాఠ్యాంశాలను రూపొందించాలి. నాగరిక అభివృద్ధి చెందుతున్నకొద్దీ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం పెరగాల్సి ఉంది. జలాన్ని ఒడిసిపట్టుకొని పచ్చదనాన్ని పరిపుష్టం చేయాల్సిన ఆవశ్యకత కనబడుతోంది. పర్యావరణం దెబ్బతింటే భవిష్యత్తులో ప్రాణికోటి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని విద్యార్థి దశనుండే పిల్లలకు నూరిపోయాలి. దేశంలోని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వంటి సంస్థలకు ప్రభుత్వాలు తగినన్ని నిధులు సమకూర్చి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో సమగ్ర నిర్వహణ, పర్యవేక్షణఉన్నప్పుడు పర్యావరణపరిరక్షణసాధ్యమయ్యే వీలుంది.

● వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

ప్రభుత్వ సేవలు వినియోగించండి

ప్రభుత్వ ఆస్పత్రులలోనే వైద్యం చేయించుకోవాలి. కన్నులు చేయించుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పదేపదే ప్రజలకు చెబుతుంటారు. కాని అవి ఆచరించరు. కానీమాటలు కాదు చేతలలో చూపారు ఉన్నతాధికారులైన రంపచోడ వర్గం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి దినేష్ కుమార్ భార్యారాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న విజయకృష్ణన్. ఈ దంపతులకు ఇటీవల రంపచోడవరం ప్రభుత్వఆస్పత్రిలో మగబిడ్డ జన్మనిచ్చారు. సాదాసీదా ఉద్యోగులు సైతం తమ పిల్లల్ని కార్పొరేట్ పాఠశాలలో చదివిస్తూ, మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులలో వైద్యం చేయించుకుంటున్నారు. ప్రభుత్వం ఈ రంగాలకు వెచ్చించే కోట్లాది రూపాయల నిధులు సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నారు.

● యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

ఏవి ఆ దేశభక్తి గేయాలు?

ఆకాశవాణి హైదరాబాద్ 'ఎ' స్టేషన్‌లో ఒకప్పుడు సామూహిక గేయాలు, కార్యక్రమాలైన 'సారేజహాసే అచ్చా' 'హోంగేకామియాబ్' 'పిల్లల్లారా పాపల్లారా' వంటి దేశభక్తి గేయాలు వచ్చేవి. బాలవినోదం కార్యక్రమంలో ప్రపంచ బాలలగీతి 'ఎల్లలెరుగని వాళ్లం' పాట వచ్చేది. ఇంకా ప్రభాత గీతంలో మరికొన్ని దేశభక్తి గేయాలు వచ్చేవి. నేడు ఇంట్లోను, పాఠశాలల్లోను పిల్లలకు నేర్పాలంటే ఆ పాటలు వినిపించడం లేదు. ఆకాశవాణి వారు తప్పనిసరిగా ఆ పాటలను సి.డి.లుగా తీసి విడుదల చేయాలి. అంతర్జాలంలో అందుబాటులో ఉంచాలి. అప్పుడే పాఠశాలల్లో విద్యార్థులకు నేర్పించడానికి అవకాశం ఉంటుంది.

● సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

పాఠశాలలపై ప్రభుత్వ నిఘా

ఎయిడెడ్ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎయిడెడ్ పాఠశాలలు ప్రస్తుతం అచేతన స్థితిలో ఉన్నవి. ఈ పాఠశాలలకు సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తున్నది. ఎయిడెడ్ పాఠశాలలో పదవీ విరమణ పొందిన వారి స్థానంలో కొత్తగా ఎవరు కూడా నియమించబడటం లేదు. వాలంటరీలను పెట్టి విద్యార్థిని, విద్యార్థులకు విద్యను నేర్పించాల్సి వస్తుంది.

● షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

తేల్చుకుంటారా.. తెంచుకుంటారా?

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనినిగుర్చి క్షుణ్ణంగా తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. అందుకే ఏ పని మొదలుపెట్టినా అందులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు ఆచరణలో ఎదురయ్యే కష్టనష్టాలు ముందుగా తెలుసుకుని వాటిని అధిగమించగలమా? లేదా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని విజయవంతంగా పనిని పూర్తిచేయడానికి శక్తిసామర్థ్యాలను బేరీజు వేసుకున్న పిదపనే అందులోకి దిగాలి. కోట్లాదిమంది ప్రజలకు సంబంధించిన విషయంలోనైతే మరింత లోతుగా అధ్యయనం చేయించి, అర్థం చేసుకుని శ్రీకారంచుట్టాలి. అలాకాకుండా తొందరపాటుతోనో, రాజకీయ లబ్ధికోసమో, మరే ఇతర లాభాపేక్షతోనో ముందువెనుక ఆలోచించకుండా మొదలుపెడితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. గతంలో ఎందరో పాలకులు ఆచరణ యోగ్యంకాని హామీలు ఇచ్చి, వాటిని ప్రారంభించి అమలులో విఫలమై ప్రజాభిమానానికి దూరమై కాలగర్భంలో కలిసిపోయారు. ప్రస్తుతం కేంద్ర పాలకులు ప్రవేశపెట్టిన జిఎస్‌టి విధానంవల్ల ఏయే వర్గాలకు ఏమేరకు నష్టమో మరే వర్గాలకు ప్రయోజనమో ఇన్నాళ్లయినా స్పష్టత రావడంలేదు. రకరకాల ఊహాగానాలు వెలువడుతున్నాయి. వ్యవసాయరంగంపై కోలుకోలేని దెబ్బతగిలింది. వస్త్రరంగంపై కూడా ప్రభావం చూపినట్టు చెపుతున్నారు. అసలు ప్రజాస్వామ్యదేశంలో ఏ చట్టం చేసినా, మరే సంస్కరణలు చేసినా ప్రజలకు ముఖ్యంగా దశాబ్దాల తరబడి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వర్గాలకు, మధ్యతరగతి వారికి, మెజారిటీ ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి. పాలకులు చెప్పేది కూడా అదే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా పెద్దఎత్తున పన్నుల సంస్కరణ చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వివిధ రకాల పన్నుల్లో గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జిఎస్‌టి) పేరిట ఒకే ఒక పన్ను వసూలుచేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. వాస్తవంగా చూస్తే ఈ ఆలోచన యుపిఎ ప్రభుత్వంలోనే వచ్చింది. ఆనాటి ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్, ఆర్థిక మంత్రి చిదంబరం ప్రతిపాదించారు. అప్పట్లో బిజెపి, మిత్రపక్షాలు దీనిని వ్యతిరేకించాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. ఇందులో లాభాలున్నాయని, మరికొన్ని నష్టాలున్నాయని ఆర్థికరంగ నిపుణుల వాదన.

మనదేశంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విధిస్తున్న రకరకాల పన్నులు అదృశ్యమై ఒకే పన్ను మిగులుతుందని చెప్పారు. సామాన్య, మధ్యతరగతిపై భారం పడుతుందా, లేక తగ్గుతుందా? అనే విషయంలో కూడా స్పష్టంగా చెప్పలేకపోయింది. ఎవరికి తోచినవిధంగా వారి ఊహలకు వదలివేస్తున్నారు. కొంతమంది రాష్ట్రాధినేతలకు మనస్సులో ఎలా ఉన్నా ఏమున్నా కేంద్ర పెద్దల మాటకాదనలేక మౌనంగా ఆమోదముద్ర వేశారు. జిఎస్‌టిపై ఆమోదముద్ర వేసింది మొట్టమొదట తెలంగాణ ప్రభుత్వమే. కేంద్రంలో ఎన్డీయేలో భాగస్వామ్యంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం ప్రభుత్వం ఆమోదముద్ర వేయక తప్పనిసరిపరిస్థితి. మరో మాటాడకుండా తల ఊపారు. కానీ ఇప్పుడు పరిస్థితులుమారిపోయాయి. జిఎస్‌టివల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు నష్టం జరుగుతున్నదని గగ్గోలుపెడుతున్నారు. తెలంగాణకు దాదాపు పందొమ్మిది వేల కోట్ల ఆదాయం కోల్పోతుందని అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. కేంద్రం నష్టం భర్తీచేయకపోతే న్యాయపోరాటానికి సిద్ధం అవుతున్నట్లు ప్రకటనలు ఇస్తున్నారు. వచ్చే నెలలో హైదరాబాద్‌లో జరగనున్న జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చి నష్ట నివారణకు ప్రయత్నం చేయబోతున్నట్లు చెపుతున్నారు. రాష్ట్రానికి అంత పెద్దఎత్తున, దాదాపు పందొమ్మిది వేల కోట్ల రూపాయలు ఆదాయం కోల్పోయే పరిస్థితిని ఆమోదముద్ర వేసేముందు ఎందుకు అంచనా వేయలేకపోయారు? వందల సంఖ్యలో అధికారగణం ఉంది. ఎంతోమంది సలహాదారులు, ఆర్థిక నిపుణులున్నారు. వీరంతా ఏంచేస్తున్నారు? రాజకీయ ఒత్తిడులు అవసరాల కారణంగా ముందుగా తెలిసినా.. మౌనంగా తలవంచుకుని ఆమోదముద్ర వేశారనే వాదనలకు బలం చేకూరుతున్నది. కేంద్ర పెద్దలు కొన్ని రాష్ట్రాలను ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఒక వ్యూహం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో అటు టిడిపి, ఇటు టిఆర్‌ఎస్ ప్రభుత్వాలకు ఇబ్బంది కలిగించే పరిస్థితులు సృష్టిస్తున్నారు. ప్రధానంగా తెలంగాణలో పట్టు సాధించేందుకు పకడ్బందీ వ్యూహంతోపాటు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు కొందరు టిఆర్‌ఎస్ నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లుకూడా సమాచారం. మరొకపక్క ప్రభుత్వాలపై నమ్మకాలు సన్నగిల్లేవిధంగా ప్రకటనలు ఇస్తున్నారు.

ప్రధానంగా తెలంగాణలో పట్టుసాధించేందుకు పకడ్బందీ వ్యూహంతోపాటు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు కొందరు టిఆర్‌ఎస్ నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు కూడా సమాచారం. మరొకపక్క ప్రభుత్వాలపై నమ్మకాలు సన్నగిల్లేవిధంగా ప్రకటనలు ఇస్తున్నారు. తెలంగాణకు కేంద్రం లక్ష కోట్లు, అటు ఆంధ్రప్రదేశ్‌కు లక్షా డెబ్బైఐదువేల కోట్లు ఇచ్చినట్లు బహిరంగంగానే అమిత్‌షా ప్రకటించారు. అది ఎక్కడో కాదు తెలుగు రాష్ట్రాల పర్యటనకు వచ్చి ఆయా రాష్ట్రాల్లోనే ఈ ప్రకటనలు చేశారు. అంతో ఇంతో నైతిక విలువలు పాటించే సుదీర్ఘచరిత్ర కలిగిన బిజెపిలాంటి పార్టీకి జాతీయ అధ్యక్షుడు ఆయన. జాతీయ రాజకీయాల్లో అమిత్ షా ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆయన మాటలకు ఎంతో విలువ ఉంటుంది. ఆ స్థాయిలో ఆయన వేలాది మంది ప్రజల ముందు బహిరంగ సభలో చెప్పారంటే ప్రజలు విశ్వసిస్తారు. దాని ప్రభావం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రంగా ఉంటుంది.

ఒక్క మాట

తెలంగాణకు కేంద్రం లక్ష కోట్లు, అటు ఆంధ్రప్రదేశ్‌కు లక్షా డెబ్బై ఐదు వేల కోట్లు ఇచ్చినట్లు బహిరంగంగానే అమిత్‌షా ప్రకటించారు. అది ఎక్కడో కాదు తెలుగు రాష్ట్రాల పర్యటనకు వచ్చి ఆయా రాష్ట్రాల్లోనే ఈ ప్రకటనలు చేశారు. అంతో ఇంతో నైతిక విలువలు పాటించే సుదీర్ఘ చరిత్ర కలిగిన బిజెపిలాంటి పార్టీకి జాతీయ అధ్యక్షుడు ఆయన. జాతీయ రాజకీయాల్లో అమిత్‌షా ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆయన మాటలకు ఎంతో విలువ ఉంటుంది. ఆ స్థాయిలో ఆయన వేలాదిమంది ప్రజలముందు బహిరంగసభలో చెప్పారంటే ప్రజలు విశ్వసిస్తారు. దానిప్రభావం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రంగాఉంటుంది. ఒకపక్క వేలాదికోట్లు అప్పు తెచ్చుకుంటున్నారు, మరొకపక్క ప్రజల నడ్డివిరిచి, ముక్కుపిండి వేలాది కోట్ల రూపాయలు పన్నులరూపేణ వసూలు చేస్తున్నారు. కేంద్రం ఇచ్చిన ఈ లక్షకోట్లు ఏమయ్యాయనే ప్రశ్నలు ఉదయిస్తాయి. పరిస్థితి గమనించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆ మరుసటి రోజే విలేకరుల సమావేశంపెట్టి అమిత్‌షాపై ధ్వజమెత్తారు. లెక్కలచిట్టా స్పష్టంగా చెప్పారు. ఆయనచెప్పినవన్నీ అసత్యాల లెక్కలని కుండబద్దలు కొట్టినట్లు స్పష్టంచేశారు. చంద్రబాబుఆమాత్రం ధైర్యం చేయలేకపోయారు. ఆయనకున్న ఇబ్బందులు ఆయనకున్నాయి. అలా మౌనంగాఉంటే ఆ లెక్కలు అంగీకరించినట్లే అవుతుందని మంత్రులతో, అధికారులతో చెప్పించారు. వాస్తవానికి తాను చెప్పిన లెక్కలు సరైనవికావని అమిత్ షా మనస్సుకు కూడా తెలుసు. ఒక వ్యూహం ప్రకారం రాష్ట్రప్రభుత్వాలపై బురదజల్లి ప్రజల్లో అనుమానాలు రేకెత్తించే ప్రయత్నాలు చేశారు. అంతటిస్థాయిలో ఉన్నవారు అలా బహిరంగంగా అసత్యాలు చెప్పడం ఎంతవరకు సమంజసమో వారే ఆలోచించాలి. ఇదేకాదు పెద్దనోట్ల రద్దువిషయం కూడా ఏం ప్రయోజనం చేకూరిందో ఇప్పటికీ సామాన్యులకు అర్థంకావడం లేదు. ఈ నోట్ల రద్దువల్ల పెద్దల విషయం ఏమోకానీ ఇబ్బందిపడింది, పడుతున్నది సాధారణ ప్రజలతోపాటు మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలవారే. ఎందుకో ఏమోకానీ మోడీకి ముందు బిజెపి వేరు, మోడీ తర్వాత బిజెపి వేరు అనే అపకీర్తి మూటకట్టు కుంటున్నది. తమ మాటవినని వారిపై సిబిఐ, ఇడి దాడులు చేయించడం పెరిగిపోతుండటంతో ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కల్గిస్తున్నది. కాంగ్రెస్‌పార్టీ కాలంలో ఇది లేదనికాదు. సిబిఐ అధికారపార్టీకి ఒక పనిముట్టుగా ఏనాడో తయారైంది. పి.వి.నరసింహారావు కాలంలో అది పరాకాష్ఠకు చేరిందని చెప్పొచ్చు. ఇప్పుడు దానిని మించిపోతున్నదేమోననిపిస్తున్నది. మొన్న కర్ణాటక విద్యుత్ మంత్రి డి.కె.శివకుమార్ ఇంటిపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు దాడులుచేశారు. ఆయన నీతివంతుడని చెప్పడంలేదు. శివకుమార్‌పై అనేక ఆరోపణలున్నాయి. దాడులు చేయడంపట్ల కూడా తప్పుపట్టడం లేదు. కానీ దాడులు జరిగినసమయమే వివాదాస్పదమవుతున్నది. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక స్థానంకూడా దక్కకుండా చేయడానికి బిజెపి పన్నిన వ్యూహంలో భాగంగానే ఈ దాడులు జరిగాయనేది అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ ఒకఅభ్యర్థిని గెలిపించుకునే సంఖ్యాబలం ఉన్నా బిజెపి మూడో అభ్యర్థిని రంగంలోకిదించారు. గుజరాత్ కాంగ్రెస్ సీనియర్‌నేత శంకర్‌సింగ్ వాఘేలాతోపాటు పలువురు నేతలను తమవైపుతిప్పుకున్నారు. దీంతో మరికొందరు కప్పదాట్లకు పాల్పడే అవకాశం ఉండడంతో కాంగ్రెస్ తమ శాసన సభ్యులను బెంగళూరులో క్యాంప్‌పెట్టేందుకు శివకుమార్‌కు చెందిన ఒక రెస్టారెంట్‌లోకి తరలించారు. అందుకే ఈ దాడులు జరిగాయనేది జగత్‌విదితం. ఇన్నిచేసినా ఫలితం లేకుండాపోయింది. ఆ విషయాలు అలావదిలిపెడితే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ముందున్న సమస్య నష్టాన్ని ఎలా పూరించుకోవాలి? వచ్చేనెలలో జరిగే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో న్యాయంజరగకపోతే ఏం చేస్తారు? కేంద్రపెద్దలను ఒప్పించి నష్టంపూరించుకోవడమా? ఏదైనా భరిస్తానేమోకాని తెలంగాణకు గోరంతనష్టం జరిగినా సహించేది లేదని సిఎం కెసిఆర్ ఎన్నో సందర్భాల్లో ప్రకటించారు. ఇప్పుడు ఏంచేయాలి? ఈ నష్టనివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలి? అనేది టిఆర్‌ఎస్ ముందున్న ప్రశ్న. ఈ విషయాలు అలా వదలిపెడితే తెలంగాణలో పాగావేసేందుకు బిజెపి సకలప్రయత్నాలు చేస్తున్నది. ఇది టిఆర్‌ఎస్‌కు ఇబ్బందే. పోనీ వారితో జతకట్టే పరిస్థితులు కన్పించడంలేదు. ఇప్పటికే ఎంఐఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. పామును, ముంగిసను ఒకే బుట్టలో పెట్టడం సాధ్యమయ్యేపనికాదు. రాజకీయ విషయంలో కొంతవ్యవధి ఉండవచ్చు. రాష్ట్రానికి జరుగనున్న నష్టనివారణవిషయంలో ఏదో ఒకనిర్ణయం తీసుకోవాల్సిన తరుణమిది. తెలంగాణాకు అన్యాయం జరగకుండా కేంద్ర పెద్దలను ఒప్పించడమా, తెగతెంపులు చేసుకోవడమా? టిఆర్‌ఎస్ ముందున్న మార్గం. ❒

పారిశుద్ధ్య నిర్వహణపై పెరుగుతున్న అవగాహన

ఎం. మరియదాస్

దేశంలో అన్ని రాష్ట్రాలలో మొత్తం 4626 గ్రామాలను అధ్యయనం చేయగా 62.4 శాతం కుటుంబాలకు మాత్రమే టాయిలెట్ సౌకర్యం ఉన్నట్టు తేలింది. ఈ సౌకర్యం ఉన్నవారిలో 91.29 శాతం మంది టాయిలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. శానిటేషన్ విషయంలో ప్రజల్లో మార్పు బాగా వచ్చినట్టు దీనిబట్టి తెలుస్తోంది. ఈశాన్య రాష్ట్రాలైన సిక్కిం, మణిపూర్, నాగాలాండ్ రాష్ట్రాల్లోని 95 శాతం గ్రామీణ కుటుంబాలు టాయిలెట్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో గ్రామీణ గృహాల్లో 90 శాతం టాయిలెట్ సౌకర్యం ఉంది. గ్రామీణ పారిశుద్ధ్యం నిర్వహణలో బీహార్ చాలా అధ్వాన్నంగా ఉండగాఅక్కడ 30శాతం గ్రామీణ కుటుంబాలు టాయిలెట్ సౌకర్యం కలిగి ఉన్నాయి. దీనికన్నా ఉత్తరప్రదేశ్ కాస్త నయం. ఉత్తరప్రదేశ్‌లో 37శాతం గ్రామీణ కుటుంబాలు టాయిలెట్ సౌకర్యం కలిగి ఉన్నాయి. బిజెపిపాలిత మరో రాష్ట్రం జార్ఖండ్ కూడా ఉత్తరప్రదేశ్ బాటలోనే ఉంది. ప్రధాని నరేంద్రమోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో 85 శాతం గ్రామీణ కుటుంబాలకు శానిటేషన్ సౌకర్యం ఉంది. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో 79 శాతం గ్రామీణ కుటుంబాలు టాయిలెట్ సౌకర్యం కలిగి ఉన్నాయి. పొరుగునున్న



పుదుచ్చేరిలో కేవలం 43 శాతం మందికే టాయిలెట్ సౌకర్యం ఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్‌రాష్ట్రాల్లో త్వరలో అభివృద్ధి చూపిస్తామని కేంద్ర తాగునీటి, పారిశుద్ధ్యశాఖ మంత్రి నరేంద్రసింగ్‌కుమార్ చెప్పారు. క్షేత్రస్థాయిలో పోటీతత్వాన్ని ప్రోత్సహించడానికి తమ మంత్రిత్వశాఖ శానిటేషన్ ఆధారంగా అన్ని జిల్లాలకు ర్యాంకులు ద్వారా ఎంపిక చేస్తుందని, అలాగే సాలిడ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పరిగణిస్తుందని చెప్పారు. అక్టోబర్ 2న ఈ ఫలితాలు వస్తాయని ఆనాటికి స్వచ్ఛభారత్ మిషన్ పూర్తయి మూడేళ్లు అవుతుందని అన్నారు. అయితే జిల్లాలకు ర్యాంకులు నిర్ణయించే ప్రక్రియ జూలై నుంచి సెప్టెంబర్ వరకు మంత్రిత్వ శాఖ సేకరించిన వివరాల ఆధారంగా జరుగుతుందని అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు పూర్తయిన సందర్భంగా బహిరంగ మలవిసర్జన నుంచి విముక్తి వారోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. తాను తన సహాయమంత్రి ఉమాభారతి అలహాబాద్ వరకు పర్యటించి గంగానది తీరాన ఉన్న 24 గ్రామాలను గంగా గ్రామ్స్‌గా ఆదర్శ గ్రామాలుగా వెల్లడిస్తామని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో 10 ఆదర్శ గంగాగ్రామాలు, బీహార్‌లో 4 గంగా గ్రామాలుగా ఎంపిక చేస్తామన్నారు. బెంగాల్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయన్నారు. 77కేంద్ర మంత్రిత్వశాఖలు 12 వేలకోట్ల రూపాయలతో స్వచ్ఛభారత్ ఉద్యమాన్ని నిర్వహిస్తాయన్నారు. ప్రతి మంత్రిత్వశాఖ ఈ మేరకు స్వంత నిధులు వెచ్చించడం మైలురాయిగా అభివర్ణించారు. బహిరంగ మలవిసర్జన నుంచి విముక్తి పొందినగ్రామాలు 2,20,932. నమామిగంగేలో బహిరంగ విసర్జన నుంచి విముక్తి పొందిన గ్రామాలు 4480, బహిరంగ విసర్జననుంచి విముక్తిపొందిన జిల్లాలు 160, బహిరంగ విసర్జన నుంచి విముక్తి పొందిన గ్రామపంచాయితీలు 98,842 ఉన్నాయి. ❒

అక్కర లేని బిడ్డలను అక్కున చేర్చుకునే 'ఊయెల'

పి.వెంకటేశం

చెత్తకుప్పల్లో, మురికి కాలువల్లో పసికందులు పడిపోవడం, వాటిని కుక్కలు చీల్చివేయడం, ఎత్తుకుపోవడం అప్పుడప్పుడూ మనకు కనిపిస్తుంటాయి. చాలావరకు ఇటువంటి పసికందులు అక్రమ సంతానాలే. మరికొన్ని తమకు సంతానం అక్కర లేదనుకున్న వ్యవహారాలు. ఈవిధంగా తిరస్కరణకు గురైన బిడ్డలను అక్కున చేర్చుకుని సంరక్షించడానికి ప్రభుత్వం 'ఊయెల' అనే పథకాన్ని అమలులోకి తెచ్చింది. అప్పుడే పుట్టిన పసికందులు ఆడబిడ్డలు మృత్యువాత పడకూడదన్న సంకల్పంతో ఈ పథకం ప్రారంభమైంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ ఆస్పత్రుల్లో 'ఊయెల'లను ఏర్పాటు చేసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, శిశువిహార్‌లు, ఆలయాలు, బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు ఆస్పత్రుల సమీప స్థలాల్లో కూడా 'ఊయెల'లు ఏర్పాటుచేస్తున్నారు. పిల్లలు అక్కరలేదనుకున్న ఒంటరి తల్లులకు ఇవి సహాయపడతాయి. అక్రమ సంబంధాలవల్ల జన్మించిన వారికి ఇవి ఆశాకిరణంగా ఉంటాయి. ఈతరహా బిడ్డలను ఊయెలలో ఉంచుతారు. మహిళా శిశు సంక్షేమ శాఖే వీరిని పోషించి సంరక్షిస్తుంది. ఈ పథకానికి మంచి స్పందన వస్తోంది. చాలా మంది బిడ్డలకు ఆసరా కల్పిస్తోంది. ఈ పథకంవల్ల శిశువిహార్‌లో పిల్లల సంఖ్యపెరుగుతున్నా, మహిళా శిశు సంక్షేమ శాఖకు అదనపు ఆర్థిక భారం అవుతున్నా ఈ పిల్లలను చూడడానికి కావలసిన సిబ్బంది మాత్రం పెరగడం లేదు. పథకం అమలులో కొన్ని లోపాలు ఉండడం మానవ హక్కుల కమిషన్ కూడా ఆక్షేపిస్తోంది. తల్లిదండ్రులు ఎవరైనా తమ సంతానం వద్దనుకుంటున్నప్పుడు ఈ పథకాన్ని ఆశ్రయించడం, ఆ బిడ్డల బాధ్యతలను వదిలించుకోడానికి ఈ పథకం ప్రోత్సహిస్తుందన్న విమర్శ ఉంది.

సరాసరిన ప్రతినెలా మృతశిశువుల కేసులు రెండు నగరంలో నమోదువుతున్నాయి. అయిదువరకు సజీవంగా ఉన్న పసికందులు దొరుకుతున్నారు. ఈపసికందుల్లో చాలామంది ఆడబిడ్డలే. వీరంతా ఎక్కువ రోజుల వయస్సున్న వారుకాదు. ఎక్కడైనా బిడ్డ ఉందని సమాచారం వస్తే పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. ఆ బిడ్డ సజీవంగా ఉంటే పిల్లల సంరక్షణ యూనిట్‌కు చేర్చుతున్నారు. అక్కడ నుంచి శిశువిహార్‌కు తరలిస్తున్నారు. బిడ్డ చనిపోతే పోస్ట్‌మార్టమ్ అయ్యాక అంత్యక్రియలు జరిపిస్తుంటారు. ఈ బిడ్డల కేసులు నమోదు కాగానే పోలీసులు సమీపాన గల ఆస్పత్రుల్లో తనిఖీ చేస్తున్నారు. ఆ తరువాత కేసు దర్యాప్తు జరగడం లేదు. ఆ బిడ్డకు సంబంధించి ఎవరూ రాకపోవడంతో కేసులు అర్థంతరంగా ముగిసిపోతున్నాయి. ఆగస్టు ఐదున సైదాబాద్ ఖజాబాగ్‌లో ఆడబిడ్డ మృతదేహం కనిపించింది. జూలై 14న మేడ్చల్‌లో ఒక పసికందును కుక్కలు తినేశాయి. ఆ మృతదేహం తరువాత లభ్యమయింది. అదేరోజు చందానగరంలో మగబిడ్డ మృతదేహం కనిపించింది. ఏప్రిల్ 28న వికారాబాద్ గార్బేజీ వద్ద ఆడబిడ్డ కనిపించింది. ఏప్రిల్ 14 జగద్గిరిగుట్ట మెయిన్‌రోడ్డు వద్ద ఆడబిడ్డ శవం కనిపించింది. ఏప్రిల్ తొమ్మిదిన జగద్గిరిగుట్ట వద్దనే మరో ఆడబిడ్డ శవం కనిపించింది. ఫిబ్రవరి 11న గాంధీ ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన ఆడబిడ్డను కుక్క ఎత్తుకుపోయింది.

నగరంలో, వీధుల్లో గడుపుతున్న అనాథ బాలలు ఎంత మంది ఉన్నారన్న కోణంలో ప్రభుత్వేతర సేవాసంస్థ సర్వే ప్రారంభించింది. మొత్తం 150 మున్సిపల్ వార్డుల్లో ఇంతవరకు 11 మున్సిపల్ వార్డుల్లో సర్వే చేయగా దాదాపు 2423 మంది పిల్లలు జాబితాలోకి వచ్చారు. అయితే వీధి బాలలు మొత్తం 20వేల వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. పిల్లల సంక్షేమ కమిటీ, విద్యా విభాగం, మహిళా సంక్షేమ అభివృద్ధి విభాగాలలో ఈ సర్వేలో పాలు పంచుకుంటున్నారు. దీంతోపాటుగా ఇటువంటి సర్వేను పాట్నాలో నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ ఈసర్వే గురించి ప్రస్తావిస్తూ తాము కార్పొరేటర్లు, స్థానిక ఎన్‌జిఒలు, హాకర్ల అసోసియేషన్ సహకారంతో కొన్ని ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించామని చెప్పారు. ఒక నిర్దిష్టప్రశ్నావళితో తమ సభ్యులు నగరంలోని మొత్తం 150 వార్డుల్లో సర్వే నిర్వహిస్తారని చెప్పారు. లైంగికహింస, వారికి ఎక్కడ నుంచి ఆదాయం వస్తోంది, ఎలా ఆ ఆదాయాన్ని ఖర్చు చేస్తున్నారు. ఆరోగ్యపరిస్థితి, ఎన్నిసార్లు వారు తమ స్థావరాలు మార్చారు, తదితర అంశాలతో ఈ ప్రశ్నావళి ఉంటుందని తెలిపారు. ఇదే సమయంలో అనాథబాలలను రక్షించడానికి వారిని జిల్లా పిల్లల సంరక్షణ అధికారికి అప్పగిస్తామని ఫీల్డు కోఆర్డినేటర్ చెప్పారు. రాష్ట్రంలో ఇళ్ల నుంచి పారిపోవడం, తప్పిపోవడం లాంటి కారణాలతో వీధినపడ్డ పిల్లల్ని సంరక్షించి పునరావాసం కల్పించేందుకు శిశుసంక్షేమశాఖ ఆరు నెలలకోసారి చేపడుతున్న ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు సత్ఫలితాలిస్తున్నాయి. ఈ ఏడాది జనవరిలో చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 4,033 మంది పిల్లలను గుర్తించగా జూలైలో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో 2,496 మంది బాలలను గుర్తించారు. తాజాగా గుర్తించిన పిల్లల్ని బాలసదనాలు, కేజీబీవీల్లో చేర్పిస్తున్నారు. తమ తల్లిదండ్రులు ఎవరో ఎక్కడ ఉంటారో వివరాలు ఇస్తే ఆ పిల్లల్ని స్వగృహాలకు తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో హైదరాబాద్‌తోపాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఎక్కువ మంది వీధి బాలలను గుర్తించ గలిగారు.

జూలై ఒకటి నుంచి 30వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో 2,496 మంది వీధి బాలలను అధికారులు గుర్తించారు. వారిలో రాష్ట్రానికి చెందిన పిల్లలు 2,402 మందికాగా మిగిలిన వారు పొరుగు రాష్ట్రాలకు చెందిన పిల్లలు. వీరిలో ఎక్కువ మంది రైల్వే ఫ్లాట్‌ఫారాలు, బస్టాపులు, కూడళ్లలో తిరుగుతుండగా మరికొందరు యాచకులుగా కనిపించారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పిల్లల్లో కొందరు తప్పిపోగా మరికొందరు కర్మాగారాల్లో బాలకార్మికులుగా పనిచేస్తున్నారు. ముస్కాన్ బృందాలు ఆయా పరిశ్రమలపై దాడులు నిర్వహించి బాలలకు విముక్తి కలిగించారు. వారిలో అత్యధికంగా ఒడిశాకు చెందిన 47 మంది ఉండగా ఆ తర్వాతి స్థానంలో బీహార్‌కు చెందిన పిల్లలున్నారు. ఆయా పిల్లలకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, చిరునామాలు చెప్పిన వారిని ప్రభుత్వ ఖర్చుతో ఇళ్లకు పంపిస్తున్నామని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు తెలిపారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ద్వారా గుర్తించిన వీధి బాలల్లో అనాథలను కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో బాలసదనాల్లో అధికారులు చేర్పిస్తున్నారు. ఈ వీధి బాలల్లో 286 మందిని బాలసదనాలు, కేజీబీవీల్లో చేర్పించినట్లు శిశు సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు. వీధి బాలల సంరక్షణకు ఆరు నెలలకోసారి నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలే కాకుండా నిరంతరం పనిచేసేలా బాలల పరిరక్షణ సెల్‌లు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశ్రమలు, నిర్మాణ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలని శిశు సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ❒

పుణ్యక్షేత్రం తిరుపతిలో 15న సర్కార్ స్వాతంత్ర్య వేడుకలు

- అత్యంత భద్రత నడుమ తారకరామా స్టేడియం - పాసులుంటేనే అనుమతి



తిరుపతి, ఆగస్టు 11, ప్రభాతవార్త: నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటైన తరువాత పుణ్యక్షేత్రం తిరుపతిలో తొలిసారిగా రాష్ట్రప్రభుత్వం ఆగస్టు 15న నిర్వహించతలపెట్టిన 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు జిల్లాయంత్రాంగం సిద్ధమైంది. అత్యంత భద్రతనడుమ ఈ వేడుకలను జరిపేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే భద్రతా పరంగా పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. తిరుపతిలో ఆగస్టు 15న ఎపి సర్కార్ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ప్రకటన చేయడంతో రాష్ట్రయంత్రాంగం ఆదేశాలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్, జిల్లా కలెక్టర్ పిఎస్ ప్రద్యుమ్న, సంయుక్తకలెక్టర్‌లు గిరిషా, నిశాంత్‌కుమార్, రాష్ట్ర డిజిపి నండూరి సాంబశివరావు, రాయలసీమ ఐజి మహమ్మద్‌ఇక్బాల్ ఆదేశాలతో గత వారంరోజుల నుంచి అనంతపురం రేంజి డిఐజి జొన్నలగడ్డ ప్రభాకర్‌రావు, ఏపిఎస్‌పి డిఐజి విజయకుమార్ ,ఐఏఎస్ అధికారులు స్వయంగా ఇక్కడే తిష్టవేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఎక్కడా ఎలాంటి చిన్నపాటి లోటురానీయకుండా ఈ ఏర్పాట్లుచేపడుతున్నారు. ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం పూర్తిగా స్టేడియంలోనే వుండి నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

తొలిసారిగా భద్రతకు ఎక్సైజ్ మహిళా విభాగం

తిరుపతిలో రాష్ట్రసర్కార్ నిర్వహిస్తున్న 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో అత్యంత భద్రతలోభాగంగా తొలిసారిగా ఎక్సైజ్‌విభాగానికి చెందిన మహిళలను 1బెటాలియన్ వినియోగిస్తున్నట్లు అనంతపురం డిఐజి జొన్నలగడ్డ ప్రభాకర్‌రావు తెలిపారు. ఈ ఏర్పాట్లను, విన్యాసాలను, ఫెరేడ్‌ను మరింత ప్రతిష్టతతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొత్తం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్నిచర్యలు, ఏర్పాట్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. తారకరామాస్టేడియంలో 31సిసి కెమెరాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. డ్రోన్‌కెమెరాతో స్టేడియం మొత్తం పర్యవేక్షణ వుంటుందన్నారు.

14న సిఎం చంద్రబాబు రాక

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు 14వ తేదీ సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, డిజిపి సాంబశివరావు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దినేశ్‌కుమార్ విచ్చేస్తున్నారని డిఐజి ప్రభాకర్‌రావు తెలిపారు. 15న ఉదయం 8గంటలకు ప్రముఖులు స్టేడియం చేరుకుని 8.30-9గంటల మధ్య జాతీయపతాకం ఎగురవేస్తారని తెలిపారు. మొత్తం 11గంటలకు కార్య క్రమం ముగుస్తుందని డిఐజి చెప్పారు. 67మందికి పతకాలు, ఇండియన్ పోలీసు మెడల్, పోలీసు సేవాపతకాలను ప్రభుత్వం తిరుపతి వేడుకల్లోనే అందజేస్తుందని చెప్పారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. విఐపిల పార్కింగ్ నిఘానేత్రాల నడుమ వుంటుందని, పాసులు జారీచేసి ప్రవేశగేట్లవద్ద తనిఖీచేసిన తరువాత అనుమతించడం జరుగుతుందన్నారు. ప్రముఖులతో బాటు వచ్చే గన్‌మెన్లు ఆయుధాలతో స్టేడియంలోకి అనుమతిలేదన్నారు.

విద్యారంగంలో ఏపి దేశానికే ఆదర్శంగా నిలవాలి

- హవాయ్ స్టేట్‌తో రాష్ట్ర విద్యాశాఖ ఒప్పందం
- దీంతో విద్యార్థులకు 75 శాతం రాయితీ వర్తింపు
- ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు రెగ్యులేటరీ మోడల్ యాక్ట్
- ఈ నెలాఖరులోపు 8 జిల్లాలో విద్యాధికారులను నియమిస్తాం: మంత్రి గంటా



శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి గంటా

విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త: ఎన్ఐసి కాలేజీల ఆధ్వర్యంలో స్టార్టప్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం ఆనందంగా ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఒ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని హవాయ్ స్టేట్‌తో ఒప్పందం చేసుకున్నామని దీనివల్ల ఆంధ్రప్రదేశ నుంచి ఎం.ఎస్, ఫార్మారంగంలో విద్యను అభ్యసించాలనుకునే వారికి ఆ రాష్ట్రంలో చేరే యూనివర్శిటీలలో 75శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ.2లక్షలు నుంచి 4లక్షల వరకు ఆదా అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ హవాయ్ రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకోపోతే ఒక్కో విద్యార్థి 14,676డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని ఈ ఎంవోయూ ద్వారా మన రాష్ట్రం నుంచి వెళ్లే విద్యార్థులు 8,800డాలర్లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. స్థానిక రాష్ట్రానికి చెందిన విద్యార్థులు 7,388యూఎస్ డాలర్లు చెల్లిస్తారన్నారు. ఈ వ్యత్యాసం ఉండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎంవోయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం నుంచి 4నుంచి 5వేల మంది విద్యార్థులు పీజీ కోర్సులు చేయడానికి వెళ్లుతున్నారన్నారు. ఇతర దేశాలలోని విశ్వవిద్యాలయాలతో పాటు అమెరికాలోని ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాలతో కూడా ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 7ప్రముఖ కేంద్ర విశ్వవిద్యాలయాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితరమైనవి ఏర్పాటు చేయడంతో పాటు 5యూనివర్శిటీలలో అడ్మిషన్స్ ప్రారంభించామన్నారు. సెంట్రల్ యూనివర్శిటీ, గిరిజన యూనివర్శిటీలకు సంబంధించి అనుమతులు రావలసి ఉందన్నారు. ఇప్పటికే సెంట్రల్ యూనివర్శిటీని అనంతపురంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు, స్కూల్స్‌లలో మౌలికసదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని ఇందుకోసం రూ.3488కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రైవేట్ విద్యా బిల్లు వల్ల ప్రపంచంలో పేరెన్నిక గల ఎస్ఆర్ఎం, విట్ లాంటి సంస్థలు రాష్ట్రానికి రావడానికి వీలు ఏర్పాడిందన్నారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి రాష్ట్రంలో ఒక మోడల్ యాక్ట్‌ను తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించి ప్రజలతో , అధ్యాపక అసోసియేషన్స్‌తో సంప్రదింపులు జరిపి ఈ రెగ్యులేటరి మోడల్ యాక్ట్ బిల్లు తీసుకురావడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 13జిల్లాలలో 5జిల్లాలోనే రెగ్యూలర్ విద్యాధికారులు ఉన్నారని, 8 జిల్లాలలో ఇంచార్జిలే ఉన్నారన్నారు. ఈ నెలాఖరులోపు జిల్లా విద్యాధికారులను నియమించనున్నట్లు మంత్రి గంటా చెప్పారు.

ముగిసిన జాతీయస్థాయి మినీ సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలు

- అండర్-12లో సత్తాచాటిన ఆంధ్రా బాలబాలికల జట్లు
- క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణం
- మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



సత్తాచాటిన ఆంధ్రా బాలబాలికల జట్ల సభ్యులతో మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త-స్పోర్ట్స్: గతమూడురోజులుగా నగరంలోని స్థానిక విఆర్‌సి గ్రౌండ్స్‌లో జిల్లాసాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనిర్వహించిన 7వ మినిసబ్‌జూనియర్ నేషనల్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారంతో ముగిసాయి. అండర్ 12 విభాగంలో ఆంధ్రా బాలబాలికల జట్లు సత్తాచాటి ప్రధమ బహుమతిని సాధించారు. బాలికల విభాగంలో ద్వితీయస్థానాన్నిరాజస్థాన్, తృతీయస్థాన్నాన్ని మధ్యప్రదేశ్, నాల్గవస్థానాన్ని మహారాష్ట్రజట్లు సొంతం చేసుకున్నాయి. బాలుర విభాగంల ోద్వితీయస్థానాన్ని రాజస్థాన్ జట్టు దక్కించుకోగా తృతీయస్థానంలోతెలంగాణా, నాల్గవస్థానంలో డిల్లీ జట్టు నిలిచాయి. అండర్ 10 బాలుర విభాగంలో కూడా ఆంధ్రా జట్టు విజేతలుగా నిలువగా ద్వితీయస్థానాన్ని రాజస్తాన్ జట్టు దక్కించుకుంది. తృతీయ, నాల్గవ స్థానాలను మధ్యప్రదేశ్, కర్నాటక జట్లు సొంతం చేసుకున్నాయి.అలాగే బాలికల జట్లులో ప్రధమస్థానాన్ని మధ్య ప్రదేశ్ దక్కించుకోగా, ద్వితీయస్థానాన్ని తెలంగాణా, తృతీయస్థానాన్ని ఆంధ్రాజట్లు సాధించగా నాల్గవ స్థానాన్ని పంజాబ్ జట్టు సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక విఆర్‌సి గ్రౌండ్స్‌లో బహుమతి ప్రధానోత్సవకార్యక్రమాని ్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ నాయకులు ఆనం రామనారాణ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నగరంలో జాతీయస్థాయిస్టాఫ్‌బాల్ పోటీల నిర్వహణ అభినందనీయమన్నారు. నగరంలో ఇటువంటి పోటీలు కొత్తకాదని జాతీయస్థాయి పోటీలను సమర్ధవంతంగానిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. అలాగే క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమని, ఓటినవారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం ఎనో పధకాలను ప్రవేశ పెట్టిందని, వీటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని మంచి క్రీడాకారులుగా ఉన్నత శికరాలకు చేరాలని కోరారు. నగరంలోని మొగళ్లపాలెంలో150 ఎకరాల్లో స్పోర్ట్ స్టేడిఎంను ఏర్పాటుచేయనున్నామన్నారు. ఇప్పటికే భూసేకరణ పనులు పూర్తైయ్యాయని, నగరంలో సుమారు 3 కోట్లతో ఎసీ స్టేడిఎం ఆధునీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో నెల్లూరు క్రీడలను హబ్‌గా ఆవిర్భవించనుందని పేర్కొన్నారు. క్రీడాకారులకుఉజ్వల భవి ష్యత్ ఉందని, క్రీడలతో శారీరక, మానసిక రుగ్మతులు దరిచేరవన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులును అందించారు. ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షణ్ముగం, కార్యదర్శి వెంకటేశ ర్లు, నిర్వాహకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, సిహెచ్ రవికుమార్, మలిరెడ్డి కోటారెడ్డి, జిల్లా క్రీడాధికారి పివి.రమణయ్యతదితరులు పాల్గొన్నారు.

బుద్ధున్నోడెవరూ సిఎంను కాల్చండి, ఉరితీయండని మాట్లాడడు!

- రాజకీయ విభేదాలున్నా సిఎం హోదాకైనా గౌరవమివ్వాలి కదా?
- విపక్షనేత జగన్ వ్యాఖ్యలను ఖండించిన ఎంపి జె.సి.దివాకర్‌రెడ్డి
- నంద్యాల ఉప ఎన్నికల్లో టిడిపి విజయానికి ఢోకా లేదని ధీమా



తనను కలిసిన విలేఖరులతో ఆయన మాట్లాడుతూ

ఉరవకొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త: తెలివి, బుద్ధిన్నోడెవరూ సీయంను కాల్చండి, ఉరి తీయండని మాట్లాడరని రాజకీయ విభేధాలు ఉన్నంత మాత్రానసిఎం హోదాకు గౌరవమివ్వకుండా మాట్లాడటం సరైందికాదని అనంతపురం పార్లమెంట్ సభ్యుడు జె.సి.దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ పట్ల విపక్షనేత జగన్ చేసిన వాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన కర్నాటక రాష్ట్రం బళ్లారికి వెళుతూ అనంతపురం జిల్లా ఉరవకొండలోని ప్రధాన రహదారికి ప్రక్కనగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తేనీరు సేవించారు. ఈ సందర్భంగా జగన్ గొప్పవాడు కావాలనుకుంటే తాను అనుకున్నది కానిచ్చాలని అప్పుడు ఆయన్ను ప్రజలు బుద్ధిలేనోడు, మర్డరర్అని అంటారన్నారని వాఖ్యనించారు.

నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు నుండే నిధులు కేటాయించిందని ఆ ప్రాంతం సస్యశామలం అవుతోందని ఇంతకంటే ఆ ప్రాంత రైతులకు, ప్రజలకు ఏం కావాలన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో 40, 50వేలు మెజార్టీ లేకపోయినా తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక తేదేపా సీనియర్ నాయకుడు దండా మల్లికార్జున ఉన్నారు.

వరుస సెలవుల ఎఫెక్ట్!

- శ్రీవారి దర్శనానికి సామాన్యభక్తుల అవస్తలు
- సర్వదర్శన సమయం 14 గంటలు
- విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల, ఆగస్టు 11, ప్రభాతవార్త: వరుసగా నాలుగు రోజులు సెలవురోజులు రావడంతో ఇష్టదైవం కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి లక్షలాదిమంది భక్తులు శుక్రవారం సాయంత్రానికి తిరుమల కొండకు చేరుకోవడంతో అంతా గందరగోళంగా మారింది. వైకుంఠంక్యూకాంప్లెక్స్ లోకెళ్లే క్యూలైన్లను సామాన్యభక్తులు గేట్లను దాటి క్యూలైన్లలోనికి ప్రవేశించడంతో భక్తులమధ్య తోపులాటకు కారణమైంది. లక్షలాదిమంది భక్తులు సప్తగిరులకు చేరుకోవడంతో వారిని ఎక్కడికక్కడ నియంత్రించడానికి ఏర్పాట్లుచేసినా భద్రతా సిబ్బంది భక్తులను కట్టడిచేయలేక విఫలమయ్యారు. సహనంకోల్పోయిన కొందరు భక్తులు వైకుంఠం-2క్యూకాంప్లెక్స్ గేట్లుదూకి క్యూలైన్లలోని ప్రవేశించే ప్రయత్నాలు చేశారు. శుక్రవారం సాయంత్రం 5గంటలకే వైకుంఠం-2లోని 32కంపార్టుమెంట్లు సర్వదర్శనం భక్తులతో నిండిపోవడంతో 14గంటలు శ్రీవారి దర్శనానికి కేటాయిస్తున్నారు. కాగా శుక్రవారం సాయంత్రంవరకు 50,817మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా అర్ధరాత్రికి 80వేలమందికి దర్శనం కల్పించారు. భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపుల్లో 2.38కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. కొండపై భక్తులు నిండిపోవడంతో భక్తుల ఏర్పాట్లపై, క్యూలైన్లలో సౌకర్యాలపై టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమలజెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయడిప్యూటీ ఇవో కోదండరామారావు, సివిఎస్‌వో ఆకే రవికృష్ణ, విఎస్‌వో రవీంద్రారెడ్డి, ఏవిఎస్‌వో నందీశ్వర్, కూర్మారావులు క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో ముందస్తుగానే టిటిడి విఐపిబ్రేక్‌దర్శనాలను రద్దుచేసింది. సిఫార్సు లేఖలు కూడా స్వీకరించలేదు. ప్రొటోకాల్‌పరిధిలోని విఐపిలకు మాత్రమే 15వతేదీ వరకు దర్శనం కల్పిస్తారు.

శాసనసభలో స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు

విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయం 6వ బ్లాక్ శాసనసభ భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15వతేదీ ఉదయం 8.15గంటలకు స్పీకర్ కోడెల శివప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. శాసనమండలిలో మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఉదయం 7.45గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

తిరుమలను వీడని జోరువర్షం

చలి, పొగమంచుతో భక్తుల ఇబ్బందులు

తిరుమల, ఆగస్టు 11 ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో రెండురోజులుగా వర్షం తిరుమలను వీడటం లేదు. వరుసగా జోరుగా కురుస్తున్న వర్షాలకు తిరుమలలోని ఐదుప్రధాన జలాశయాలన్నీ నీరుచేరింది. కురుస్తున్న వర్షాలకు తిరుమలకొండ జలమయమైంది. విపరీతమైన పొగమంచు. చలి కమ్ముకుంది. శుక్రవారం ఉదయం కూడా భారీగా వర్షం కురిసింది. వర్షంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతూ తడిసిముద్దవుతున్నారు.

జెట్ ఎయిర్‌వేస్ ఆఫర్

చెన్నై, ఆగస్టు 11, ప్రభాతవార్త: 70వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జెట్ ఎయిర్‌వేస్ విమాన టిక్కెట్లపై ఆరు రోజుల రాయితీ అమ్మకాలను శుక్రవారం నుంచి ప్రారంభించింది. ఎకానమీ, బిజినెస్ క్లాస్ టిక్కెట్ ధరపై 30 శాతం, 20 శాతం రాయితీని ఇస్తోంది. తన నెట్‌వర్క్ పరిధిలోని 44 దేశీయ గమ్యస్థానాలకు, 20 అంతర్జాతీయ గమ్యస్థానాలకు స్వాతంత్ర్య దినోత్సవ రాయితీలు వర్తిస్తాయని ప్రకటించింది. దేశీయ విమానాల్లో ప్రయాణానికి టిక్కెట్లు కొనుగోలు చేసినవారికి సెప్టెంబరు 5 వరకు రాయితీ వర్తిస్తుందని పేర్కొంది. అంతర్జాతీయ విమాన సర్వీసులకు సెప్టెంబరు 15 వరకు వర్తింపజేసింది. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడక ప్రపంచ దేశాల్లో నివసిస్తున్న భారతీయులకు ప్రత్యేకమైన పండగ వంటిదని జెట్ ఎయిర్‌వేస్ చీఫ్ కమర్షియల్ అధికారి జయరాజ్ షణ్ముగన్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయితీ ధరలపై టిక్కెట్లు విక్రయించడాన్ని తాముగర్వంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

జగన్ ఉన్మాదం తారాస్థాయికి చేరుతోంది: యనమల

విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త: జన్మలో ముఖ్యమంత్రి పదవి దక్కదనే అకృసుతో జగన్మోహనరెడ్డి ఉన్మాదిగా మారారని, రోజురోజుకు జగన్ ఉన్మాదం తారాస్థాయికి చేరుతోందని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ ఔన్నత్యానికి జగన్ కళంకం తెస్తున్నారని, ముఖ్యమంత్రిని పట్టుకుని చెప్పుతో కొట్టమనడం, కాల్చి చంపమనడం, ఉరితీయమనడం గతంలో మనం విన్నామా? కన్నామా? అని ప్రశ్నించారు. ఎన్ని తిట్లు తిడితే అన్ని ఓట్లు పడతాయని కన్సల్టెంట్ పీకే చెప్పినట్లున్నారని కాని, ఎన్ని తిట్లు తిడితే అన్నివేల ఓట్లు పోతాయనేది తెలుసుకోవాలని అన్నారు. ఉన్మాదంగా వ్యవహరిస్తున్న జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా తగడని, ఇంత ఉన్మాదం, విపరీత ధోరణి ఉన్న ఏనాయకుడినీ తన రాజకీయ జీవితంలో ఇంతవరకు చూడలేదన్నారు. ముఖ్యమంత్రిని కాల్చి చంపినా తప్పులేదని తాను అన్నమాట నిజమేనని జగన్ స్వయంగా అంగీకరించారని, ఇంతకన్నా సాక్ష్యం ఎన్నికల సంఘానికి ఇంకేమి కావాలని, తక్షణమే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేరం చేసిన వారిపై సకాలంలో చర్యలు తీసుకోకపోతే ఆ నేరగాడు మరింత పెచ్చుమీరి మరిన్ని నేరాలకు పాల్పడతాడనేది ఎన్నికల సంఘం, పోలీసు అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు. కాల్చి చంపమని అన్నప్పుడే సరైన చర్య తీసుకుని ఉంటే ఇప్పుడు ఉరితీయమనే వ్యాఖ్యలు చేసేవారుకాదని, ఉదాసీనంగా వ్యవహరిస్తే నేరగాళ్లు పేట్రేగి పోతారన్నారు.

ప్రజాస్వామ్యంలో జగన్‌కు చోటులేదు

ప్రజాస్వామ్యంలో ఇటువంటి పార్టీకి, నాయకుడికి చోటు లేదని, మావోయిస్టులు, తీవ్రవాదాలు, ఉగ్రవాదులు కూడా ఇటువంటి వ్యాఖ్యలు గతంలో చేయలేదన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన నేతలు గతంలో 20రోజులు జైలుకెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చారనేది గుర్తుంచుకోవాలన్నారు. తండ్రి శవం పక్కనే ఉంచుకుని సంతకాలు సేకరించినా ముఖ్యమంత్రి పదవి దక్కని అనుభవం జగన్‌కు ఉందని, శత్రువును కూడా ప్రాణాలు తీయాలని, పోవాలని ఎవరూ కోరుకోరని మంత్రి అన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలను వాయిదా వేయించడానికి టిడిపి కుట్ర చేస్తున్నట్లుగా వైకాపా నేతలు వారి బాకా మీడియా ప్రయత్నించడాన్ని ఖండిస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్న వారి మీడియాపై ప్రెస్ కౌన్సిల్‌కు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

శ్రీవారికి చెన్నై భక్తుడు కారు విరాళం

తిరుమల, ఆగస్టు 11, ప్రభాతవార్త: తిరుమల శ్రీవారిపై భక్తివిశ్వాసాల తోనే 19.16లక్షలు రూపాయలు విలువైన కారును బహుకరించినట్లు తమిళనాడు చెన్నైభక్తుడు శరవణ తెలిపారు. శ్రీవారికి శుక్రవారం ఉదయం కారును విరాళంగా ఇచ్చారు. ఈ కారుకు సంబంధించిన తాళాలను ఉదయం శ్రీవారి ఆలయంముందు ప్రత్యేక పూజలునిర్వహించి ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావుకు దాత శరవణ అందజేశారు. అనంతరం దాతకు శ్రీవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ముగిసిన అత్యున్నత న్యాయస్థానం గడువు

హైదరాబాద్, ఆగస్టు 11,, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు దుర్భరంగా కొనసాగుతున్నాయి. మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులు తీరని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాఠశాలల పున: ప్రారంభం నాటికి మౌలిక సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పి స్తామని ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు తెలిపాయి. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలైంది. కానీ ఇప్పటి వరకు సౌకర్యాల విషయంలో తెలుగు రాష్ట్రాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా తెలంగాణలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కూడా ఇప్పుడప్పుడంటూ పులి కథను తలపిస్తుంది. ఉపాధ్యాయ ఖాళీలతో పాటు మౌలిక సదుపాయాలను కల్పన పట్ల దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సదుపాయాలతో పాటు టీచర్ల భర్తీని పూర్తి చేసి ని వేదికను అందజేయాలని ఆదేశించినా... స్పందన లేదు. పైగా పలు రకాల సాకులను చూపి సమయాన్ని కోరాయి. దీంతో ప్రభుత్వాలు కోరిన సమయం శుక్రవారంతో ముగిసింది. అయినా ఇప్పటి వరకు రెండు రాష్ట్రాలు ఎలా ంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం.

టీకాలు వేయించుకోవడంలో తెలంగాణే నం.వన్

తట్టు టీకాలు పిల్లలందరికీ వేయించాలి, అవగాహన, చైతన్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం: మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు11, ప్రభాతవార్త: వ్యాధుల పట్ల అవగాహన చైతన్యంతోనే సంపూర్ణఆరోగ్యం సిద్ధిస్తుందని మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి అన్నారు. వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవడంలో రాష్ట్రం నంబర్ వన్ అని ఆయన అన్నారు. మీజెల్స్, రూబెల్లా టీకాల అవగాహన పోస్టర్‌ను మంత్రి శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు తట్టు టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 9 నెలల నుండి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఈ టీకాలను తప్పకుండా వేయించాలని ఆయన ప్రజలకు సూచించారు. 2020 కల్లా మీజల్స్, రుబెల్లా నివారణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. గతంలో టీకాలు వేయించుకున్నప్పటికీ అదనపు డోసుని ఈ సారి కూడా వేయించుకోవాలన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలు తెలంగాణలో 90 లక్షల మంది ఉన్నట్లుగా గుర్తించామన్నారు. అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠ శాలలు, అంగన్ వాడీలు, ప్రభుత్వ దవాఖానాల్లో ఉచితంగా టీకాలు వేసుకోవాలని ఆయన వివరించారు. బడి బయట ఉన్న పిల్లలకు కూడా టీకాలు వేయడానికి తగిన ఏర్పాట్లు చేశామని ఆయన పునరుద్ఘాటించారు. తెలంగాణ ఏర్పడే నాటిక కేవలం 68 శాతంగా ఉన్న రాష్ట్రం, ప్రస్తుతం 90 శాతాని చేరిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి సైతం అభినందించారని మంత్రి చెప్పారు. దేశంలోని 650 జిల్లాల్లో టీకాలు వేయించడంలో 108 జిల్లాలు వెనుకబడి ఉండగా, వాటిలో తెలంగాణలోని ఒక్క జిల్లా కూడా లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం, వైద్యశాఖ తీసుకుంటున్న చర్యలే ఇందుకు నిదర్శనమన్నారు.



శుక్రవారం హైదరాబాద్‌లో యునిసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన మీజెల్స్, రూబెల్లా టీకాల అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

అపోహాలు వద్దు: మీజల్స్, రుబెల్లా టీకాల విషయంలో ప్రజలకు ఎలాంటి అపోహాలు, అనుమానాలు వద్దన్నారు. టీకాలు వేస్తే వచ్చే సాధారణ జ్వరంపై అపోహాలు పెట్టుకోవద్దని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే నిలోఫర్, కొరంటి ఫీవర్ ఆస్పత్రుల్లో ఈ టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వ్యాక్సిన్ ద్వారా మీసెల్స్, రుబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించి, స్వాస్థ్య (ఆరోగ్య) తెలంగాణ, భారత్ నిర్మాణంలో పాలు పంచుకోవాలని మంత్రి తెలిపారు. ప్రజలకు అవగాహనను కల్పించి, చైతన్య పరచడంలో మీడియా ప్రముఖ పాత్ర వహించాలని మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి అరుణ, డబ్లూహెచ్ఒ ప్రతినిధి సతాపతి, యూనిసెఫ్ ప్రతినిధి సంజీవ్ ఉపాధ్యాయ, డా.రంగనాథ్, గా.శ్రీనివాసరావు, డా.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బిసి బిల్లుకు మద్దతు తెలిపిన మాజీ ప్రధాని దేవెగౌడ

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: పార్లమెంటులో బిసిబిల్లు పెట్టి అసెంబ్లీ-పార్లమెంటు ఎన్నికల్లో బిసిలకు యాభైశాతం రిజర్వేషన్లు కల్పించడానికి పూర్తిస్థాయి మద్దతు ఇవ్వాలని కోరుతూ వివిధ బిసి సంఘాల నాయకులు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో శుక్రవారా మాజీ ప్రధాని దేవెగౌడను న్యూఢిల్లీలో కలిసి చర్చలు జరిపారు. దీన్ని ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని కోరారు. ఈభేటీలో గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య, పృధ్వీ, రామకృష్ణ, అభిలాష్‌యాదవ్, వంశీ, నరేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లానింగ్ శాఖ 'రేపటి సంకల్పం'

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: తెలంగాణ సామాజిక, ఆర్థిక నివేదికను ప్లానింగ్ వైస్‌చైర్మన్ ఎస్.నిరంజన్ శుక్రవారం ప్రచురించారు. 'బంగారు తెలంగాణ దిశగా - నిన్నటి నేపథ్యం, రేపటి సంకల్పం' పేరుతో ప్లానింగ్ శాఖ దీనిని రూపొందించింది. సెక్టార్ల వారీగా పూర్తి వివరణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇందులో ఉంటుంది. ఈ ప్రచురణ కొనుగోళ్ల కోసం హైదరాబాద్‌లోని గణాంకభవన్‌తో పాటు అన్ని జిల్లాల సిపిఓ కార్యాలయాలు, కలక్టర్ కార్యాలయాల్లో ఈ నెల 19నుంచి అందుబాటులో ఉంటాయి.

ఐసిటి వినియోగంతో మెరుగైన ఫలితాలు

ప్లానింగ్‌బోర్డు ఉపాధ్యక్షుడు ఎస్.నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 11,ప్రభాతవార్త: ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ(ఐసిటి) వినియోగం ద్వారా ప్రజాసేవల అమలులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్ష్యులు ఎస్.నిరంజన్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థలో శుక్రవారం జరిగిన ఈ-లర్నింగ్ విధానం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ప్రభుత్వసేవలను మెరుగుగా అందించేందుకు ఉద్యోగులు ఐసిటిని ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. దీని కోసం ఈ-శిక్షణ అనేది అత్యావశ్యక అంశంగా మారిందన్నారు. రాష్ట్ర వృద్ధి ప్రక్రియలో ఉద్యోగులకు కీలక భూమిక ఉందని సిఎం చెబుతుంటారని, అందుకు తగ్గట్టుగానే రాష్ట్రంలో ఉద్యోగ సన్నిహిత ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. ప్రజల అవసరాలను కనుగొని మెరుగైన సేవలు అందించాలన్న భావనతో ఉద్యోగులు ముందుకు సాగాలన్నారు. గతంలో గ్రూప్-ఏ,బి అధికారుల శిక్షణపైనే దృష్టి సారించేవారమన్నారు. ప్రజలకు దగ్గరగా ఉండే కిందిస్థాయి ఉద్యోగులకు సరైన శిక్షణ ఇవ్వకుండా ప్రజలకు సుపరిపాలన అందించడం సాధ్యపడదన్న భావనతోనే ప్రస్తుతం కింది శ్రేణి ఉద్యోగులపై దృష్టి సారించామన్నారు. ఈ-లర్నింగ్ ప్రాజెక్టులో దాదాపు 9వేల మంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించే ఉద్యోగుల నైపుణ్యాలు పెరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారులు డాక్టర్ దేవేశ్ చతుర్వేది, బిపి.ఆచార్య, ఎంపి.సేథి, బూసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎసీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను పూర్తిగా వినియోగించాలి

సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామలక్ష్మణ్

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌లో భాగంగా వివిధ శాఖల ద్వారా కేటాయించబడిన నిధులను పూర్తిగా వినియోగించాలని ప్రభుత్వ సలహాదారు (సంక్షేమం) ఏ.రామలక్ష్మణ్ అధికారులకు సూచించారు. దేశంలోనే మొదటి సారిగా రాష్ట్రంలో సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేక చట్టాన్ని తేవడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే మూడు మాసాలు గడిచిన దరిమిలా 2017-18 బడ్జెట్ కేటాయింపులు, వివిధ శాఖలకు కేటాయించబడిన నిధుల వినియోగం తదితర అంశాలను శుక్రవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామలక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతిపద్దు నిర్వహణ నిధి మొత్తంలోని ఒక భాగాన్ని ఎస్సీ, ఎస్టీల జనాభా దమాషా ప్రకారం వారి అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో ఎస్సీలకు రూ.14,375.12 కోట్లు ఎస్టీలకు రూ.8,165.87 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఎస్సి, ఎస్టి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ప్రభుత్వం ఆశించిన విధంగా వారి ఆర్థిక, సామాజిక సమానత్వం పెంపొందించుటకు కృషి చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలను ఎక్కు సంఖ్యలో విద్యను అభ్యసించేలా చేసి వారిని వివిధ రంగాలలో నిష్ణాతులను తయారు చేసి ఉన్నత స్థాయికి చేర్చాలని ఆయన గురుకులాల సంస్థ కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌ను కోరారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు ఎస్సి, ఎస్టీలకు కేటాయించిన నిధులను వ్యవసాయ సంబంధిత యంత్ర పరికరములు, వ్యవసాయ అభివృద్ధికి కావాల్సిన ఇతర పరికరాలు ట్రాక్టర్లు, వారికి కావాల్సిన నైపుణ్యతను పెంపొందించుటకు తగిన శిక్షణాకార్యక్రమాలను రూపొందించవలసిందిగా కోరారు. వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా సంక్షేమం, వైద్య, ఆరోగ్య విద్యుత్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, సెర్ప్, హౌజింగ్, విద్యా తదితర శాఖల పై సమీక్ష నిర్వహించారు. వారి శాఖల ద్వారా అమలు పరిచిన పథకాలు, లబ్ధిపొందిన లబ్దిదారుల జాబితాలను నోడల్ డిపార్ట్‌మెంట్ అయిన ఎస్సీ, ఎస్టీ శాఖల వెబ్‌సైట్‌లో పెట్టవలసిందిగా పై శాఖ అధికారులను ఆదేశించారు.

పంద్రాగస్టు వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు: సిఎస్ ఎస్పి సింగ్



శుక్రవారం గోల్కొండలో పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎస్ ఎన్‌పి.సింగ్

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: గోల్కొండ కోటలో వచ్చే మంగళవారం జరుగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా, సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లపై ఆయన శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పక్కాగా చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, స్వాతంత్ర్య సమర యోధులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనున్నందున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అతిథులు, అవార్డు గ్రహీతలు, మీడియా, వివిపీలు ఎక్కడ ఆసీనులు కావాలో స్పష్టంగా నిర్దేశించాలన్నారు. ముఖ్యంగా అవార్డు గ్రహీతలతో పాటు కేవలం ఇద్దరిని మాత్రమే అనుమతించాలని సూచించారు. ఈ సందర్భంగా రాణి మహల్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసే స్టేజీని కోట ప్రధాన గేటు వద్ద పోలీసులు నిర్వహించే పరేడ్ రిహార్సల్‌ను పరిశీలించి తగు సూచనలిచ్చారు. పతాకావిష్కరణ గావించి జాతీయ గీతాన్ని ఆలపించే సమయంలో కోటలోని ప్రతి ఒక్కరు లేచి నిలబడి సెలూయట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఐజి ఎంకె సింగ్, సిఐడి ఐజి శిఖాగోయెల్, ప్రొటోకాల్ డిఐజి అంజనీ కుమార్, నగర పోలీస్ కమిషనర్ మహేందర్ రెడ్డి, అదనపు కమిషనర్ బివి శ్రీనివాస రావు, డిసీపీలు రంగనాథ్, వెంకటేశ్వర రావు, అభిలాష్ బిస్తా, అపూర్వ రావు, జిఎడి ముఖ్య కార్యదర్శి అదర్ సిన్హా, జిహెచ్ ఎంసి కమిషనర్ జనార్ధన్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కిషోర్ బాబు, ఆర్‌ఐఈ దామోదర్, పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కిషన్, హైదరాబాద్ ఇంచార్జి కలెక్టర్ ఎం.ప్రశాంతి, ప్రోటోకాల్ డిప్యూటీ సెక్రటరి అరవింద్ సింగ్ సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జోనల్ కమిషనర్లు రవికిరణ్, రఘుబాబు, ఆర్డీఓ చంద్రకళ, ఆర్ అండ్ బి ఎస్ఈ శారద, ఓఎస్డీ నర్సింహారావు, స్కూల్ ఎడ్యుకేషన్ లైజన్ ఆఫీసర్ డా.బాలరాజు, గోల్కొండ తహసీల్దారు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల ఘటనపై నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్న సర్కార్: సిపిఎం

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: నేరేళ్ల ఘటనపై తూతూ మంత్రపు చర్యలతో ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నదని సీపీఎం ఆరోపించింది. ఈ కేసును ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఘటనతో ప్రత్యక్ష సంబంధమున్న పోలీసు ఉన్నతాధికారులు వదిలేసి కేవలం కిందిస్థాయి అధికారులపైనే చర్యలు తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఘటనలో దళితులను అత్యంత హేయంగా చిత్రహింసలకు గురిచే సి థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సాహసించడం లేదన్నారు. రాష్ట్రంలో మాఫియా కనుసన్నల్లోనే ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. మైనింగ్‌శాఖ మంత్రిగా కొనసాగుతున్న కేటీఆర్‌కు తన నియోజకవర్గంలోనే మైనింగ్ మాఫియాకు గురైన నేరేళ్ల బాధితుల గురించి నిన్నటి వరకు తెలియకపోవడం విచిత్రమన్నారు. బాధితులకిచ్చిన మాట ప్రకారం ఎస్పై చర్యలు తీసుకున్నామని, ఇక తమ బాధ్యత ముగిసిందనే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఘటనకు కారకులైన ప్రధాన నిందితులు బయటే ఉన్నా రన్నారు. దీంతో బాధితులు నేటికీ కూడా తీవ్ర అభద్రతలోనే ఉన్నారని తెలిపారు. మాఫియాను ఆరికట్టేం దుకు ప్రభుత్వ నిర్దిష్ట కార్యచరణ కూడా లేదన్నారు. బాధితులకు సీపీఎం అండగా ఉండి వారికి న్యా యం జరిగే వరకు పోరాడుతుందని తెలిపారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని. బాధిత కుటుం బాలను ఆదుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధి నిధుల పెండింగ్ బిల్లులు విడుదల

హైదరాబాద్ ఆగస్టు 11, ప్రభాతవార్త: రాష్ట్రంలో గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి నిధుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈమేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ బిపి.ఆచార్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2016-17 సంవత్సరానికి మెదక్, సిద్ధిపేట, సూర్యాపేట, హైదరాబాద్ జిల్లాల్లోని ఎమ్మెల్యేలకు మొత్తం రూ.37కోట్ల 82లక్షల 98వేల రూపాయల నియోజకవర్గ అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. వీటిలో రూ.7కోట్ల81లక్షల రూపాయలను ఖర్చు చేయలేదు. మిగిలిన నిధులతో పలు పనులు చేపట్టగా వాటి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఖర్చు చేయని రూ.7కోట్ల81లక్షలు మినహాయించి మిగిలిన పెండింగ్ బిల్లుల మొత్తం రూ.30కోట్ల ఒక లక్ష 98వేలు విడుదల చేశారు. వీటిలో మెదక్ జిల్లాకు రూ.49.99లక్షలు, సిద్ధిపేటకు రూ.3కోట్ల47లక్షల99వేలు, సూర్యాపేటకు రూ.10లక్షలు, హైదరాబాద్ జిల్లాకు రూ.25కోట్ల94లక్షలు విడుదల చేశారు.

ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లకు ఆహ్వానం

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: ఓపెన్ స్కూల్లో పదవ తరగతితో పాటు ఇంటర్మీడియెట్ చదివేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ వై.బాలయ్య తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరానికి పదవ తరగతితోపాటు ఇంటర్ చదవాలనుకునే వారు దర ఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ నెల 17న అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేసి సెప్టెంబర్ 14వ తేదీ వరకు దరఖాస్తులు, ప్రాస్‌పెక్టస్‌లను అ ందజేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి రుసుం లేకుండా సెప్టెంబర్ 4 వరకు, అపరాధ రుసుంతో ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తులను తీసుకోవచ్చని తెలిపారు. సెప్టెంబర్ 21వ తేదీ వరకు దరఖాస్తులను దాఖలు చేయాలన్నారు. దరఖాస్తులను మీ సేవ, టీఎస్ ఆన్‌లైన్, ఎపీ ఆన్‌లైన్‌ల ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా విద్యాశాఖాధికారులు లేదా తెలంగాణ ఓపెన్ స్కూల్ సైట్‌లలో తెలుసుకోవచ్చని ఆయన వివరిం చారు.

'వజ్ర' సర్వీసులకు నేషనల్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఎక్సలెన్స్ అవార్డు

అందుకున్న ఆర్టీసీ ఎండి. రమణారావు

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: వజ్ర సర్వీసులకుగాను నేషనల్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఎక్సలెన్స్ అవార్డు-2017ను, టిఎస్‌ఆర్టీసీ ఎండి. జివి.రమణారావు శుక్రవారం న్యూఢిల్లీలో అందుకున్నారు. ట్రోఫి, ప్రశంసాపత్రం, రూ.5 లక్షల నగదు బహుమతిని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి లీనానందన్‌ను నుంచి ఆయన అందుకున్నారు. ఈఅవార్డు కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు సుదర్శన్, జీవన్ ప్రసాద్‌లు పాల్గొన్నారు. కాగా దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన వజ్ర బస్సులు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయి.

ప్రజాస్వామ్యమా? దొరల రాజ్యమా?

- మంత్రి కెటిఆరే టూరిస్టు, నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతా
- 30లోగా చర్య తీసుకోకపోతే ఆమరణ నిరాహారదీక్ష: విహెచ్



హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యమా దొరల రాజ్యమా, సిఎం కెసిఆర్ అహంకార మాటలు మానుకోవాలని ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎంపి వి.హనుమంతరావు హితవు పలికారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వారకు పోరాడతానని స్పష్టం చేశారు. ఈనెల 30లోపు ఎస్పీపై చర్యలు తీసుకోవాలని, లేదంటే నేరెళ్లలో ఆమరణ నిరాహారదీక్ష చేపడతానని విహెచ్ ప్రకటించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ?ఇసుక మాఫియా లారీలు ఢీకొని ప్రజలు మనుషులు చనిపోతున్నా తెలంగాణ ప్రభుత్వానికి డబ్బే ముఖ్యమన్నట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. నేరెళ్ల ఘటనలో పోలీసులు తీవ్ర చిత్రహింసలకు గురి చేశారని, ఇది ప్రజాస్వామ్య దేశమా దొరల రాజ్యామా అని ప్రశ్నించారు. ఇంత దారుణాలు గల్ఫ్‌దేశాల్లోనూ జరగడం లేదన్నారు. మంత్రి కెటిఆర్ నేరెళ్ల బాధితులని కలిసేందుకు దొంగచాటుగా వెళ్లాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. నేరెళ్ల ఘటనలో ఎస్సీని వదిలి ఎస్పైపై వేటు వేయడం దారుణమన్నారు. ఇప్పటి వరకు మరణానికి కారణమైన లారా డ్రైవర్, ఓనర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక లారీల వల్ల మృతిచెందిన వారి వివరాలు ఇవ్వాలని సమాచారహక్కు చట్టం ద్వారా కమిషన్‌ను వివరాలు కోరామని తెలిపారు. లారీ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకి 20లక్షలు, పోలీసుల చేతిలో గాయపడిన వారికి 5లక్షల చొప్పు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల పక్షాన ప్రతిపక్షాలు పోరాడుతుంటే రాజకీయాలని నిందలు మోపడం తగదన్నారు. తమను టూరిస్టులు అంటూ ఎద్దేవా చేసిన మంత్రి కెటిఆరే టూరిస్టు అని అమెరికా నుంచి ఊడిపడ్డ కెటిఆర్‌కు మమ్మల్ని విమర్శించే నైతికహక్కు లేదన్నారు. కెటిఆర్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని విహెచ్ డిమాండ్ చేశారు.

కాళేశ్వరం పునరుజ్జీవ ప్రాజెక్టుపై అనుమానాలు: కోదండరామ్

హైదరాబాద్ (సికింద్రాబాద్), ఆగస్టు 11, ప్రభాతవార్త: కాళేశ్వరం పునరుజ్జీవ ప్రాజెక్టుపై అనుమానాలు న్నాయని తెలంగాణ జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సికింద్రాబాద్ క్లాక్‌టవర్‌లోని అమర వీరుల స్తూపం వద్ద ఆయన శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలంటూ చేపట్టిన స్ఫూర్తి యా త్రను ఈ సందర్భంగా ప్రారంభించి మాట్లాడారు. ఈ ప్రాజెక్టు పాత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమా లేక కొత్త ప్రాజాక్టా స్పష్టం చేయాలన్నారు. ప్రాజెక్టు సమగ్ర విధానాన్ని సిఎం కెసిఆర్ ప్రజలకు వెల్లడించాలన్నారు. ఎస్‌ఆర్‌ఎస్‌పికి కొత్త ప్రాజెక్టుకు ఎత్తి పోతల ద్వారా నీరు ఇస్తామంటున్నారని, అలా అయితే దిగువనున్న మల్లన్న సాగర్‌కు నీళ్ల ఏ విధంగా వస్తాయోచెప్పాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లో మూసివేయబడిన చెక్కర ఫ్యాక్టరీని ఎప్పుడు తెరు స్తారో చెప్పాలన్నారు. కార్యక్రమంలో టిజెఎసి నాయకులు రవి, చలమారెడ్డి, డాక్టర్ శంకర్‌రావు, బైరి రమేశ్, రతన్‌రావులు పాల్గొన్నారు.

జగన్‌కు రాజకీయాల్లో ఉండే హక్కు లేదు: మోత్కుపల్లి

హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు, ఎపి సిఎం నారా చంద్రబాబునాయుడుపై ఏపి ప్రతిపక్ష నేత వైఎస్. జగన్‌కి రాజకీయాల్లో ఉండే హక్కులేదని టిడిపి టిఎస్ అధ్యక్షుడు ఎల్.రమణ విమర్శించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌భవన్‌లో జరిగిన శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలిట్‌బ్యూరో సభ్యులు మోత్కుపల్లి నర్సింహులు, మహిళా విభాగ అధ్యక్షురాలు బంద్ర శోభారాణి, లంకల దీపక్‌రెడ్డిలతో కలిసి మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగపరమైన చట్టాలకు, ప్రజలిచ్చిన తీర్పుకు విలువలేకుండా జగన్ మాట్లాడు తున్నారనీ రమణ మండిపడ్డారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో జగన్ ప్రసంగాలు చేయడం లేదని.. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల విశ్వాసం పొందేవిధంగా ప్రసంగాలు ఉండాలే కానీ తాత, తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఫ్యాక్షన్ మనస్థత్వంతో అటవికంగా కాల్చి చంపాలని, ఉరి తీయాలని మాట్లాడు తున్నారని దుయ్యబట్టారు. జగన్ ఫ్యాక్షన్ రాజకీయాలకు ఎందరో బలయ్యారనీ, తమ కుటుంబ రాజకీయంగా ఎదగడం కోసం ఫ్యాక్షన్ ముఠాలను ప్రొత్సహిం చారనీ, ఎందరో అమాయకులు ఫ్యాక్షన్ రాజకీయాలకు బలయ్యారన్నారు. దేశ రాజకీయాల్లో రాష్ట్రపతి, ప్రధానమంత్రులను ఎంపిక చేసిన చరిత్ర చంద్రబాబునాయుడుదని, ఏపి సిఎంగా రాజధాని నిర్మాణం, పోలవరం, పట్టసీమ ప్రాజెక్టులను రికార్డు స్థాయిలో పూర్తి చేయడంతోపాటు లోటు బడ్జెట్‌లోనూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రమణ దుయ్యబట్టారు. జగన్ మాట్లాడే మాటల్ని ఆయన తల్లి, చెల్లెలు ఎందుకు ఖండించడం లేదన్నారు.

స్ఫూర్తియాత్రను అడ్డుకోవడాన్ని ఖండించిన సిపిఐ

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కొదండరాం నిర్వహిస్తున్న అమరవీరుల స్ఫూర్తియాత్రను టీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండించింది. నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక మన్నారు. కామారెడ్డిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ టెంట్లను టీఆర్ఎస్ కార్యకర్తలు కూలగొట్టడం. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడమంటే ప్రభుత్వ స్వామిభక్తికి నిదర్శమన్నారు. బహిరంగ సభలో పాల్గొనడానికి వచ్చిన ఎఐ ఎస్ఎఫ్, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులపై పోలీసుల సమక్షంలోనే టీఆర్ఎస్ కార్యకర్తలు కొడిగుడ్లు, టమాటాలు, రాళ్లతో దాడి చేయడం ప్రజా స్వామ్య హక్కులను హరించడమేనన్నారు. ప్రతిపక్షాలపై అధికార పార్టీ టీఆర్ఎస్ కార్యకర్తలు గతంలో ఎన్నడూ లేని పద్ధతులలో దాడి చేయడం హింసను ప్రోత్సాహించడమే అవుతుందన్నారు. సీఎం కేసీ ఆర్ ఒకవైపు బంగారు తెలంగాణ అంటూనే గాయాల తెలంగాణగా మార్చడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఇది నియంతృత్వ పోకడలకు అద్దం పడుతుందన్నారు.

ప్రాజెక్టుల రీడిజైన్ తప్పుల కుప్ప

- బాబ్లీపై పోరాటం చేసినప్పుడు ఎక్కడున్నావు? జనం లేక వెలవెల బోయిన పోచంపాడు సభ
- కోర్టుకు వెళ్లడం నేరమా, డబుల్‌బెడ్‌రూమ్, దళితులకు మూడెకరాలు, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడంపై కోర్టుకు ఎవరెళ్లారు,
- కెసిఆర్‌పై మధుయాష్కీ ఫైర్

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: కాంగ్రెస్ నాయకులు ప్రాజెక్టులకు అడ్డుకుంటున్నారని, తానే ప్రాజెక్టులను నిర్మిస్తున్నానని కెసిఆర్ పదే పదే అబద్ధాలు చెబుతున్నారని ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎంపి మధుయాష్కీ విమర్శించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాజీ ఎమ్మెల్యేలు అనీల్, ఆరెపల్లి మోహన్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ పోచం పాడులో సభ పెట్టిన కెసిఆర్ ఎస్‌ఆర్‌ఎస్‌పి కానీ, శంకుస్థాపన చేసిన వరద కాలువ కానీ, ఎల్లంపల్లి ప్రాజెక్టు కానీ ఎవరు నిర్మించారో చెబితే బాగుండేదన్నారు. కెసిఆర్ అసెంబ్లీలో చెప్పిన రీడిజైన్ అంతా తప్పుని తనకు తాను నిరూపించుకున్నారని అన్నారు. అసెంబ్లీ ప్రెజెంటేషన్‌లో ఎస్‌ఆర్‌ఎస్‌పిడికి నీరు రివర్స్ పంపింగ్ విధానాన్ని చెప్పినపుడు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, మల్లన్నసాగర్ నుంచి నిజాంసాగర్ మీదుగా ఎస్‌ఆర్‌ఎస్‌పిడికి నీరు పంపింగ్‌చేస్తానని చెప్పారని, కానీ నేడు ఎల్లంపల్లి నుంచి వరద కాలువకు నీరు పంపిస్తున్నట్టు మార్పు చేశారని ఆయన చెబుతూ రీడిజైన్‌ను అప్పుడు కెసిఆర్ మార్చారని అన్నారు. కట్టిన ఇళ్లకు సున్నం వేసి ఇళ్లంతా తానే కట్టినట్లు కెసిఆర్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు కడితే ప్రారంభోత్సవాలు చేస్తూ తానే నిర్మించినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. పోచంపాడు సభకు కూలీ ఇచ్చి, పాఠశాలలకు సెలవులు ఇచ్చి జనాన్ని తరలించినా సభకు జనాలు రాక ఫెయిల్ అయిందన్నారు. సభకు రాకపోతే మహిళా సంఘాలకు జరిమానా వేస్తామని బెదిరించారని ఇంత ఘోరంగా పాలన సాగుతుందని ఎద్దేవా చేశారు. ఎస్‌ఆర్‌ఎస్‌పికి నీరు రాకపోవడానికి కారణం మహారాష్ట్ర కడుతున్న బాబ్లీప్రాజెక్టు కారణమని తాను కోర్టులో కేసు వేశానని, టిఆర్‌ఎస్ ఎంపి కెసిఆర్ దానికి సహకరించకపోగా బాబ్లీ వల్ల పెద్దగా నష్టం లేదని అన్నారని తెలిపారు. గత పాలకుల తప్పిదాలు అంటు పదే పదే కెసిఆర్ అంటున్నారని, గత 1996లోనే తాను పోచంపాడు వద్ద ప్రతిజ్ఞ చేశానని కల్లబొల్లి మాటలు చెబుతున్న కెసిఆర్ 2001వరకు అధికార పార్టీనేతగా, మంత్రిగా పనిచేసి ఎందుకు ప్రశ్నించలేదని విమిర్శంచారు. కేసులు వేయడాన్ని పదే పదే తప్పుపడుతున్నారని, అన్యాయానికి గురైన వ్యక్తులు, సంస్థలు రాజ్యాంగాన్ని కల్పించిన హక్కుతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తే నేరమా అని ప్రశ్నించారు. జిఎస్టీ విషయంలో కెసిఆర్ కోర్టుకు పోతానని ఎలా అంటున్నారని తనకో న్యాయం, తెలంగాణ ప్రజలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూమ్ కడతానంటే ఎవరు కోర్టుకు వెళ్లారు, దళితులకు మూడెకరాల భూమి అంటే ఎవరుకోర్టుకు వెళ్లారు, అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామంటే ఎవరు కోర్టుకు వెళ్లారని, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఇలా సిగ్గులేకుండా బరితెగించి మాట్లాడుతున్నారని యాష్కీ విమర్శించారు. ఆంధ్రావాళ్లు దోచుకుంటున్నారని ఉద్యమ సమయంలో మాట్లాడిన కెసిఆర్ నేడు ఆంధ్రా కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు.





మిక్స్‌డ్ కూర

కావలసినవి
సొరకాయ-ఒకటి, బంగాళా దుంపలు-రెండు
టమాటాలు-రెండు
క్యారెట్లు-రెండు, పెరుగు-ఒక కప్పు
పచ్చిమిరపకాయలు-3
ఉల్లిపాయలు।2 కారం-ఒక టీస్పూన్
పసుపు-చిటికెడు
ధనియాలపొడి-ఒక టీస్పూన్
ఆవాలు-అరటీస్పూన్
అల్లం, వెల్లుల్లి ముద్ద- ఒక టీస్పూన్
కరివేపాకు-రెండు రెబ్బలు
కొత్తిమీర-ఒక కట్ట
ఉప్పు,నూనె-సరిపడినంత

తయారుచేసే విధానం
కాయగూరలన్నీ శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. స్టౌ మీద గిన్నె పెట్టి నూనె పోసి బాగా కాగాక ఆవాలు, జీలకర్ర, అల్లం, వెల్లుల్లి ముద్ద, కరివేపాకు వేసి వేయించాలి. తరువాత పచ్చిమిరపకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. తరువాత ఉప్పు, కారం, ధనియాల పొడి కూడా వేసి కూరగాయల ముక్కలు కూడా వేసి కొద్దిగా నీళ్లు,పెరుగు వేసి పదినిమిషాలు చిన్న మంటమీద ఉడికించాలి. చివర్లో కొత్తిమీర వేసి దించేయాలి. ❐

ఎలా మెలగాలో పిల్లలకు నేర్పాలి

'మా పిల్లవాడు చాలా తెలివైనవాడండి! వాడి ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం మా వల్ల కాదులే చాలా తెలివైనవాడు' అంటూ తల్లో తండ్రో స్నేహితులతో గర్వంగా చెప్పుకోవడం ఒక ఫ్యాషనైంది. ఆమాట చెప్పేటప్పుడు వారి ముఖం వెలిగిపోతుంటుంది. అయితే వినేవారికి ఎలా ఉంటుందో ఊహించాలి. 'గాలి కనిపించేలా ఎందుకు తెలుసుకోలేకపోయారు అంతా తెలివి తక్కువవారు..నేనైతేనా..! అంటాడండీ మావాడు తప్పక పెద్ద సైంటిస్ట్ కాకమానడు. వాడి ఆలోచనల తీరేవేరు' అంటూ వాడి ఎదుట పొగడ్డం వారిని పాతాళానికి తొక్కేయడమే అని చాలామందికి తెలీదు. తల్లిదండ్రులు ఎప్పుడూ తమ పిల్లల గురించి గొప్పలు చెప్పుకోవడం తప్ప, వారు తెలివైనా ఇతరులు గుర్తించి కీర్తిస్తే ఆ తీరే వేరు. ఈ ఆధునిక కాలంలో సింగిల్ ఫ్యామిలీస్ అయినందువల్ల ఇంట్లో ముగ్గురో, నలుగురో తప్ప మరొకరికి స్థానం లేదు కనుక, ఆ పిల్లలకు మంచోచెడో చెప్పేవారే ఉండరు. ఎంతసేపూ తల్లో తండ్రో తమకు అటెండ్ కావాలని కోరుకుంటారు. వారికి సమయం ఉండదు. అందువల్ల పిల్లల తప్పొప్పులు సరిచేసే దిక్కే ఇళ్లలో లేకపోవడం పిల్లల తీరు ఎలా ఉంటున్నదో చెప్పలేం. ఉదాహరణకు ఈమధ్య మా ఫ్రండ్‌ను చూసి చాలాకాలమైందని ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకునే వెళ్లాను. మేం కూర్చుని 'ఎలా ఉన్నావని?' మాట్లాడుకునే లోగానే వాళ్ల ఆరేళ్ల కూతురు వచ్చింది. 'మమ్మీ! నా స్కూల్ బ్యాగ్ కనిపించడం లేదు' అంటూ రిపోర్ట్. పదేళ్ల కొడుకు వచ్చి 'వెంటనే నాకు ఫ్రెంచ్ ఫ్రైస్ చేసిపెట్టు' అన్నాడు. స్కూల్ బ్యాగ్ ఎక్కడుంచుకోవాలో చెప్పకపోవడం, నేర్పించకపోవడం తల్లి తప్పా? లేక అక్కడ పెట్టుకోకపోవడం బిడ్డ తప్పా? రాగానే స్కూల్ బ్యాగ్, షూష్, బెల్ట్, టిఫిన్ బాక్స్, లంచ్‌బాక్స్ ఇవన్నీ ఎక్కడ పెట్టుకోవాలో తల్లి ముందుగా నేర్పాలి. అవి వాళ్లచేత ఆయాస్థలాల్లో దగ్గరుండి పెట్టించాలి. పోన్లే అలసిపోయి వచ్చారని వదిలేస్తే చివరకు ఎన్నేళ్లు వచ్చినా ఎన్ని క్లాసులకు వచ్చినా, 'మమ్మీ! నా బ్యాగ్, నాషూష్, నాబెల్ట్, నాపెన్, నా పెన్సిల్' అంటూ కేకలేస్తూనే ఉంటారు. మొదటగా వాళ్లకు నేర్పాల్సినది వారి వస్తువులు ఎక్కడెక్కడ పెట్టుకోవాలో, ఎక్కడ కూర్చుని హోంవర్క్ చేసుకోవాలో, ఎక్కడ తమ తాలూకూ వస్తువులన్నీ భద్రపర్చుకోవాలో ఓపిగ్గా వారంపాటు నేర్పాలి. అంటే వారిచేత చేయించాలి. ఏదైనా కావల్సివస్తే ముందుగానే అడగడం, ఎవరి ముందైనా అలా అవికావాలి, ఇవి కావాలని వేధించడమూ తప్పు అనే విషయాలన్నీ తల్లే నేర్పాలి బిడ్డలకు. మొన్నా మధ్య ఇలాగే శ్రావణ శుక్రవారం వ్రతానికి పిలిస్తే వెళ్లాను. ఇంట్లో అడుగుపెట్టగానే ముందు దర్శనమిచ్చినవి పిల్లల స్కూల్ షూష్, సాక్స్, హాల్లో మధ్యలో తలో మూలాపడేసి ఉన్నాయి. చాలా ఖరీదైన సోఫాలో వాటర్ బాటిల్ సగం మూత తీసి ఉన్నది పడిఉంది. సోఫా అంతా తడే చూసుకోకుండా కూర్చున్న నా చీరంతా తడిసిపోయింది. కొత్త పట్టుచీర, డైనింగ్ టేబుల్ మీద సగం తినపడేసిన ఇడ్లీ, ఉప్మా అంటే ఇద్దరు పిల్లలకూ చెరోరకం అన్నమాట. పిల్లలకు నేర్పాల్సిన రెండో విషయం అంతా ఒకరోజున ఒకే రకం టిఫిన్, స్నాక్, కూరలు తినాలని. అంతేకాక వీలున్నంతవరకూ అంతా ఒకే సమయానికి డిన్నర్ చేయాలి. ఆ రోజు పిల్లల స్కూల్లో జరిగిన విషయాలు తల్లిదండ్రులు అడిగి మరీ చెప్పించుకోవాలి. ఆ సమయంలో అంతా తల్లికి సాయం చేయాలి.



డిన్నర్ అయ్యాక అంతా క్లీన్ చేయనూ సాయం చేయాలి.

మూడోవిషయం తల్లీతండ్రీ ఎవరితోనైనా ఫోన్లోగాని, నేరుగా కానీ మాట్లాడేప్పుడు కానీ మధ్యలో వచ్చి ఏదో ఒకటి అడగడం చాలా తప్పని. మనతో ఒకమాట వారితో ఒకమాట మాట్లాడుతుంటే మనకే 'ఎందుకొచ్చామురా బాబూ!' అనిపించకమానదు. అంతముఖ్యమైన విషయం ఏదైనా ఉంటే ఒక చిన్న స్లిప్ మీద రాసి అందించి వెళ్లాలి. లేకపోతే సారీ మన్నించండి అని తండ్రిని అడగాల్సిన విషయం అడిగి వెళ్లాలి.

నాల్గో విషయం: ఎవరైనా ఇంటికి వస్తే అక్కడే ఉండే పిల్లలు కనీసం కూర్చోమని మర్యాదగా చెప్పి, పెద్దవాళ్లకు తెలియపరచాలి. అది చెప్పేటప్పుడు మర్యాద పాటించాలి. ఓసారి మావారు ఆదివారం సాయంకాలం వారి స్నేహితుల ఇంటికెళ్లారు. ఏదో ఆఫీస్ విషయం క్లియర్ చేసుకోను. వాళ్ల పదేళ్ల అబ్బాయి సోఫాలో కూర్చుని టివీ చూస్తున్నాడు. అదీ వాడి వయస్సుకు తగినది కాదు. 'బాబూ! నాన్నగారున్నారా!' అని అడిగితే వాడు తలైనా తిప్పకుండా, 'ఏమో లోపలికి కేకేయండి' అన్నాడట. పాపం ఆయనకు చాలా బాధేసి, 'నారాయణా! లోపలున్నావా!' అని కేకేశారు. ఒక ఎనిమిదేళ్ల పిల్ల తల బయటికి పెట్టి చూసి 'ఎవరో నల్లటాయన, లావుగా పీపాలా ఉన్నాడు, హాల్లో నిల్చునున్నాడు' అని కేకేసిందిట. మావారు వెంటనే బయటికి వచ్చేసి ఇంటికొచ్చారు విషణ్ణవదనంతో 'ఇలాంటివి మనం ఎప్పుడూ ఫేస్ చేయనూకూడదు. మరెవ్వరికీ చేయనూకూడదు' అన్నారు.

ఐదోవిషయం: ఏడిస్తే అడిగినవన్నీ మనకు అందుతాయనే కాన్సెప్ట్ పిల్లల్లో రానివ్వకూడదు. నా అనుభవాలే



నాచేత ఈ వ్యాసం రాయిస్తున్నాయి. ఒక పెళ్లిలో పెళ్లి కూతురు పక్కన తోడు పెళ్లి కూతురులా కూర్చుంది ఒక పాప. చాలా అందంగా మేకప్ చేసుకుని ఉంది. వాళ్ల బంధువో ఎవరో కానీ వాళ్ల పాప తానక్కడ కూర్చుంటానని మారం చేసి, చివరకు పెళ్లిపందిట్లో పెళ్లి మంటపం మీదే ఏడ్వటం మొదలెట్టింది. ఆ తల్లి దాన్ని చాలా క్యాజువల్గా తీసుకుని చాలాసేపు పట్టించుకోలేదు. చివరకు మంత్రాలు చదివే పురోహితుడు 'తల్లీ! ఆ బిడ్డను పక్కకు తీసుకెళతారా! పెళ్లిమంటపంలో ఇలా ఏడ్వడం బాగలేదు. నేను మంత్రాలు కూడా మనస్సుపెట్టి చదవలేకపోతున్నాను' అంటే ఆ తల్లి, 'అయ్యా! పురోహితులుగారూ! ఎక్కడికి తీసుకెళ్లినా అక్కడ కూర్చోబెడితేగానీ మా పాప ఊరుకోదు. అది అడిగింది ఇస్తేనే ఏడ్పు మానుతుంది' అంది. విధిలేక తోడుపెళ్లి కూతురు తల్లి ఆ పాపాయిని లేపి, దీన్ని కూర్చోబెట్టాక ఏడ్పుమానింది. ఇలాంటివి చాలా అసహ్యంగా ఉంటాయి ఒక్కోమారు. అందుకే తల్లిదండ్రులు పిల్లల తెలివితేటలను పొగుడుకోవడం కాక వారికి మంచి అలవాట్లు నేర్పి ఇతరులు పొగుడుతుంటే విని సంతోషించడం నేర్చుకోవాలి. సభ్యత సంస్కారం అనేవి చిన్నతనం నుంచే నేర్పడం తల్లిదండ్రుల బాధ్యత అనడంలో పొరపాటు లేదనకుంటాను.

- ఆదూరి హైమావతి

సేవా కార్యక్రమాలు సంతృప్తినిస్తాయి

మనస్విని



డా॥ శారద
సైకాలజీ ప్రొఫెసర్

నమస్కారం మేడమ్, నా పేరు భవాని. నా వయసు 75 సంవత్సరాలు. మా పెద్దబ్బాయి (56 సంవత్సరాలు) ఈ మధ్యనే కేన్సర్‌తో మరణించాడు. వయసులో చిన్నవాడైన మా అబ్బాయి చనిపోవడం నేను తట్టుకోలేకపోతున్నాను. చాలా దిగులుగా ఉంది. మా పెద్దబాబుతో బాగా అనుబంధం నాకు. నాకు ఏ కష్టం వచ్చినా వాడితో నేను చెప్పుకొనేదానిని. నన్ను బాగా చూసుకొనేవాడు. వాడు పోయినప్పటి నుండి నాకు ఆరోగ్యం సరిగా లేదు. సరిగా నిద్రపట్టడం లేదు కూడా. దయచేసి నా మానసిక వేదనను అర్థం చేసుకొని నేను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియచేయగలరని ఆశిస్తున్నాను. - భవాని, హైదరాబాద్

మీరు తప్పక ఈ సమస్యల నుండి బయటపడగలరు. ముందుగా సానుకూలంగా ఆలోచించటం అలవరచ్చుకోవాలి. సానుకూల దృక్పథంతో చూడాలి. దిగులు చెందవద్దు. దిగులు, కుంగుబాటుతో ఏమీ ప్రయోజం లేదు. జీవితం అమూల్యమైన కానుక. దానిని సద్వినియోగం చేసుకోవాలి. సమయాన్ని వ్యతిరేక ఆలోచనలతో వృధా చేయకూడదు. ప్రయత్నపూర్వకంగా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నో మంచి పనులు చేసుకోవచ్చు. మంచి హాబీలు పెంపొందించుకోవచ్చు. ప్రతి ఒక్కరూ చనిపోవాల్సిందే. కానీ జీవించినంత కాలం, ఆనందంగా, ఉత్సాహంగా, ఆహ్లాదంగా జీవించాలి. సేవాకార్యక్రమాల ద్వారా ఎంతో ఊరట లభిస్తుంది. ఎంతోమంది దీనులకు సహాయసహకారాలు అందించవచ్చు. మీ వల్ల ఎంతోమంది ఆనందంగా ఉండగలరు. మీ వంతు సాయం చేయండి. జీవిత పరమార్థం అన్వేషించండి. మీకై మీరు ఎల్లప్పుడూ ఆనందంగా ఉండటానికి ప్రయత్నించండి. ఇది తప్పక చేయవలసిన పని. ధ్యానం చేస్తే మనసు, హృదయం ప్రశాంతంగా ఉంటుంది. దైవసన్నిధి ఎంతో ఆనందకరంగా ఉంటుంది. మంచి విహారయాత్రల ద్వారా మానసిక ఆనందం కలుగుతుంది. ఇవన్నీ తప్పక చేయండి.



ఉద్యోగం చేయాలని ఉంది

నమస్కారం మేడమ్‌గారు, నా పేరు నేహా. నాకు పెళ్లై రెండు సంవత్సరాలు అయ్యింది. నేను బాగా చదువుకొన్నాను. నేను ఉద్యోగం చేయడానికి కావలసిన శక్తి, సామర్థ్యాలు, అర్హతలు కలిగి ఉన్నాను. కాకపోతే మా అత్తింటివారు ఒప్పుకోవడం లేదు. ఇంత చదువుకొని, ఎటువంటి ఉపయోగం లేకుండా ఖాళీగా ఇంట్లో కూర్చోవడం నాకు అస్సలు నచ్చటం లేదు. నేను నా భర్తను ఒప్పించటానికి చాలా రకాలుగా ప్రయత్నించినా, వాళ్లమ్మ మాటే తన మాట అని బదులు చెబుతున్నాడు. ఇటువంటి పరిస్థితులలో నేను ఎటువంటి నిర్ణయం తీసుకోవాలి? ఒకవేళ ఇంట్లో వాళ్ల మాట కాదని నేను ఉద్యోగం చేస్తే మంచిదేనా? కొంతకాలానికి వాళ్లు అలవాటుపడి సర్దుకుపోతారా? ఇటువంటి ఆలోచనలతో నేను సతమతమవుతున్నాను. దయచేసి నాకు సరైన దిశామార్గం తెలియచేయగలరని కోరుకుంటున్నాను. - నేహా, సూర్యాపేట

మీరు తప్పక మీ ఈ సమస్యను తెలివిగా పరిష్కరించుకోగలరు. సానుకూలంగా ఆలోచించండి. ఎందుకు వద్దంటున్నారో కనుక్కోండి. ఆ కారణం తెలిసాక, వారికి అర్థం అయ్యేలా నచ్చచెప్పండి. అలా వీలు కాకపోతే, చేయలేకపోతే, కౌన్సెలింగ్ తీసుకోండి. వృత్తి నిపుణులు ఈ సమస్యలను తేలిగ్గా పరిష్కరించుకోవటంలో సులవైన మార్గాలను సూచిస్తారు. మీరు మీ వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవల్సిందే. అందువల్ల మీరు మీ కుటుంబ సభ్యులతో సానుకూలంగా చర్చించుకొని, ఒక సమిష్టి నిర్ణయానికి రండి. పరస్పర ఆమోదయోగ్యమైన నిర్ణయాలను తీసుకోండి. అప్పుడు మీరందరూ ఆనందంగా ఉండగలుగుతారు. ఆర్థిక స్వతంత్రత చాలా మంచిది. ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. సాధికారత వస్తుంది. కుటుంబ సభ్యులు పరస్పరం సహకరించుకోవాలి. ప్రేమ, ఆప్యాయతలు పంచుకోవాలి. ప్రేమతో ఎన్నో సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయి. ఇందులో సందేహం లేదు. గృహవాతావరణం ఆనందంగా ఉంచుకోవాలి. ప్రతి వ్యక్తి ఆనందంగా ఉండాల్సిందే. ఇది తప్పనిసరి. ❐

కానుక

❂ ముల్తాని మట్టికి పుదీనా రసం కలుపుతూ మెత్తని మిశ్రమంలా చేయాలి. దీనిని రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి మర్నాడు ప్యాక్‌లా వేసుకోవాలి. కాసేపయ్యాక చల్లని నీటితో శుభ్రపరిస్తే చర్మంపై మృతకణాలు తొలగిపోతాయి.
❂ కూరగాయలు, పండ్ల తొక్కలను తీయడానికి పీలర్‌నే ఉపయోగించండి. తొక్కను మందంగా తీస్తే పోషకాలు నష్టపోతాము.
❂ తరిగిన కాకరకాయ ముక్కలను కొంచెం ఉప్పువేసి నలిపితే చేదు తగ్గుతుంది. కానీ చేదుగా తినడమే ఆరోగ్యం.
❂ వెల్లుల్లిని నూనెలేని మూకుడులో కొంచెంసేపు వేయిస్తే తొక్క త్వరగా వచ్చేస్తుంది.
❂ కేరట్, టమాట, గుమ్మడి ఈ వంటకాలకు చిటికెడు షుగర్ కలిపితే టేస్టు వస్తుంది. ❐

తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలి

ఆధ్యాత్మికం

పూర్వం ఒక ఊరిలో కహోళుడు అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన వేదవేదాంగ పారంగతుడు. తర్కశాస్త్రములో దిట్ట. నిత్యమూ శిష్యులకు వేదాలు నేర్పుతుండేవాడు. వేదాంత గోష్టి. తర్కమీమాంసలు, పండితులతో నిత్యమూ ఇంట్లో జరుపుతుండేవాడు. ఆయన భార్య సుజాత. పేరుకు తగ్గట్లే సద్వంశంలో పుట్టింది. ఎంతో అణకువగానూ, చురుకుగానూ ఉంటూ, తన పనులు తొందరగా పూర్తిచేసుకొని, తలుపు దగ్గర కూర్చుని భర్త, పండితులు చేసే వేదాంత, తర్క చర్చలను ఆసక్తిగా వింటూ వుండేది. ఇలా ఉండగా ఆమె గర్భవతి అయ్యింది. ఎప్పటిలాగే భర్త జరిపే చర్చలను వింటూనే ఉంది. అందుచేత గర్భస్థ శిశువు వేదాల్లోనూ, తర్కశాస్త్రంలో మంచి పాండిత్యం సాధించేడు. ఒకరోజు తర్కము చదువుతుండగా కహోళునికి చిన్నతప్పు దొర్లింది. అపార పాండిత్యాన్ని సంపాదించిన గర్భస్థ శిశువు వెంటనే ఆ తప్పును సవరించింది. ఇది విన్నాక కహోళుని అహం దెబ్బతింది. గ్రుడ్డు వచ్చి పిల్లని వెక్కిరించినట్లు నాలోనే తప్పు పట్టటమా, సరిదిద్దడమా అని అహంకారంతో, కోపం పట్టలేక అష్టవంకరులతో పుట్టుగాక అని గర్భస్థ శిశువుని శపిస్తాడు. అష్టవంకర్లతో పుట్టిన ఆ పిల్లవానిని అష్టావక్రుడు అని పిలిచేవారు.

అష్టావక్రుడు పెరిగి, తక్కిన పిల్లలందరితోనూ చదువుసాగిస్తూ వచ్చేడు. గర్భంలో ఉండగానే వేదశాస్త్రాల్ని క్షుణ్ణంగా ఆకళింపు చేసుకున్నా అష్టావక్రునికి, ఈ విద్యాభ్యాసం నామమాత్రమైన అభ్యాసమే. అతని పాండిత్యం తెలియని తోటి విద్యార్థులు అతని వక్రశరీరాన్ని చూసి అవమానిస్తూ ఉండేవారు. పసివాడైన అష్టావక్రునికి ఈ హేళన, అవమానం భరించడం కష్టంగానూ, చాలా బాధగానూ ఉండేది. విదేహదేశపు మహారాజైన జనకుడు తన రాజ్యసభలో వేదాంత చర్చలూ, తర్కమూ ఏర్పాటు చేసేడు. దేశదేశాల నుంచి పండితులు ఆసభకి వచ్చేరు. కహోళుడు కూడా ఆ సభకి హాజరయ్యాడు. సభని యమనిబంధనల ప్రకారం చర్చల్లో ఓడినవారు గెల్చిన వారికి సేవకుడుగా ఉండాలి. జనకమహారాజు మంత్రి అయిన వందితో కహోళుడు చర్చల్లో పాల్గొనడమూ, ఓడిపోవడమూ జరిగింది. నియమానుసారంగా కహోళుడు వందికి సేవకునిగా అయి, పరిచర్యలు చేస్తూ విదేహలోనే ఉండిపోయాడు.

ఇదిలా ఉండగా కహోళుని ఇంటి దగ్గర అష్టావక్రుని తోటిపిల్లలు అతని శరీర వంకరలని వేలెత్తి చూపిస్తూ గేలిచేయటమే కాకుండా వీళ్ల నాన్న ఎక్కడో ఊడిగం చేస్తున్నాడురా అని కూడా ఆక్షేపిస్తూ కొడుతూ ఉండేవారు. ఇది భరించలేని అష్టావక్రుడు తల్లి దగ్గరకు వెళ్ళి విషయమేమి టని అడిగి తెలుసు కున్నాడు. వెంటనే విదేహ ప్రయాణమై వెళ్లి జనకమహా రాజుగారిని దర్శించుకున్నాడు. రాజుగారిని చూసి, మహాప్రభూ, మీ సభలోని పండితవర్యులతో వేదాంత, తర్కశాస్త్రాల్లో చర్చలకి నాకు అవకాశమిప్పించవలసిందని ప్రార్థించాడు. జనకమహారాజు అతని ప్రార్థన మన్నించి సభనియమాలను తెలియజెప్పి, చర్చలకు ఏర్పాటు చేసేడు. ఆ చర్చల్లో వంది పండితుని అష్టావక్రుడు జయించాడు. నియమానుసారంగా వంది పండితుని అష్టావక్రునికి సేవకుడు అని సభ నిర్ణయించింది. అప్పుడు అష్టావక్రుడు, సభాసదులారా! జయాపజయ ములు దైవనిర్ణయము. వయస్సులోనూ, అపార పాండిత్యంలోనూ వృద్ధులైన వంది పండితవర్యుని నాకు సేవకుడవ్వడం భావ్యమూ కాదు. నా అభిమతమూ కాదు. మీరు దయతలచి, నాప్రార్థనను మన్నించండి. వంది పండితుని వద్ద సేవకునిగా ఉన్న కహోళుడు నా తండ్రి. ఆయనని దాస్యం నుండి విముక్తుణ్ణి చేయండి అని కోరేడు. అష్టావక్రుని పాండిత్యానికి, వినయ విధేయతలకు ముగ్ధుడైన మహారాజు, మంత్రివంది, సభాసదులు, పండితోత్తములు, అష్టావక్రున్ని అభినందించి అతని కోరిక ప్రకారమూ కహోళుని దాస్యము నుంచి విడుదల చేసేరు. అష్టావక్రునికి, కహోళునికి అనేక కానుకలతో తిరిగి వారి ఇంటికి పంపించేరు. సుజాత, తండ్రిని వెంటబెట్టుకు వచ్చిన కుమారుని చూసి, పట్టలేని ఆనందంతో అష్టావక్రుని అక్కున చేర్చుకుంది. వేదంలోనూ, తర్కంలోనూ తనను మించి ఆకాశమంత ఎత్తు ఎదిగిన పుత్రుని చూసి, ఇటువంటి వానినా నేను శపించినది అని పశ్చాత్తాపపడి, నాయనా! నా దాస్య విముక్తి చేసి పితృరుణం తీర్చుకున్నావు. నీవంటి పుత్రుని కన్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది. నా తొందర పాటుతనంతో నీకు ఇచ్చిన శాపాన్నుంచి నిన్ను ఇప్పుడే విముక్తుణ్ణి చేస్తున్నాను, అని కుమారునికి శాపవిముక్తి కలిగించేందుకు కహోళుడు. అష్టావక్రుడు, జనక మహారాజుకి చేసిన తత్వబోధయే అష్టావక్రగీతగా ప్రసిద్ధి చెందింది. విన్నారుగా అష్టావక్రుని కథ. తండ్రి శపించినందువల్ల అష్టవంకర్లతో జన్మించినా తోటిపిల్లలు అవమానిస్తున్నా, వారితోపాటు శ్రద్ధగా చదువుకొని, వారందర్నీ మించినవాడయ్యాడు. ఇన్ని బాధలకి కారణమైన తండ్రిమీద కొంచెం కూడా కోపంగానీ, ద్వేషంగానీ, కలుగలేదా పిల్లవానికి. తండ్రి దాస్యం గురించి తెల్సుకుని ఆయనకి విముక్తి కలిగించి, అందరి ప్రశంసలనీ అందుకున్నాడు. ఆయనలాగే తల్లిదండ్రుల్ని వారి వృద్ధాప్యంలో ఆత్మీయంగానూ, అభిమానంగానూ చూసుకోవాలి. అందుకే మన వాళ్ళు మాతృదేవోభవ. పితృదేవోభవ అన్నారు.

- ఉలాపు బాలకేశవులు


పిసిబడి సమస్య సంతానలేమికి కారణం!

ఆడవాళ్లలో, అదీ ఇవాల్టి రోజుల్లో, హార్మోన్ల అసమతుల్యత అనే సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఇందువల్ల ముఖ్యంగా ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల అసమతుల్యతవల్ల అండాశయంలో నీటితిత్తులు ఏర్పడుతున్నాయి. దీనినే పిసిఒడి లేదా పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్ అంటారు. ఇది ఒక్కొక్కసారి జన్యువులలో ఏదైనా తేడా వచ్చినప్పుడు కూడా రావచ్చు లేదా ఏదైనా మానసిక ఒత్తిడి లేదా ఆందోళనలవలన హార్మోన్ల మీద దానిప్రభావం చూపి పిసిఒడి సమస్య తలెత్తవచ్చు.

కారణాలు: వారసత్వంగా వస్తున్న జన్యుపరమైన విభేదాలు, మానసికంగా ఉండే ఒత్తిడి, ఆందోళనలు, ఇటువంటివన్నీ చిన్న హార్మోన్ల అసమతుల్యతతో మొదలై నెలసరులు సక్రమంగా రాక, భవిష్యత్తులో ఇటువంటి నీటితిత్తులు ఏర్పడి సంతానలేమి సమస్య రావచ్చు. అంతేకాకుండా సంతానం కలిగిన, పుట్టబోయే పిల్లలలో జన్యుపరంగా వచ్చే వ్యాధులు కూడా రావచ్చు.

లక్షణాలు

నెలసరుల సమస్యలు: నెలసరులు అనేవి మొదటగా ప్రతినెలా వచ్చేవి కాస్తఆలస్యంగా రావడం అంటే 26-30 రోజులు మధ్యలో రావలసినవి 33-40 రోజులకు రావటం ఆ తర్వాత నెల విడిచి నెలరావటం ఉంటుంది. ఒకవేళ నెలసరి వచ్చినా రక్తస్రావం చాలా తక్కువగా ఉంటుంది. కానీ నొప్పి



తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

సంతానలేమి: ఈ పిసిఒడి సమస్యవల్ల అండం విడుదల అనేది సరిగ్గా ఉండదు. ఇంకా అండం విడుదల కాకుండా కూడా నెలసరులు వస్తాయి. దీనిని 'ఎన్‌ఒవ్యులేటరీ సైకిల్స్'అంటారు. అండం విడుదలవకపోతే సంతానం కలగదు.

మగవాళ్లలో ఉండే ఎండ్రోజన్ హార్మోన్లు: మగవాళ్లలో ఉండే ఎండ్రోజన్ హార్మోన్లు ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి అయ్యి మొటిమలు, అవాంఛిత రోమాలు, నెలసరులు తరచుగా వస్తూండటం జరుగుతుంది.

బరువు అతిగా పెరగటం: దీనివలన కొలెస్ట్రాల్ స్థాయిలు శరీరంలో పెరిగి మధుమేహం లేదా చక్కెరవ్యాధి వస్తుంది. ఒక్కొక్కసారి ఈ పిసిఒడి సమస్యకు సరైనరీతిలో చికిత్స తీసుకోకపోతే, హైపోథైరాయిడిజమ్ సమస్యకు కూడా దారితీస్తుంది.

పాజిటివ్ హోమియోపతిలో పిసిఒడి సమస్యకు సరైన పరిష్కారం ఉంది. ఈ సమస్య అనేది ఎక్కడ నుంచి ప్రారంభమైందో.. అంటే మూలకారణాన్ని ఎనలైజ్ చేసుకుని, నీటితిత్తులసైజ్‌నిబట్టి చికిత్సను ప్రారంభించి, 'జెనిటిక్ కాన్‌స్టిట్యూషనల్ సిమిలిమమ్' అనే పద్ధతిద్వారా మందులు ఇస్తారు. దీనివలన మొదటగా నెలసరులు సక్రమంగా వచ్చి అండం విడుదల మొదలై సంతానం కలుగుతుంది. ❐

వార్తాఫలం

మేషం: ఆదాయం, శుభకార్య ప్రాప్తి, ధనప్రాప్తికి అవకాశం. మీ వైఖరిలో మార్పులు ఏర్పడతాయి. అనాలోచితంగా వ్యవహరిస్తారు. వృత్తి, ఉద్యోగాలపరంగా అధికంగా శ్రమిస్తారు. వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది.

వృషభం: వ్యతిరేకతలకు అవకాశం. గౌరవ భంగం, సుఖం. కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన అంశాలు సానుకూలపడతాయి. ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. దైవచింతన కలిగి ఉంటారు.

మిథునం: సాహసయాత్రలు చేస్తారు. సౌఖ్యములు, మనోధైర్యంతో వుంటారు. అనుకూలమైన ఉత్తర్వులు చేతి కందుతాయి. సమిష్టి నిర్ణయాలు లాభించవు. దీర్ఘాలోచనలు మానసిక ఒత్తిడికి కారణం అవుతాయి.

కర్కాటకం: పుస్తక పఠనం సాగిస్తారు. నిష్కారణంగా నిందారోపణలకు గురిచేస్తున్న వారిని గుర్తిస్తారు. ఉపకరించే అవకాశాలు లభిస్తాయి. చిన్నపాటి వస్తువులను కొనుగోలు చేస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

సింహం: వ్యసనాలచే ధనవ్యయం, వ్యాపారంలో లాభాలను పొందుతారు. ఉపయుక్తమని భావించిన ప్రతి అంశం పట్ల శ్రద్ధను కనబరుస్తారు. స్వార్థ రాజకీయాలకు దూరంగా ఉంటారు. విశ్రాంతంగా శ్రమిస్తారు.

కన్య: ఉద్యోగంలో సౌఖ్యం, వృత్తియందు విజయాన్ని పొందుతారు. ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంది. మీ కృషి చాలావరకు ఫలిస్తుంది. ఆర్థికపరమైన అంశాలు అనుకూలంగా పరిణమిస్తాయి.

తుల: కార్యసాధన, సామాన్య ధనలాభాలను పొందుతారు. పెద్దల సలహాలను తు.చ. తప్పకుండా పాటిస్తారు. పొదుపుపైన దృష్టిని సారిస్తారు. ఉపకరించే సమాచారాన్ని తెలుసుకుంటారు. ప్రకటనలు లాభిస్తాయి.

వృశ్చికం: సంఘ గౌరవం, వృత్తియందు ధనలాభాలను పొందుతారు. ఓర్పు, నేర్పులతో వ్యవహరిస్తారు. రాజకీయరంగంలోని వారి తోటి పరిచయాలు ఏర్పడతాయి. క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

ధనుస్సు: గుమస్తాలతో వైరంకు అవకాశం. జాయింటు వ్యవహారాలు లౌక్యంగా వ్యవహరిస్తారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాలపరంగా అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి.

మకరం: సుఖం, వృద్ధుల దర్శనం, దూరప్రాంత గమనం. ఉచిత సలహాలకు దూరంగా ఉంటారు. దూర ప్రాంత ప్రయాణాలకుగాను తేదీలను ఖరారు చేసుకుంటారు. ఆదాయవ్యయాలు సరిసమానంగా ఉంటాయి.

కుంభం: వ్యాపారంలో లాభాలను పొందుతారు. గృహప్రవేశయోగ్యం. వ్యవహారాలు సానుకూలపడతాయి. కుటుంబ వ్యవహారాలు చక్కపరచుకునేందుకు ఆసక్తి చూపుతారు. ఆర్థికస్థితి బాగుంటుంది.

మీనం: స్థల మార్పులుండవచ్చు. రాజకీయ ప్రతిభలకు అవకాశం. దైనందిన కార్యక్రమాలలో మార్పులను చేస్తారు. చిరుపరిచయాలను కూడా బలపరచుకోగలుగుతారు. వేదాంత ధోరణి అవలంభిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



కూతురిపై క్లారిటీ



ఇంతకీ శ్రీదేవి అన్నింటి గురించి చెబుతోంది కానీ,, అసలు తన కూతురు ఝాన్వి కపూర్ గురించి వస్తున్న రూమర్లపై స్పందించటం లేదు ఏంటి? ఈ మధ్య ఈవిడ అలాంటి వాటిపై స్పందించటానికి యాప్ ఒకటి పెడుతోంది అంటున్నారు.. కానీ శ్రీదేవి మాత్రం అంతకంటే ముందే ఒక రూమర్‌పై స్పందించింది.. ఈమె పెద్దకూతురు సినిమాల్లో మెగా బ్రేక్ కోసం ఏకంగా రణబీర్‌కపూర్ వెంట పడుతోందని ఒక రూమర్ విన్పిస్తోంది..అ ందులో ఎంత మాత్రం నిజముంది? దీనిపై శ్రీదేవి స్పందన ఇలా ఉంది.' ఈ మధ్య నా పెద్దకూతురుపై రూమర్లు తీవ్రస్థాయికి చేరాయి.. నా అమ్మాయిలు ఇద్దరికీ నేను ముందే చెప్పాను.. స్టార్ కిడ్స్ అన్నాక ఇలాగే ఉంటుంది.. మీకు నచ్చినా నచ్చకపోయినా అర్థంచేసుకుని ముందుక వెళ్లాలని,, ఒకసారి మాత్రం నాకు బాధ అన్పించింది.. ఒక పార్టీలో నా పెద్దకూతురు ఝాన్వీ హీరో రణబీర్ వెంట పడుతోంది అని రాశారు.. అందులో ఒక్కశాతం కూడ నిజం లేదు.. అక్క డ జరిగింది వేరు వాళ్లు రాసింది వేరు.. అపుడు మా అమ్మాయితో చెప్పాను ఇలాంటి అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి.. అది కూడ ఒకందుకు మంచిదే ఎందుకంటే.. మంచే కాదు చెడు కూడ ఉంటుంది.. అని తెలుస్తోంది.. కదా' అంటోంది



అల్లు లిటిల్ ఫ్యామిలీ

అల్లు లిటిల్‌ఫ్యామిలీ అంటే మాత్రం ఇపుడు అందరూ అల్లు అర్జున్ గురించే చెప్పుకుంటూ ఉంటారు.. ఇద్దరు పిల్లలకు తండ్రి అవ్వగా, వారు కూడ అప్పుడే ఫాస్టుగా ఎదిగిపోతున్నారు. 2011 స్నేహారెడ్డిని పెళ్లిచేసుకున్న స్టయిలిష్‌స్టార్ అల్లు అర్జున్ 2014లో అల్లు అయా న్‌కు తండ్రయ్యారు.. అలాగే ఈ దంప తులకు 2016లో కూతురు అర్హా కూడ పుట్టింది.. పిల్లలకు కూడ అ.అ అనే ఇనీషియల్స్ వచ్చేలా పేర్లుపెట్టారు ఇపుడు ఆ పిల్లలతో కలసి భార్యభర్తలిద్దరూ టైమ్ స్పెండ్ చేస్తూ..ఆ మధురక్షణాలను ఫొటోలోల బందిస్తున్నారు.. చిన్నారులిద్దరూ భలే క్యూట్‌గా ఉన్నారు. ఈ లిటిల్ కుటుంబంతో టైమ్ గడుపుతూ ..మరోవైపు తన కొత్త సినిమా 'నా పేరు సూర్య' కోసం కసరత్తు చేస్తున్నారు అల్లు అర్జున్. ఇక ఆయన భార్య స్నేహారెడ్డి 'పీక్ ఎ బూ' అటూ ఒక ఫొటో స్టూడియో స్థాపించి ఆ బిజినెస్‌లో బిజీగా ఉన్నారు.

మెగా బ్రేక్ కోసం వెయిటింగ్

తెలుగు సినిమా స్టార్ హీరోయిన్ కావాలి అంటే ఖచ్చితంగా స్టార్‌హీరోలతో నటించితే మినహా అవ్వరు. చిన్న సినిమాలు చేసి స్టార్ అయినవారు ఉన్నారు కానీ ఒకసారి పెద్దస్టార్‌తో నటించాక తర్వాత మళ్లీ చిన్న హీరోతోనటించే పరిస్థితులు తక్కువనే చెప్పాలి.. ఇపుడు తెలుగులో స్టార్ హీరోయిన్లు ఎవరు కాబోతున్నారు. అనే విషయంలో మాత్రం అందరూ ఆసక్తి చూపిస్తున్నారు.. ముఖ్యంగా ఎక్కువమంది హీరోలు ఉన్న మెగా క్యాంపులో పాగా వేస్తే బెటర్ అనే ఫీలింగ్ చాలా మందికి ఉంటుంది. చరణ్ అండ్ బన్నీవంటి స్టార్లతో చేస్తే ఇక పెద్ద హీరోయ్ అయిపోయినట్టే అని చాలా మంది ప్రూవ్ చేశారు కూడ. ఇపుడు స్టార్ హీరోయిన్‌గా మారిన రకుల్‌ప్రీత్‌సింగ్ మాత్రమే చిన్న హీరోల హీరోయిన్‌గా నటించి ఆ తర్వాత రామ్ చరణ్‌తో, అల్లు అర్జున్‌తో నటించి స్టార్ హీరోయిన్ లిస్టులోకి వచ్చేసింది.. రెజీనా తన కెరీర్ మొదటిలో మెగా హారీఓలు అయిన సాయిధరమ్‌తేజ్‌తో , అల్లు శిరీష్‌తో సినిమా చేసింది.. కానీ మిగతా మెగా క్యాంపస్ హీరోలు రామ్‌చరణ్, అల్లు అర్జున్ సినిమా చేసే అవకాశం రాలేదు.. అయితే ఇపుడు అదే దారిలో వస్తున్న లావణ్యత్రిపాఠి కూడ ఆ అవకాశం వస్తుందా లేక రెజీనా లాగా అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉండిపోతుందో అంటున్నారు.. లావణ్యత్రిపాఠి ఇపుడు సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న వివి వినాయక్ సినిమాలో హీరోయిన్‌గా చేస్తోంది.. దీనికన్నాముందు అల్లు శిరీష్‌తో ఒక సినిమాలో నటించింది.. అంతేకాకుండా మెగా హీరో వరుణ్‌తేజ్‌తో కూడ మిస్టర్‌లో నటించింది.. ఇపుడు ఆ అనుభవాన్ని అర్హతతో మెగా హీరోలల్లో టాప్ హీరోలైన రామ్‌చరణ్, అల్లు అర్జున్ సినిమాలో ఛాన్స్‌కోసం ఎదురుచూస్తోందట..కాగా లావణ్య చేతిలో మరో రెండు ఆసక్తికరమైన ప్రాజెక్టులు కూడ ఉన్నాయి.. నాగచైతన్య హీరోగా వస్తున్న యుద్ధం శరణ్ సినిమాలో హీరోయిన్‌గా చేసింది.. అలాగే రామ్ హీరోగా నటిస్తున్న ఉన్నది ఒక్కటే జిందగీలో కూడ హీరోయిన్‌గా నటిస్తోంది.

రాజు మంత్రి అదిరిపోయారు



చాలా రోజుల తర్వాత రాజమౌళి మరోసారి రివ్యూ రైటర్ అవతారం ఎత్తేశారు.. ఈ మధ్యన బాహుబలి 2 సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న రాజమౌళి ఇపుడు 'నేనే రాజు నేనే మంత్రి ' సినిమా చూశారట.. ఇంతకీ ఆ సినిమా ఎలా అన్పించింది? ఈ విషయంలో మాత్రం తన భళ్లాల దేవుడు తనకు ఎక్కువగా నచ్చేశాడనే చెబతున్నారు రాజమౌళి.. ఆయన ఏమన్నారో చూద్దాం. ' తేజ గారు 'నేనే రాజు నేనేమంత్రి' సినిమాను చాలా అద్భుతంగా హ్యాండిల్ చేశారు.. ప్రతి ఒక్కరూ బాగా నటించారు.. భళ్లాదేవుడుని చూసి గర్వపడు తున్నా.. కాజల్ బాగుంది.. క్యాథరిన్ కూడ బాగుంది.. నవదీప్ కూడ చక్కగా చేశాడు.. సినిమా ఓపెనింగ్స్ సీక్వెన్సు.. క్లైమాక్స్ ట్విస్టు అదిరిపోయాయి.. చాలా రోజుల తర్వాత ఒక అద్భుతమైన సినిమా వచ్చింది.. అంటూ తన రివ్యూ ఇచ్చేశారు..

స్పైడర్‌తోపాటే!



యంగ్‌హీరో సందీప్ కిషన్‌ప్రస్తుతం సుమారు మూడు వరకు కొత్త సినిమాలు చేస్తున్న సంగీతి తెలిసిందే.. వీటిలో మహేష్ బాబు సోదరి మంజుల తొలిసారి.. మెగాఫోన్ పడుతూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం కూడ ఒకటి , మేనెలలో ప్రారంభమైన ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది..ఈ సినిమా ట్రైలర్ ను సెప్టెంబర్ 27న రిలీజ్ కానున్న మహేష్‌బాబు స్పైడర్ తో పాటే థియేటర్లలో ప్రదర్శిస్తారని టాక్. ఆనంది ఇందిరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జెమినీ కిరణ్ ,మంజుల సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రంలో త్రిదా చౌదరి, అమైరా దస్తూర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



వాటి కోసం రాను

ఏ క్షణాన సినిమా ఒప్పుకుందో కానీ, ఆ సినిమా రిలీజ్ అయినప్పటి నుంచి సాయిపల్లవి గురించి మాట్లాడని వారు లేదు.. ఆసినిమా సక్సెస్‌లో కీ రోల్ పోషించి., హిట్ కోసం వెయిట్ చేస్తున్న దర్శకుడికి హీరోకి మంచి విజయాన్ని ఇచ్చిందనే చెప్పాలి.. తన నటనతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసిన ఈ బ్యూటీ రోజురోజుకీ తన మాటలతో జనాలను ఇంకా ఆకర్షిస్తో ంది. రీసెంట్‌గా ఈ అమ్మడు చెప్పిన కొన్ని మాటల గురించి తెలుసుకుంటే ఎంతటివారైన ఫిదా అవ్వాల్సిందే.. ఎందుకంటే.. ఈ అమ్మడికి ఫిదా హిట్ తర్వాత ఆఫర్లు బాగానే వస్తున్నాయట.. కానీ కథలో తనకు ప్రాధాన్యత ఉంటేనే ఓకే చేస్తుందట.. అంతేకాకుండా కొన్ని షాపింగ్ మాల్స్ ఓపెనింగ్స్ కో మొబైల్ షాప్స్ ఓపెనింగ్స్‌కి రమ్మని కోరుతున్నారట.. సాయిపల్లవి వస్తే కొంచెం డబ్బును గట్టిగానే ఇస్తామని కూడ రిక్వెస్ట్ చేస్తున్నారట.. కానీ ఈ ఫిదా బొమ్మకి అలాంటివి అస్సలు ఇష్టం ఉండదని చెబుతోంది.. డబ్బుకోసం అలాంటి పనులు అస్సలు చేయదట.. కానీ మంచి కార్యక్రమాలకు మాత్రం ఒక్క రూపాయి కూడ తీసుకోకుండా హ్యాపీగా వస్తానని చెప్పి తన మంచితనాన్ని చాటుకుటంది.. హాస్పిటల్ చారిటీ ట్రస్టు, వెల్ఫేర్ ఈవెంట్స్ వంటి కార్యక్రమాల్లో పాల్గొనటానికి మాత్రం అభ్యంతరాలు లేకుండా వస్తానని చెప్పి అందరి దృష్టిని ఆకర్షించింది సాయి పల్లవి.



భారీగా విడుదలకు రెడీ



సరోజ, యాక్షన్ త్రిడి అనామిక లాంటి చిత్రాలతో తెలుగుప్రేక్షకులను ఆకట్టుకున్న కథానాయకుడు వైభవ్, ఈ హీరో తెలుగు, తమిళంలో సినిమాలు చేస్తున్నారు.. ముఖ్యంగా ఆయన నటించిన ప్రతి తమిళ చిత్రం తెలుగులో అనువాదం అవుతూ ఉంటుంది.. ఈ క్రమంలో వైభవ్ నటించిన మేయాధమాన్ టాలీవుడ్‌లోకి రాబోతోంది.. ప్రియా భవానీ శంకర్‌ఈచిత్రంతో నాయకగా పరిచయమవుతోంది.. దర్శకుడు రత్నకుమార్ రొమాంటిక్ కామెడీ కథతో మేయాధమాన్ చిత్రాన్ని తెరకెక్కించారు.. ఈసినిమాను పిజ్జా, జిగర్తాండ లాంటి సినిమాలు రూపొందించిన దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ నిర్మించారు.. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ పతాకంపై కార్తీక్ సుబ్బరాజ్ ఈచిత్రాన్ని నిర్మిం చారు.. వచ్చేనెలలో మేయాధమాన్ విడుదలకు సిద్ధమవుతోది.. ఈచిత్రాన్ని తెలుగు తెరపైకి గ్రాండ్‌గా తీసుకొచ్చేందుకు నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు.. నిర్మాత మాట్లాడుతూ, స్టోన్ బెంచ్ సంస్థనుమూడేళ్ల క్రితం ప్రారంభించామని, మా సంస్థ ద్వారా ఎన్నో లఘుచిత్రాలు విడుదల చేశామన్నారు.. కోలీవుడ్ నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారంతో చిత్ర రంగంలోకి అడుగుపెట్టా మన్నారు.. మంచి కథల కోసంచూస్తున్నపుడు రత్నకుమార్ మేయాధమాన్ కథ చెప్పారని, కథలో ఉన్న హాస్యం, రొమాంటిక్ ఆకట్టుకున్నాయని, ఉత్తర మద్రాసు ప్రాంతంలో నివసించే ఓ జంట మధ్య జరిగే కథ ఇది అన్నారు. .యువతరాన్ని బాగా ఆకట్టుకుటుందని, వైభవ్, ప్రియా భవానీశంకర్ పాత్రలు నేటి యువత ఆలోచనలను ప్రతిబింబిస్తాయని అన్నారు. వచ్చే నెలలో తమిళనాట సినిమాను విడుదల చేస్తామని, తెలుగులోనూపంపిణీదారుల కోసం ఎదురుచూస్తున్నామన్నారు.

మనసైనోడు.. గీతాలు

మనోజ్ నందం, ప్రియసింగ్ హీరోహీరోయిన్లుగా హెచ్ పిక్చర్స్ పతాకంపై హసీబుద్దీన్ నిర్మాతగా సత్యవరపు వెంకటేశ్వరరావు దర్శకత్వంలో మనసైనోడు చిత్రం రూపొందింది. ఈచిత్రం ఆడియో వేడుక హైదరాబాద్‌ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగింది. చిత్రం ట్రైలర్‌ను సురేష్ కొండేటి , ఆడియో బిగ్ సిడిని గోపీనాథ్‌రెడ్డి విడుదలచ ఏశారు.. ఆడియో సిడిలను గోపీనాథ్‌రెడ్డి యూనిట్ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా సురేష్ గొప్పదని చూపిస్తున్నామను అని అన్నారు.. దర్శ:కుడు సత్యవరపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రొడ్యూసర్ తనకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారని, మనోజ్ నందన్, ప్రియసింగ్ జంట చూడముచ్చటగా ఉంటుంద న్నారు.. ఈచిత్రంలో 6 పాటలకు సుభాష్ ఆనంద్ చక్కని సంగీతం అందించారని అన్నారు.. జయ జయ జయహే భారతావని సద్గుణ సమపేత అంటూ మన దేశ గొప్పతనాన్ని ప్రతి భారతీయుడు గర్వంగా తల ఎత్తుకుని పాడుకునే విధంగా



కొండేటి మాట్లాడుతూ, ఈసినిమా డైరెక్టర్ చాలా బాగా చేశారు ప్రొడ్యూసర్‌కి మంచి లాభాలు రావాలని హీరోహీరోయిన్‌లకు మంచి అవకాశాలు రావాలని అన్నారు. గోపీనాథ్‌రెడ్డి మాట్లా డుతూ, డైరెక్టర్ విజయవాడ వచ్చి పిలవగానే ఇక్కడకు రావటం జరిగిందన్నారు.. ఈ సినిమా దేశభక్తి, లవ్ పై తీసినందుకు డైరెక్టర్‌ను అభినందిస్తున్నట్టు తెలిపారు.. ప్రొడ్యూసర్ హసీబుద్దీన్ మాట్లాడుతూ, నేను వేరే దేశాల్లో ఉన్నా నా దేశం కోసం ఏదో చేయాలని అన్పించేంది అందుకే ఈసినిమా ద్వారా నా దేశం చాలా ఒక గొప్ప దేశభక్తి గీతాన్ని స్వర్గీయ డాక్టర్ సి.నారాయణ రెడ్డిగారు రచించారు.. మగవాళ్ల జీవితాల్లోఆడవాళ్లు లేకపోతే ఎంత నష్టమో కాస్త చిలిపిగా ఒక పాటను భాస్కరభట్ల రచించారన్నారు.. ప్రేమ కథలో కుటుంబ కథని, జోడించి దేశానికి మంచి మెసేజ్ ఇచ్చేలా దేశభక్తిని యువకుల్లో నింపే విధంగా రూపుదిద్దుకున్నసినిమానే 'మనసైనోడు ' అని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ తదితరులు మాట్లాడారు.

ఆర్థికవృద్ధి 7.5% కష్టమే!

పార్లమెంటుకు ఆర్థికసర్వే-2 నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఆర్థికవృద్ధి ఈ ఆర్థికసంవత్సరంలో 6.75శాతంనుంచి 7.5శాతం మధ్యకు చేరడం కొంతమేర సంక్లిష్టమేనని కేంద్రం ప్రకటించింది. స్థూల దేశీయోత్పత్తి 2018 మార్చితోముగిసిన ఆర్థిక సంవత్సరానికి మధ్యంతర ఆర్థికసర్వేలో ఎక్కువ సమస్యలు,సవాళ్లు ఉన్నందున సాధించడం కష్టమేనని వెల్లడించింది. ఈ సర్వే నుంచి జిడిపి వృద్ధి, రూపాయి పటిష్టం కావడం, వ్యవసాయ రుణమాఫీ వంటివి ఆస్తిఅప్పుల పట్టీలను కొంత ఒత్తిడితెస్తాయని అంచనావేసింది. అలాగే విద్యుత్, టెలికమ్యూనికేన్స్, వ్యవసాయరంగపరంగా ఒత్తిళ్లు ఉంటాయని, జిఎస్‌టి అమలు తొలినాళ్లలో ఉన్న కష్టాలు కూడా జిడిపి వృద్ధికి ప్రతిబంధకం అవుతాయని అంచనా వేసారు. ద్రవ్యవిధానపరపతి సమీక్షలో వడ్డీరేట్లను సడలిస్తే కొంతమేరప్రభావం ఉంటుందని, కొంతమేర ధరల ఒత్తిళ్లు కూడా ఇందుకు దోహదంచేస్తాయని ఆర్థికసర్వే రెండోనివేదిక ఉటంకించింది. జనవరిలో ఆర్థికసర్వే దేశ స్థూలదేశీయోత్పత్తి 6.75శాతంనుంచి 7.5శాతంగా ఉంటుందని వెల్లడించింది. అయితే శుక్రవారం ప్రభుత్వం తన రెండో మధ్యంతర ఆర్థికసర్వేను పార్లమెంటుకు సమర్పించింది. ఈ ఏడాది ప్రారంభంనుంచి ఆర్థికవ్యవస్థలో ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలను ఈ నివేదికలోప్రస్తావించింది. ఆర్థికవ్యవస్థ దిగువప్రాంతంలో కొంత సమస్యలు ఎదురవుతాయని, ఎగువ ప్రాంతంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు కొంతమేలుచేస్తాయని భావించింది. భారతీయ రిజర్వుబ్యాంకు రానిబాకీల సమస్యలను పర్కిరించేందుకు అధికారాలను కట్టబెట్టడం,బ్యాంకులు, కార్పొరేట్‌లలో అత్యధికస్థాయిలో పేరుకుపోయిన మొండిబకాయిల పరిష్కారం వీటిలో కీలకంగా ప్రస్తావించింది. స్వల్ప కాలంలో మార్కెట్లకు కొంత బూస్ట్ఇచ్చిందని అంచనా.



అయితే కార్పొరేట్ ఆస్థి అప్పుల పట్టీలు రుణపరపతి, పెట్టుబడుల సమతుల్యంతో వృద్ధిచెందాల్సిన అవసరం ఉందని, బ్యాంకు ఆస్థి అప్పుల పట్టీలను కూడా సమన్వయం చేసుకుంటూ రుణపరపతిని పెంచా ల్సిన అవసరం ఉందని ఆర్థికసర్వే ఉటంకించింది. స్వల్పకాలంలో జిఎస్‌టి అమలు వల్ల కొన్ని సమస్యలున్నా ఆర్థిక వ్యవస్థకు కొత్త జవసత్వాలు అందిస్తుందని పేర్కొన్నారు. చెక్‌పోస్టుల ఎత్తివేత కారణంగా రవాణారంగంలోని సమస్యలు సులువుగా అధిగమించ వచ్చని సర్వేలో ప్రస్తావించారు. ఇక ద్రవ్యోల్బణం కూడా మధ్యకాలికంగా ఆర్‌బిఐ లక్ష్యం నాలుగు శాతంగా ఉంటుందని 2018 మార్చినాటికి లక్ష్యాలు సాధించాలని వెల్లడించారు. రిటైల్‌ద్రవ్యోల్బణం 1.54శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. గడచిన ఐదేళ్లలో ఇదే అత్యంత కన్షిస్థాయి అని తేలింది.

తక్కువస్థాయిలో నమోదయిన ద్రవ్యోల్బణం వల్లనే రిజర్వుబ్యాంకు గత వారంలో నిర్వహించిన సమీక్షలో 25బేసిస్ పాయింట్లను తగ్గించి ఆరుశాతానికి రెపోరేట్లను సవరించేందుకు దోహదంచేసింది. 2010 నవంబరునుంచి చూస్తే ఇదే అత్యంత తగ్గుదల అని రానున్నరోజుల్లో కూడా ఆర్‌బిఐ మరింతగా రెపోరేట్లను సవరిస్తుందని నిపుణులు చెపుతున్నారు.

కొచ్చిన్‌షిప్‌యార్డ్ ఐపిఒకు అనూహ్యస్పందన

ముంబయి,ఆగస్టు 11: కొచ్చిన షిప్‌యార్డు ఐపిఒకు వచ్చిన తర్వాత నేషనల్ స్టాక్ ఎక్ఛేంజిలో 22 శాతం ప్రీమియం ధరలకు విక్రయాలు జరిగాయి. ఇష్యూధర రూ.432గా ప్రకటించిన కొచ్చినషిప్‌యార్డ్ ఐపిఒకు అపూర్వస్పందన లభించింది. అర్హులైన సంస్థాగత కొనుగోలుదారులు ఇతర ఇన్వెస్టర్లు రిటైల్ ఇన్వెస్టర్లు, ఉద్యోగులకు సైతం షిప్‌యార్డు రూ.21 డిస్కౌంట్‌కు షేర్లను ఆఫరుచేసింది. అంటే వారికి ఇష్యూధరలో 411 రూపాయలకే విక్రయించింది. స్టాక్ ధరలు రూ.440 వద్ద జాబితా అయితే రెండుశాతం ఇష్యూ ధరకంటే ఎక్కువ అమ్ముడుపోయాయి. బిఎస్‌ఇలో ఈ స్టాక్ ఎగుసర్క్యూట్‌లోనే లాక్‌అయింది. 21శాతం ఇష్యూధరకంటే ఎక్కువ పలికింది. రూ.522గా రికార్డు అయింది. రూ.435 వద్ద బిఎస్‌ఇలోప్రారంభించిన ఈ షేర్లు ఒక్కసారిగా రూ.522కి పెరిగాయి. 12.7 మిలియన్ల వాటాలు చేతులు మారాయి. ఉదయం పదిగంటలకే రెండు ఎక్ఛేంజిల్లో భారీ కొనుగోళ్లు జరిగాయి. ఎస్‌ఎంసి గ్లోబల్ సెక్యూరిటీస్ అసోసియేట్ ఉపాధ్యక్షుడు సౌరభ్‌జైన్ మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రాతిపదికన ఈ స్టాక్‌లో పెట్టుబడులు పెట్టవచ్చని సూచించారు. జాబితా అయిన లాభాలతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపే అవకాశం ఉందనిఆయన అన్నారు. రిటైల్ ఇన్వెస్టర్లు జాబితా అయినప్పటి లాభాలతో సత్వరమే రిటర్నులు ఆశిస్తారు. 20శాతానికిపైబడిన స్టాక్‌వృద్ధితో ఇన్వెస్టర్లు లాభాలస్వీకరణకు మొగ్గుచూపే అవకాశం ఉంటుందని నిపుణుల అంచనా. కంపెనీ పూర్తి స్థితిగతులు పటిష్టంగా ఉండటంవల్ల దీర్ఘకాలిక ప్రాతిపదికన పెట్టుబడులు పెట్టవచ్చని స్టాక్ నిపుణులు సూచిస్తున్నారు. దేశంలో మరేఇతర పోర్టుల సంస్థకూడా కొచ్చిన్ షిప్‌యార్డ్ స్థాయిలో పటిష్టంగా లేదన్న



వాదనవస్తోంది. కొచ్చిన్ షిప్‌యార్డ్ ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి అనూహ్య స్పందన ఎదురయింది. 76.19 రెట్లు అధికంగా కొనుగోళ్లు జరిగాయి. సంస్థాగత అర్హులైన కొను గోలు దారులు 63.52 రెట్లు అధికంగా కొనుగోలుచేసారు. ఇక ఇతర ఇన్వెస్టర్లు 288.87రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్లు 8.51 రెట్లు కొనుగోళ్లు జరిపినట్లు అంచనా. ప్రభుత్వరంగంలోని కొచ్చిన్‌షిప్‌యార్డ్ ఐపిఒ ఇష్యూధర రూ.424-432లుగా ప్రకటించింది. ఐపిఒ ద్వారా రూ.1468కోట్లు సమీకరించాలని నిర్ణయిస్తే అంతకు రెట్టింపు స్థాయిలో బిడ్లు దాఖలయ్యాయి. ఇక సామర్థ్యం పరంగా కొచ్చిన్‌షిప్‌యార్డ్ దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థగా నిలిచింది. రక్షణరంగ, వాణిజ్య విభాగాలకు రెండింటి అవసరాలను కూడా తీరుస్తోంది. ప్రభుత్వ మేకిన్ ఇండియాఅజెండాను స్ఫూర్తిగాతీసుకునిదేశీయ రక్షణరంగాన్ని వృద్ధిచేసేలక్ష్యంతో ఉంది. భారత్‌లోని నదీజలాలరవాణాను మరింత వృద్ధి చేసేలక్ష్యంతో కేంద్రంఉంది. సంస్థ ఐపిఒ రిటైల్ రంగానికి మంచి ఫోకస్ఇచ్చింది. దేశీయ రక్షణరంగంలో మరింతవృద్ధికి ఊతమిస్తుందని ఐఐఎఫ్ఎల్‌వెల్త్‌మేనేజ్‌మెంట్ వెల్లడించింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జూబిలియంట్	682.10	6.4
టాటాగ్లోబల్	163.95	5.06
సన్‌టివి	708.10	4.15
~వాచ్‌డిఎల్	58.40	4.10
.డా. రెడ్డిస్	2011.35	3.20
అరబిందో	704.80	3.19
టిటికె ప్రెస్టిజ్	6290.00	2.44
భారత్‌ఫోర్జ్	1162.40	1.76
కోరమాండల్	407.00	0.71
లూపిన్	942.25	0.71
డిసిబిబ్యాంక్	174.10	0.72

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

మణప్పురం	85.85	8.03
హిందాల్కో	220.80	7.15
ఓరింటల్‌బ్యాంక్	117.90	7.09
బ్యాంక్ ఆఫ్ బరోడా	142.55	3.91
బెర్జర్‌పెయింట్స్	238.35	3.87
బోష్‌లిమిటెడ్	22730	3.72
ఐషర్‌మోటార్స్	29,744.95	1.48
టాటామోటార్స్	374.40	1.71
ఐడిఎఫ్‌సి బ్యాంక్	53.25	1.84
?మామి లిమిటెడ్	1070.00	1.80
హీరోమోటోకార్ప్	3820.65	1.70

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (12 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	338	Hyderabad
(రిటైల్ ధర రూ.4.00	(Retail Price Rs.4.00)	
విజయవాడ	346	Vijayawada
గోదావరి	346	Godavari
విశాఖపట్నం	351	Visakha
వరంగల్	340	Warangal
చిత్తూరు	375	Chittoor
చెన్నై	382	Chennai
ముంబయి	383	Mumbai
న్యూఢిల్లీ	347	New Delhi
కోల్‌కతా	377	Kolkata
బెంగళూరు	370	Bangalore
నమక్కల్	370	Namakkal

బులియన్ ధరలు

	8 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29430	29140
22 క్యారెట్లు (10గ్రా)99.5	27550	27260
వెండి .999 (కేజి)	41913	41081
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29400	29120
22 క్యారెట్లు (10గ్రా)99.5	27520	27240
వెండి .999 (కేజి)	41909	41075
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29440	29160
22 క్యారెట్లు	27560	27270
వెండి బార్ (కేజి)	41944	41094
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29470	29170
22 క్యారెట్లు (10గ్రా)	27590	27290
వెండి (కేజి)	41926	41091
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29440	29150
22 క్యారెట్లు (10గ్రా)99.5	27560	27270
వెండి .999 (కేజి)	41913	41081
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29440	29150
22 క్యారెట్లు	27560	27270
వెండి బార్ (కేజి)	41913	41081

ఎస్‌బిఐ నికరలాభం రూ.2006 కోట్లు

ముంబయి,ఆగస్టు 11: భారతీయ స్టేట్‌బ్యాంకు నికరలాభాలు 436శాతంపెరిగి రూ.2006 కోట్లకు పెరిగాయి. అనుబంధ బ్యాంకుల విలీనం తర్వాత ప్రకటించిన మొట్టమొదటి త్రైమాసికంలో బ్యాంకు నిరర్థక ఆస్తులను తగ్గించుకోవడంతో రానిబాకీలకేటాయింపులు గణనీయంగా తగ్గాయి. అందు వల్లనే బ్యాంకు లాభాల్లో పెరుగుదల కనిపించింది. ఎస్‌బిఐ మొత్తం నికరలాభం ఏప్రిల్‌జూన్‌త్రైమాసికంలో గత ఏడాది కేవలం రూ.374కోట్లు మాత్రమే నమోదయింది. తొలి త్రైమాసిక ఫలితాలు విలీనం జరిగిన తర్వాత



ఆడిట్ జరిగిన గణాంకాల ఆధారంగా ప్రకటిస్తున్నట్లు ఎస్‌బిఐప్రకటించింది. బ్యాంకుర్లో రూ.218చొప్పునట్రేడింగ్ జరిగాయి. 4.8శాతం దిగజారాయి. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం 3.51శాతం తగ్గి 18,246 కోట్లనుంచి 17,606 కోట్లకు చేరింది. అడ్వాన్సుల జారీద్వారా వచ్చిన వడ్డీ ఆదాయం కూడా 39,454కోట్లనుంచి రూ.36,142 కోట్లకు పడిపోయింది.8.40శాతం దిగజారింది. దీనివల్ల నిధుల వ్యయాధారిత రుణపరపతి రేట్‌పై తీవ్ర ప్రభావంచూసి బేస్‌రేట్‌ను తగ్గిస్తుందని నిపుణుల అంచనా. బ్యాంకు వడ్డీయేతర ఆదాయం 8.62శాతం క్షీణించి 8761 కోట్లనుంచి రూ.8006 కోట్లకు పడిపోయింది. బ్యాంకు కేటాయింపుల పరంగా రానిబాకీలు 26.3 శాతం తగ్గాయి. రూ.9869 కోట్లుగా ఉన్నట్లు ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.13,388 కోట్లు వరకూ ఉన్నట్లు అంచనా. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1,88,066 కోట్లుగా జూన్ చివరినాటికి పెరిగాయి. అంతకుముందు ఏడాది 1,37,662కోట్లనుంచి శరవేగంగా పెరిగాయి. కేటాయింపుల నిష్పత్తి కూడా 60.79శాతంగా ఉంది. అంతకుముందు 59.91శాతం నుంచి ఈ త్రైమాసికంలో మరికొంతపెరిగింది.

బిగ్‌సిలో 'నోకియా-5' ప్రి బుకింగ్స్

హైదరాబాద్, ఆగస్టు 11: నోకియా ఫోన్ల తయారీ సంస్థ హెచ్ఎండిగ్లోబల్ నోకియా-5 ప్రిబుకింగ్స్ కోసం బిగ్‌సి మొబైల్స్‌తో భాగస్వామ్యం చేసుకుంది. నోకియా-5 అనేది స్లీక్‌గా ఉండే కాంపాక్ట్ ఆండ్రాయిడ్‌స్మార్ట్‌ఫోన్ అని 5.2 అంగుళాల డిస్‌ప్లేగా ఉంటుందని, ప్రీమియం క్వాలిటీ డిజైన్‌తో ఆండ్రాయిడ్ 7.1.1ఆపరేటింగ్ వ్యవస్థతో వస్తున్నట్లు కంపెనీ గ్లోబల్ జిఎం టిఎస్ శ్రీధర్ వెల్లడించారు. దేశంలోని అన్ని ప్రముఖ రిటైల్‌స్టోర్లలో రూ.12,899లకు నోకియా-5 లభిస్తుందన్నారు. నాలుగురంగుల్లో ఉంటుందని మరికొన్ని వారాల్లో సిల్వర్, టెంపర్డ్ బ్లూ, కాపర్‌రంగుల్లో కూడా వస్తుందని శ్రీధర్ వెల్లడించారు. బిగ్‌సిమొబైల్స్ ఛైర్మన్ ఎం బాలుచౌదరి మాట్లాడుతూ హెచ్ఎండిగ్లోబల్‌తో భాగస్వామ్యం గర్వంగా ఉందన్నారు. నోకియా ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్లపై ఎంతో ఆసక్తి ఉందని, నోకియా-5ను కస్టమర్లు ఎంతో స్వాగతిస్తారని అన్నారు. ప్రీమియం డిజైన్, ప్యూర్ ఆండ్రాయిడ్ వాగ్దానంలతో దీనిపట్ల ఎంతో ఉత్సాహం నెలకొందన్నారు. 13ఎంపి ఫేస్ డిటెక్షన్ ఆటో ఫోకస్ కెమెరా ఉందని, డ్యూయల్‌టోన్‌ఫ్లాష్



అన్నిరకాల వెలుతురుకు తగినట్లు పనిచేస్తుందని శ్రీధర్ వెల్లడించారు. ముందుకెమేరా 8ఎంపి సామర్థ్యంతో ఉంటుంది.

వొడాఫోన్ కస్టమర్లు నోకియా5పై3నెలలపాటు 5జిబిడేటాను రూ.149కే పొందుతారు. కస్టమర్లు రూ.2500 తగ్గింపు ఓచర్లు కూడా పొందుతారని, మేక్‌మైట్రిప్ డాట్‌కామ్‌నుంచి పొందుతారన్నారు. రెండుసిమ్‌లతో ఆండ్రాయిడ్ నౌగట్‌తో, క్వాల్‌కామ్‌స్నాప్‌డ్రాగన్430 మొబైల్ ప్లాట్‌ఫామ్,3000 ఎంఎహెచ్ బ్యాటరీతో శక్తివంతమైన పనితీరు చూపుతుందని హెచ్ఎండి గ్లోబల్ జిఎం వెల్లడించారు.

బాండ్లజారీతో రూ.25వేల కోట్ల సమీకరణ

హెచ్‌పిసిఎల్ కొనుగోలుపై ఓఎన్‌జిసి ఫోకస్



న్యూఢిల్లీ,ఆగస్టు 11: ప్రభుత్వరంగంలోని చమురు సహజవాయు సంస్థ (ఓఎన్‌జిసి) డెట్‌మార్కెట్ నుంచి నిధులు సమీకరణకు కసరత్తులుచేస్తోంది. బాండ్‌ల జారీద్వారా నిధులు సమీకరించి హెచ్‌పిసిఎల్ కొనుగోలు ప్రక్రియకు వినియోగించుకునేందుకు నిర్ణయించింది. ప్రభుత్వరంగంలోని 5.2 బిలియన్ డాలర్ల హెచ్‌పిసిఎల్ వాటాల కొనుగోలుకు నాలుగు బిలియన్ డాలర్ల వరకూ రుణాలు తీసుకొచ్చింది. అలాగే మరో 4.5 బిలియన్ డాలర్ల విలువైన ప్రాజెక్టులున్నాయి. కంపెనీ నగదునిల్వలు రికార్డుల పరంగాచూస్తే 13వేల కోట్లవరకూ ఉన్నాయి అంటే 200 కోట్ల డాలర్లుగా అంచనా. ప్రస్తుతం మార్కెట్ సెంటిమెంట్ సానుకూలంగా ఉందని నిపుణులు చెపుతున్నారు. జ్యూరిచ్‌కేంద్రంగా ఉన్న రిషబ్ తివారి మాట్లాడుతూ వర్ధమాన మార్కెట్లలో భారత్ శరవేగంగా వృద్ధిచెందుతున్నట్లు తెలిపారు. స్విస్‌లైఫ్ అసెట్ మేనేజర్లు మాట్లాడుతూ ఓఎన్‌జిసికి పటిష్టమైన మూలాలున్నాయని, హెచ్‌పిసిఎల్ కొనుగోలు తర్వాత విభిన్నరంగాల చమురుశుద్ధికి సైతం వెళుతుందని అన్నారు. భారత్‌కార్పొరేట్ డెట్‌రంగంలో హెచ్‌పిసిఎల్‌కు 500 మిలియన్ డాలర్లవరకూ వివిధ సంస్థలు ఆఫర్‌చేశాయి.

అనిల్ అగర్వాల్ వేదాంత రీసోర్సెస్ పిఎల్‌సి గత వారంలోనే ఏడేళ్ల డాలర్ నోట్లను తన రెండో విడత వందకోట్ల డాలర్ల సేల్‌లో ముగించింది. నిధులసమీకరణ యత్నాలు ఓఎన్‌జిసి క్రెడిట్ పరిపుష్టిని నీరసింపచేస్తున్నట్లు నిపుణుల అంచనా. అంతర్జాతీయంగా ఇంధన ధరల్లో తగ్గుదలే ఇందుకుకీలకం. నగదునిల్వల రాక 400 బిలియన్ రూపాయలవరకూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఉంటుందని, ఏమాత్రం చాలదని అంచనా. అయితే కంపెనీ ఇప్పటివరకూ 1993 నుంచి కూడా ఎలాంటి రుణపరపతికి వెళ్లలేదు. కార్పొరేషన్‌గా బదిలీ అయిన తర్వాత కూడా ఎలాంటి రుణసమీకరణచేయలేదని అంచనా. సంస్థ విదేశీ పెట్టుబడుల యూనిట్ ఓఎన్‌జిసి విదేశ్ కూడా ఆయిల్ గ్యాస్ క్షేత్రాల కొనుగోలుకు మార్కెట్లనుంచే నిధులు సమీకరించేయత్నాలు చేసింది.మూడీస్ రేటింగ్స్ ఇన్వెస్టర్ సర్వీస్‌సంస్థ ఓఎన్‌జిసి డెట్‌కు బిఎ2 స్కోర్ ఇచ్చింది. ప్రభుత్వరంగంలో దేశంలోనే అత్యున్నతస్థాయి రేటింగ్ ఉన్న సంస్థగా నిలిచింది. పటిష్టమైన ఆర్థిక మూలాలే ఓఎన్‌జిసి బాండ్లజారీకి సన్నద్ధం చేస్తున్నదని చెపుతున్నారు.

దిగజారిన యూనియన్ బ్యాంక్ షేర్లు

ముంబయి,ఆగస్టు 11: ప్రభుత్వరంగంలోని యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు 7.7శాతం దిగజారి రూ.124గా ట్రేడింగ్ జరిగాయి. గడచినేడునెలల్లో ఇదే కనిష్టస్థాయిగా నమోదయింది. యూనియన్‌బ్యాంకు తొలిత్రైమాసిక నికరలాభం 30శాతం దిగ జారి 117 కోట్లకు చేరింది. మార్కెట్ నిపుణుల అంచనాలను సైతం అందుకోలేకోయింది.జూన్ నెలముగిసేనాటికి బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు మొత్తంరుణాల్లో 12.63శాతానికి చేరాయి.

ఐదోరోజూ నష్టాలే

నిరాశ మిగిల్చిన ఎస్‌బిఐ, ఉత్తరకొరియా ఉద్రిక్తతలు

ముంబయి,ఆగస్టు 11: దేశీయ మార్కెట్‌సూచీలు వరుసగా ఐదోరోజు కూడా నష్టాల్లోనేముగిసాయి. గడచిన ఏడాదిన్నరకాలంలో మార్కెట్లు అత్యంత అధ్వాన్నంగా పనితీరుచూపించిన వారంగా కూడా చెప్పుకోవచ్చు. భారతీయ స్టేట్‌బ్యాంకు ఆర్థికఫలితాలునిరాశకలిగించడం, ఉత్తరకొరియా ఉద్రిక్తతలతో మార్కెట్లు కొంతమేర సెంటిమెంట్ నీరసించిందని చెప్పాలి. యూరోప్‌తో సహా ఆసియా మార్కెట్లు అన్నీ కూడా అమ్మకాలతో కుదేలయ్యాయి. దేశీయంగా కూడా సెంటిమెంట్‌కు దెబ్బతగలడంతో మార్కెట్లు భారీగా పతనం చెందాయి. ట్రేడింగ్‌ముగిసేనాటికి సెన్సెక్స్ 318 పాయింట్లు పతనం అయి 31,213 వద్ద నిలిస్తే నిఫ్టీ సూచీ 109 పాయింట్లు క్షీణించి 9711వద్ద ముగిసింది. ఉత్తరకొరియా అమెరికామధ్య కమ్ముకుంటున్న యుద్ధమేఘాలతో ప్రపంచ వ్యాప్తంగా అమ్మకాలు జోరందుకున్నట్లు నిపుణులు చెప్పారు. కాగా ఇంట్రాడేలో సాంకేతిక నిపుణులు కీలకంగా భావించే 9700 స్థాయిని నిఫ్టీ కోల్పోవడం ప్రస్తావించదగ్గ అంశం. ఎన్ఎస్‌ఇలో అన్ని రంగాలు డీలాపడ్డాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో భారీగా అమ్మకాలు జరిగాయి. పిఎస్‌యు బ్యాంక్‌సూచీ ఐదుశాతం దిగజారింది. ఇదేబాటలో మెటల్ 3.4శాతం, ఆటో 14శాతంచొప్పున పతనం అయ్యాయి. నిఫ్టీ దిగ్గజాల్లో హిందాల్కో, వేదాంత, స్టేట్‌బ్యాంకు, బో,బ్యాంక్ ఆఫ బరోడా,



ఎంఅండ్ఎం, జీ, సన్‌ఫార్మా, ఓఎన్‌జిసి, రిల్ సంస్థలు 2.5 నుంచి 6.7శాతంమధ్య పతనం అయ్యాయి. అమ్మకాల తీవ్రత ఏస్థాయిలో ఉందో ఇట్టే అవగతం అవుతు న్నది. డాక్టర్ రెడ్డిస్, అరబిందో, గెయిల్, బిపిసిఎల్, ఎస్‌బ్యాంకు, ఇన్ఫోసిస్, యాక్సిస్, విప్రో, అల్ట్రాటెక్, 0.5నుంచి నాలుగుశాతం మధ్య బలపడ్డాయి. మార్కెట్ల బాటలో చిన్నర్లు డీలాపడ్డాయి. బిఎస్‌ఇలోట్రేడ్ అయిన మొత్తం ర్లలో 1549 నష్టపోతే 979 లాభపడ్డాయి. ఎఫ్ఐఐల అమ్మకాలుకూడా నగదువిభాగంలో ముందు రోజు రూ.841కోట్ల పెట్టుబడులను వెనక్కు తీసుకున్న విదేశీఇన్వెస్టర్లు గురువారం కూడా రూ.1171 కోట్లకుపైగా స్టాక్స్ విక్రయించారు. బుధ వారం రూ.553కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టిన దేశీయ ఫండ్స్‌సంస్థలు గురువారం రూ.872 కోట్ల విలువైన స్టాక్స్‌ను కొనుగోలుచేశారు.

ఉద్యోగం మారినా పిఎఫ్‌ఖాతా

ఆటోమేటిక్ బదిలీ!

న్యూఢిల్లీ, ఆగస్టు 11: పిఎఫ్ ఖాతాదారులకు వచ్చేనెలనుంచి మరో కొత్త శుభవార్తను కార్మిక శాఖ అందిస్తోంది. వచ్చేనెలనుంచి ఉద్యోగాలు మారినపుడు పిఎఫ్ ఖాతా ఆటోమేటిక్‌గా బదిలీ అవుతుందని ముఖ్య ప్రావిడెంట్‌ఫండ్ అధికారి విపిజాయ్ వెల్లడించారు. ఉద్యోగులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ఇపిఎఫ్ఒ మరిన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు.

ఉద్యోగాలు మారినపుడు ఎన్నో పిఎఫ్ ఖాతాలను మూసివేస్తున్నారని ఇకముందు అలాజరగకుండా కొత్తసంస్థపేరిట బదిలీచేసేలా చర్యలు చేపట్టామన్నారు. పిఎఫ్‌ఖాతా అనేది శాశ్వతమని, ఈ ఖాతాలకు ఇపుడు ఆధార్‌నెంబరును నమోదు చేశామని, పిఎఫ్ ఖాతాలను మూసివేయకుండా వారి సామాజిక భద్రతకోసం ఒకేఖాతాను కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని జాయ్ వెల్లడించారు. ఎవరైనా ఉద్యోగాల మారినపుడు వారినుంచి దరఖాస్తులు రాకుండానే మూడు రోజుల్లో వారిధనాన్ని బదిలీచేస్తామని జాయ్ వివరించారు. ఉద్యోగి ఎక్కడ పనిచేస్తున్నా ఆధార్ ఐడిని ధృవీకరిస్తే వెంటనే వారి ఖాతాను దరఖాస్తు లేకుండానే బదిలీచేస్తామన్నారు. ఇపిఎఫ్ఒ కవరేజి విస్తరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, పిఎఫ్ సొమ్మును ఇల్లు, పిల్లల విద్యలేదా ఆసుపత్రి అవసరాలకోసం మాత్రమే ఉపసంహరించుకోవాలని కోరారు.

జులైలో పెరిగిన ప్యాసింజర్

కార్ల అమ్మకాలు

ముంబయి,ఆగస్టు 11: దేశీయ ప్యాసింజర్ కార్ల విక్రయాలు 15.12శాతంవృద్ధినిసాధించి 2,98,997 యూనిట్లను ఈ ఏడాది జులై నెలలో విక్రయించినట్లు తేలింది. గత ఏడాది జులైనెలలో 2,59,720యూనిట్లు విక్రయించిన వివిధ ఆటోమొబైల్ సంస్థలు సంఘటిత విక్రయాలు కొంత ఊపందుకున్నాయి. దేశీయ మార్కెట్లలో కార్ల విక్రయాలు 8.52శాతంపెరిగి 1,92,773 యూనిట్లకు చేరాయి. గత ఏడాది జులైనెలలో 1,77,639యూనిట్లు విక్రయించిన సంస్థలు ఈ ఏడాది మరికొంత వృద్ధినినమోదుచేసినట్లు భారత ఆటోమొబైల్ ఉత్పత్తిదారులసంఘాల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. మోటార్ సైకిల్ విక్రయాలు కూడా 16.9శాతం పెరిగి 10,48,657యూనిట్లకు చేరాయి. గత ఏడాది జులైనెలలో 8,97,084యూనిట్లు విక్రయించాయి. మొత్తంటూవీలర్ విక్రయాలు జులైనెలలో 13.73శాతం పెరిగి 14,76,332 యూనిట్ల నుంచి 16,79,055 యూనిట్లను విక్రయించాయి. వాణిజ్యవాహనాల విక్రయాలు కూడా 13.78శాతం పెరిగి 59వేలకు పెరిగినట్లు సియామ్ వెల్లడించింది. వివిధ కేటగిరీల్లో వాహనాలు 13.3శాతం వ1ద్ధినిసాధించి 20,78,313 యూనిట్లుగా విక్రయించినట్లు తేలింది. గత ఏడాదిజులైనెలలో ఇవే మొత్తం కేటగిరీల్లో 18,34,302 వాహనాలను విక్రయించిన వివిధ సంస్థల్లో ఈఏడాది జులైనాటికి కొంత వృద్ధినినమోదుచేశాయి.

తొలగించండి లేదా ఇన్‌పుట్ క్రెడిట్ ఇవ్వండి!

ఆర్థిక శాఖకు ఎంఎస్ఎంఇ ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రిత్వశాఖ ఖాదీని జిఎస్‌టిపరిధినుంచి మినహాయించాలని ఆర్థికశాఖకు విజ్ఞప్తిచేసింది. జిఎస్‌టినుంచి మినహాయింపులు ఇవ్వాలని లేదా ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్ అయినా నిరంతరం ఇవ్వాలని ప్రభుత్వం ఖాదీ వస్త్రాలను ఓపక్క ప్రోత్సహిస్తుంటే పన్నులరూపంలో జిఎస్‌టి విధించడం అన్యాయమని ఎంఎస్ఎంఇ మంత్రిత్వశాఖ ఆర్థికశాఖకు లేఖరాసింది. ఇప్పటికిప్పుడు ఖాదీ నూలుకు మాత్రమే జిఎస్‌టినుంచి మినహాయింపు ఉంది. ఖాదీ ఉత్పత్తులు ఐదుశాతం జిఎస్‌టిపరిధిలోఉన్నాయి. మొత్తం ఖాదీ గ్రామీణ పరిశ్రమలరంగం స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి కూడా పన్నుల మినహాయింపు ప్రయోజనం పొందుతున్నదని సూక్ష్మచిన్నమధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ వివరించింది. ఎస్ఎస్ఐ రంగంకు ఇచ్చిన మినహాయింపులు ప్రస్తుతం రూ.150 లక్షలనుంచి 20 లక్షలకు తగ్గించారని, ఖాదీ సంస్థలు అత్యధికశాతం ఈ మినహాయింపులు పొందినసంస్థలు ఇపుడు జిఎస్‌టి పరిధిలో ఉంటున్నాయని ఎంఎస్ఎంఇ లేఖలో వివరించింది. జిఎస్‌టి పరిధిలో విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న తప్పనిసరి నిబంధనలు కూడా అమలవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది.



అంతేకాకుండా వివిధ ఖాదీ ఉత్పత్తులపై ఐదు శాతం పన్ను చెల్లించాల్సి వస్తోందని ఎంఎస్ఎంఇ మంత్రి గిరిరాజ్‌సింగ్ రాజ్యసభలో వివరించారు. గ్రామీణరంగపరిశ్రమలకు పన్ను నుంచి మినహాయింపు ఉందని జీరోశాం నుంచి 14.30శాతం వరకూ జిఎస్‌టి ముందు మినహాయింపు ఉందని, జిఎస్‌టి అమలు తర్వాత ఈ ఉత్పత్తులన్నీ ఇపుడు12-28శాతం పన్నుల చట్రంలో ఉన్నాయని కలవరం వ్యక్తంచేసారు. అందువల్ల చేనేతకు మరింత జవసత్వాలు అందించేందుకు ఐదుశాతం జిఎస్‌టిని అయినా రద్దుచేయాలని లేదా నిరంతరం ఇన్‌పుట్‌ట్యాక్స్ క్రెడిట్ అయినా విడుదలచేయాలని ఆర్థికశాఖకు విజ్ఞప్తిచేసారు.

వాట్సాప్‌లో యుపిఐ చెల్లింపులఫీచర్



ముంబయి,ఆగస్టు 11: వాట్సాప్‌కు భారత్‌లో ఉన్న ప్రాచుర్యం దృష్ట్యా సంస్థ కొత్తగా వాట్సాప్‌కు అదనపు ఫీచర్లు జోడిస్తోంది. రోజురోజుకు దేశంలోపెరుగుతున్న చెల్లింపుల వ్యాలెట్‌సేవలకు ధీటుగా వాట్సాప్ తాజాగా యుపిఐ చెల్లింపుల ఫీచర్‌ను జో డిస్తోంది. నెలకు 200 మిలియన్ క్రియాశీలక వినియోగదారులు ఉన్నారంటే వాట్సాప్ తారస్థాయిలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎప్పటికప్పుడు కొత్తకొత్త ఫీచర్లను జోడిస్తోంది. పెద్దనోట్ల రద్దు తర్వాత డిజిటల్ లావాదేవీలు ఊపందుకున్న నేపథ్యంలో ఈ ఏడాదిజూన్‌నాటికి కోటికిపైగా లావాదేవీలు జరుగుతాయని యుపిఐద్వారానే భారీసంఖ్యలో జరిగినట్లు జాతీయ చెల్లింపులసంస్థ ఎన్‌పిసిఐ వెల్లడించింది. వీటితోపేమెంట్స్ ఫీచర్‌పై వాట్సప్ కన్నేసింది. కొత్త బీటా వెర్షన్ 2.17.295లో వాట్సాప్ పేమెంట్స్ ఫీచర్‌ను తెచ్చినట్లు సమాచారం. వాట్సాప్‌ద్వారా త్వరలోనే డబ్బులు పంపించే అవకాశం వస్తోంది. యుపిఐ సౌకర్యం ద్వారా ఈ సౌలభ్యం త్వరలోనే అందుబాటులోనికి వస్తున్నది. ఇప్పటికే కొన్ని మొబైల్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లు వీఛాట్, హైక్‌మెసెంజర్లు యుపిఐ ఆధారిత చెల్లింపు సేవలు అందిస్తున్నాయి. ప్రస్తుతానికి ఆండ్రాయిడ్‌లో వాట్సాప్‌పేమెంట్స్ ప్రయోగాల దశలోనే ఉంది. ఈ ఫీచర్ వినియోగించుకోవాలంటే వాట్సాప్ పేమెంట్స్ అండ్ బ్యాంక్ టర్మ్స్ అండ్‌ప్రైవసీ పాలసీనిఅంగీకరించాల్సి ఉంటుంది. ఇప్పటికే వాట్సాప్ఎన్‌పిసిఐతో చర్చిస్తోంది. కొన్ని బ్యాంకులు కూడాయుపిఐద్వారా వాట్సాప్‌లో లావాదేవీలునిర్వహించేందుకు ఆసక్తిచూపిస్తున్నాయి. యుపిఐ ఆధారిత నగదు లావాదేవీలతో పాటు మరో ఐదుఫీచర్లు వాట్సాప్ తెస్తోంది. యూట్యూబ్ వీడియోలు నేరుగా వీక్షించే అవకాశం, మెసేజ్‌రీకాల్‌ఫీచర్, లైవ్‌లొకేషన్ షేరింగ్, నంబరు మారినపుడు ఒకేసారి లిస్ట్‌లోని కాంటాక్టులు అందరికీ తెలియజేసే ఫీచర్, ఎడిట్ సెంట్ మెసేజెస్ వంటి ఫీచర్లు అందించేందుకు కసరత్తులు చేస్తున్నది. ప్రస్తుతం ఇవన్నీ చివరి దశలో ఉన్నాయి.

ఇలా అయితే మీకు సీటు లేనట్లే

పార్లమెంటుకు సభ్యుల గైర్హాజరుపై ప్రధాని ఆగ్రహం
ఇక సమావేశాలకు రాని పార్టీ ఎంపీలపై చర్యలుంటాయని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : ఎన్నిసార్లు హెచ్చరించినా పార్లమెంటు సమావేశాలకు బిజెపి సభ్యులు గైరు హాజరు కావటం పట్ల ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం జరిగిన ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీకి చెందిన ఎంపిలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు ప్రధాని మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా. రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన అమిత్‌షాకు ఓ వైపు అభినందనలు తెలుపుతూనే ఇప్పటివరకు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన మీ వ్యవహారాలు ఇకనైనా కట్టిపెట్టాలని లేకుంటే 2019లో జరగనున్న ఎన్నికలలో సీటు గల్లంతేనని హెచ్చరించారాయన. పార్లమెంటుకు సభ్యులు గైరు హాజరవుతుండటం వల్ల పలు బిల్లుల ఆమోదానికి ఆటంకం ఏర్పడుతోందని ఆగ్రహం వ్యకం చేసారు. ఇటీవల బిజి సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లోనూ సభ్యులు తక్కువగా హాజరుకావటం ఆందోళనకర పరిణామమని, ఇందుకు ఎంపిలపై చర్యలు తీసుకోవాలని పార్టీ భావించినా, వెనక్కి తగ్గామనిచెప్పారు. ఇకపై ఇలాంటి పరిస్థితి రాకూడదని, రాజ్యసభకు



అమిత్‌షా వచ్చినందున అక్కడి వ్యవహారాలు ఆయన చూసుకుంటారని అన్నారు ప్రధాని మోడీ. పార్లమెంటు సమావేశాలలో సభ్యులు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని, అత్యవసరం అయితే సంబంధిత వివరాలు పార్టీకీ చెప్పాల్సిందేనని చెప్పారు. సభలో జరిగే ప్రతి చర్చలోనూ భాగస్వామ్యం కావటం ద్వారా ఉన్నత అవకాశాలు అందుకునేందుకు వీలు చిక్కుతుందని ఎంపిలనుద్దేశించి స్పష్టం చేసారు ప్రధాని మోడీ. ఈ సందర్భంగా పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా మాట్లాడుతూ ఎంపిలు ప్రజల చర్చలలో భాగస్వామ్యం కాకుంటే రానున్న ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వస్తుందని, వీరికి సీట్లు నిరాకరిస్తామని చెప్పారు.

యాజమాన్య పత్రాల అనువాదాలెక్కడ?

అయోధ్య కేసులో కేంద్రంపై సుప్రీం ఆగ్రహం
ఏడేళ్ల సమయం చాలలేదా? అని నిలదీత
6 భాషల్లో 533 దస్త్రాలు, 8 వేల పుటలు
10 వారాల్లో అనువదించి అందించాలని ఆదేశాలు
డిసెంబర్ 5 నుంచి నిరంతర విచారణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : రామజన్మ భూమిపై ఏర్పడిన భూయాజమాన్య హక్కుల వివాదానికి సంబంధించిన పిటీషన్లన్నింటినీ కలగలిసి డిశంబర్ 5 నుంచి వాదనలు వినాలని దేశ అత్యున్నత న్యాయస్థానం నిర్ణయించింది. శుక్రవారం రామజన్మభూమి వివాదంపై జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలో అశోక్‌భూషన్, ఎస్. అబ్దుల్ నజీర్‌లతో కూడిన ప్రత్యేక ధర్మాసనం రామజన్మ భూమి - బాబ్రీ మసీదుకు సంబంధించి రామ్ లాల్లా, ఉత్తర ప్రదేశ్‌లోని కేంద్ర సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖారా, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇలా పలువురు సదరు భూమికి చట్టరమైన వారసులుగా ప్రకటించుకుంటూ 13 అప్పీళ్లపై విచారణ జరిపింది. అయితే ఈ అప్పీళ్లలో టైటిల్ వివాదానికి సంబంధించిన పత్రాలు పలు భాషలలో ఉన్నందున వాటిని అనువదించి అందించాలని కక్షిదారుల్లో ఒకరైన మెహతా కోర్టుని కోరారు. దీనిపై స్పందించిన ధర్మాసనం భూ వివాదానికి సంబంధించిన అన్ని పత్రాలు అనువదించి అందించాలని ప్రభుత్వానికి 10వారాల గడువు ఇచ్చింది. వాస్తవానికి పత్రాల అనువాదానికి నాలుగువారాలు సమయం మాత్రమే అనరమైనప్పటికీ ఈ కేసులో అనేక శతాబ్దాల నాటి పత్రాలు, రికార్డులు ఉన్నాయని, చాలావరకు సంస్కృతం, అరబిక్, పర్షియన్, ఉర్దూ తదితర భాషలలో దాదాపు 8వేలకు పైగాపేజీలతో కూడిన



533 దస్త్రాలు ఉన్నందున 10 వారాల గడువు కేటాయించినట్లు ప్రకటించింది. మరోవైపు సీనియర్ న్యాయవాది అనూప్ చౌదరి, కపిల్ సిబాల్‌లతో పాటు సున్నీ వక్ఫ్‌బోర్డు తరపున వాదనలు వినిపించేందుకు వచ్చిన రాజీవ్ థావన్ అనువాద ప్రతిపాదనలు వ్యతిరేకించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం మీ వాదనలకు సంబంధించిన పత్రాలు మీరు అనువదించి ఇవ్వండి అని సూచించారు. 2010లో అలహాబాద్ తీర్పుకు వ్యతిరేకంగా దాఖలైన ఈ కేసుకు సంబంధించిన పత్రాలు నేటికీ ఎందుకుఅనువదించలేదని, ఇన్ని సంవత్సరాలు ఏం చేస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వంపై జస్టిస్ మిశ్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. గతంలోనూ అలహాబాద్ హైకోర్టులోనూ ఇదే పత్రాలు దాఖలు చేసిన విషయాన్ని గుర్తించాలని, తక్షణం అనువాదానికి దిగండి అని ఆదేశాలిచ్చింది.

స్వామి పిటీషన్‌తో కదలిక..

అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు సరికావంటూ దాఖలు చేసిన పిటీషన్లు 2010 నుంచి సుప్రీం కోర్టులో పెండింగ్ ఉండటాన్ని నిరసిస్తూ బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి తక్షణ విచారణలు కోరుతూ 2016 మార్చి 22న పిల్ దాఖలు చేసారు. హిందువులు ప్రధానంగా పూజించే రాముడు పుట్టిన చోట రామమందిరంలో ఆతన్ని పూజించుకునే ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోందని, ఏళ్లతరబడి పరిష్కారానికి నోచుకోని ఈ కేసులు పరిష్కరించి, రామాలయాన్ని పునర్నిర్మించేందుకు అనుమతులు జారీ చేయాలని కోరారు. 1950 నుంచి ఈ స్థల వివాదం కారణంగా దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నందున తక్షణ విచారణల జాబితాలోకి రామజన్మభూమి-బాబ్రీ మసీదులకు సంబంధించిన అన్ని కేసులు విచారించాలని కోరారు. దీనిపై స్పందించిన ధర్మాసనం ఈ కేసులన్నింటిని ఆగస్టు 11 నుంచి నిరంతరంగా విచారణలు జరపాలని నిర్ణయించింది. అయితే విచారణలలోని అనేక సాక్ష్యాలకు సంబంధించిన పత్రాలన్నీ పలు భాషలలో ఉన్నందున అనువదించాలన్న కక్షిదారు వాదనలతో ఏకీభవిస్తూ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. హిందూ విశ్వాసాలు, నమ్మకాలకు సంబంధించిన ఈ వివాదస్పద 2.77 ఎకరాల విస్తీర్ణం ఉన్న రామ జన్మభూమిని మూడు భాగాలుగా విభజించాలని అలహాబాద్ హైకోర్టు తీర్పు చెప్పిన విషయం విదితమే.

మదర్సాలలోనూ పంద్రాగస్టు

ఖచ్చితంగా జరపాల్సిందేనన్న యుపి సర్కార్
స్వాతంత్ర్య సమరంపై విద్యార్థులకు అవగాహన అవశ్యం
ఆదేశాలు జారీ చేసిన యుపి మదర్సా శిక్షాపరిషత్
యోగి నిర్ణయాన్ని తప్పపడుతున్న ముస్లిం పెద్దలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : ఆగస్టు15 స్వాతంత్ర్య దినోత్సవాలను అన్ని పాఠశాలలతో పాటు ముస్లిం పెద్దలు నిర్వహిస్తున్న మదర్సాలలో సైతం నిర్వహించాల్సిందేనని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం యుపి మదర్సా శిక్షాపరిషత్ ఆదేశాలు జారీ చేస్తూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో సమానంగా మదర్సాలు సైతం విద్యా బోధనలో ముందున్నాయని, ఈ క్రమంలో దేశ స్వాతంత్ర్యసమరం, అందుకున్న ప్రజాస్వామ్య ఫలాలపై విద్యార్థులకు అవగాహన కలిగేలా స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొంది. పరిషత్ పరిధిలోని 8000 పైచిలుకు ఉన్న మదర్సాలు ఈ వేడుకల్ని ఘనంగా జరిపి ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను చిత్రీకరించి భద్రపరచాలని పేర్కొంది. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.

జెండా ఎగరేయకుంటే దేశద్రోహులే..

మదర్సాలలోనూ స్వాతంత్ర్య దినోత్సవం జరపాలంటూ యుపి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను బిజెపి స్వాగతించింది. ఆ పార్టీ నేత సీనియర్ నేత వినయ్ కతియార్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ దేశ జాతీయ జెండాను, గీతాన్ని ఆలపించకుంటే వారందరినీ దేశ ద్రోహులుగా పరిగణించాలని తేల్చి చెప్పారు. అది మదర్సా కావచ్చు, సాధారణ పాఠశాల, ఇతర సంస్థ ఏదైనా కావచ్చు అని వ్యాఖ్యానించారాయన.



భగ్గుమన్న ముస్లిం పెద్దలు

పంద్రాగస్టు జరపాలంటూ యుపి సర్కారు ఇచ్చిన ఆదేశాలపై ముస్లిం మతవర్గాలు భగ్గుమన్నాయి. ముస్లింలు తమ జాతీయతావాదాన్ని బైటకు ప్రదర్శించుకోవాల్సినఅవసరంలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినఆదేశాలు పట్టించుకోవద్దని ముస్లిం పెద్దలు స్పష్టం చేసారు. వీరికి తోడుగా యుపి లోని విపక్షాలు సైతం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మతాల మధ్య చిచ్చురేపేందుకు యోగి సర్కారు ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

పశువులకు వైద్యం కరువు

అరకొర మందులే గతి
పట్టి పీడిస్తున్న సిబ్బంది కొరత
అలంకార ప్రాయంగా పశువైద్యశాలలు

హైదరాబాద్, అగస్టు 11, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూగ జీవాలకు వైద్యం కరువైంది. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెలను సరఫరా చేస్తున్నా అందుకు తగినట్లుగా వైద్యులు, మందులను మాత్రం ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు మరింత జటిలమవుతున్నాయి. సకాలంలో వైద్యం అందక, మందులు లేక గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి. రెండురాష్ట్రాల్లోనూ చాలీచాలని మందులు, సిబ్బంది కొరతతో పశు వైద్యశాలలు కొట్టుమిట్టాడుతున్నాయి. అంతంత మాత్రంగా పనిచేస్తున్న పశు వైద్య కేంద్రాలతో అవస్థలుపడలేక పలువురు రైతులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. మరోపక్క కొందరు అక్రమార్జనపరులు అంతంత మాత్రంగా సరఫరా చేస్తున్న మందులను సైతం పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో పశువ్యాధులకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుమారు 61 రకాల మందులను అందుబాటులో ఉంచాల్సి ఉండగా, వీటిలో దాదాపు 30 రకాల మందులను రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరా చేయడంలేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో పశువైద్యశాలల్లో సాధారణ వ్యాధులకు మాత్రమే మందులు దొరుకుతున్నాయని, నాణ్యత ఉండడడంలేదని పశువుల యజమానులు వాపోతున్నారు. నట్టల నివారణ మందు కొరతతో పశువుల యజమానులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. పశువులకు గాలికుంటు, బొబ్బవ్యాధులు వ్యాప్తి చెందుతుండగా, అందుకు అవసరమైన వ్యాక్సిన్‌లు అందుబాటులే ఉండడంలేదని అంటున్నారు. అంతేకాకుండా పొదుగువాపు, పాము, కుక్కకాటు వ్యాక్సిన్లు ప్రభుత్వాలు సరఫరా చేయకపోవడంతో పశువైద్యశాలల్లో అందుబాటులో లేకుండాపోతున్నాయి. వీటిని రైతులు ప్రైవేటు మార్కెట్‌లో కొనుగోలు చేయడం భారంగా మారింది. కాగా పశు వైద్యశాలలకు మూడు నెలలకు 30 వేల రూపాయల చొప్పున మంజూరు చేస్తున్నారు. అదే పశు డిస్పెన్సరీకి 20 వేల రూపాయలు, గ్రామీణపశువైద్యశాలలకు 15 వేలరూపాయల మందులను అందిస్తారు. అయితే దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ పశువులు ఎక్కువగా ఉండడం, అందుకు అనుగుణంగా మందులను కేటాయించకపోవడం, సరఫరా చేసినమందులను పక్కదారిపట్టించడం వంటి వాటితో మూగజీవాల పరిస్థితి దయనీయంగా తయారైంది. దీనికితగినట్లుగా గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తులను పెరిగేందుకు, పశువులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాల్సిన పశువైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు ఉన్నాయి. స్థానికంగా వైద్యులు నివాసంలేకపోవడం, కాంపౌండర్లు, అటెండర్ల పోస్టులు ఖాళీగా ఉండడంతో సకాలంలో వైద్య సహాయంఅందక పశువులు వ్యాధుల బారిన పడుతున్నాయి. వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా పశువైద్యశాలలు మూతపడుతున్నాయి. ఖమ్మం జిల్లాలో పలు ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత ఉంది. డాక్టర్లు ఉంటే అందుబాటులోలేని పరిస్థితి. ఒకే వైద్యుడు రెండు, మూడు ఆసుపత్రులకు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తుండడంతో ఎక్కడ కూడా అందుబాటులో ఉండడం లేదని పలువురు చెబుతున్నారు. ఖమ్మం జిల్లాలో 230 పశు వైద్య శాలలు ఉండగా, కేవలం 60మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారు. మంజూరైన పోస్టులు మరో 28 ఖాళీగాఉన్నాయి. సకాలంలో వైద్యం అందక కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో ఏడుగురికి చెందిన 265 గొర్రెలు మృతి చెందాయి. సకాలంలో వైద్యం అందిఉన్నట్లయితే అవి జీవించేవని స్థానికులు చెబుతున్నారు. అలాగే నల్లగొండ, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో వివిధ వ్యాధుల బారినపడి గొర్రెలు మృత్యువాత పడుతున్నట్లు ఆందోళన వ్యక్తమవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా మాచర్ల తదితర మండలాల్లో 33 గ్రామాలకు ఒక్క వైద్య అధికారే ఉంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లోన దూర ప్రాంతాలనుండి పశువులను ఆసుపత్రికి తీసుకు వస్తుండగా, వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో పలువురు రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల వైద్యులు, సిబ్బంది లేక అవి మూతపడ్డాయి. గ్రామాల్లో గోపాలమిత్ర ఉన్నప్పటికీ కృత్రిమ గర్భధారణ, ప్రాథమిక చికిత్సలకే వారు పరిమితం అవుతున్నారు. ఏడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య ఉపకేంద్రాలకు ఇంతవరకూ వైద్యులను నియమించకపోవడంతో అలంకారప్రాయంగా మిగిలిపోతున్నాయి. గిరిజన తండాల్లో అయితే గెదెలు, ఆవులు రోగాల బారినపడితే వైద్యానికి దిక్కులేకుండా పోతోంది. గిరిజన ప్రాంతాల్లోని అంతంత మాత్రంగా ఏర్పాటు చేసిన పశు వైద్య ఉప కేంద్రాల్లో ఒక వేళ వైద్యులు, సిబ్బంది ఉంటే వారు అందుబాటులో లేకపోవడంతో మూగ జీవుల ఆక్రందనలు అరణ్య రోదనగానే మిగిలిపోతోంది.

పలు ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: దసరా, దీపావళి ఉత్సవాల నేపథ్యంలో ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే 78 ప్రత్యేక రూళ్లను ఏర్పాటు చేసిందని రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ - దర్భాంగ్ - సికింద్రాబాద్, హైదరాబాద్, రక్సావుల్ -హైదరాబాద్‌కు ప్రత్యేక రైళ్ల రాకపోకలు సాగించనున్నాయని తెలిపారు. వాటి వివరాలను రైల్వే అధికారులు శుక్రవారం వెల్లడించారు.

సికింద్రాబాద్ - దర్భాంగ్ - సికింద్రాబాద్ (52 ప్రత్యేక రైళ్లు): సికింద్రాబాద్ - దర్భాంగ్ (07007) ప్రత్యేక రైలు ప్రతిమంగళ, శనివారాల్లో సికింద్రాబాద్ నుంచి 22 గంటలకు బయలుదేరి రెండవ రోజు 13:45 దర్భాంగ్ చేరుకుంటుంది. ఈ ట్రైన్ సెప్టెంబర్ 2, 5,9,12,16,19,23,26,30, అక్టోబర్ 3,7, 10, 14,17,21,24,28,31, నవంబర్ 4,7, 11, 14, 18,21,25,28 తేదీలలో బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో దర్భాంగ్-సికింద్రాబాద్ (07008) రైలు ప్రతి శుక్ర,మంగళవారాల్లో దర్భాంగ్‌లో 5 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 22:10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. సెప్టెంబర్ 5,8,12,15,19,22,26, 29, అక్టోబర్ 3,6,10,13,17,20,24,27,31, నవంబర్ 3, 7,10,14,17,21,24,28 తేదీలలో బయలుదేరుతుంది.

ఈ రైలు రెండు ఏసీ టు టయర్, రెండు ఏసీ త్రిటయ ర్, పది స్లీపర్‌క్లాస్, ఆరు జనరల్ సెకండ్ క్లాస్, రెంగు లగేజీ బోగీలతో కాజీపేట, రామగుండం, మంచిరర్యాల, సిర్పూర్‌కాగజ్‌నగర్, బాలార్షా, గుండియా, దుర్గా, రాయ్‌పూర్, బిలాస్‌పూర్, జర్సుగూడ, రూర్కెలా,రాంచీ, మురే, బోకారోస్టీల్ సిటీ, గోమోచ్, ప్రశాంత్, కొడెర్మా, గయా, నవదక్, కుయల్, జమల్ పూర్, షాహిబ్‌పూర్ కమల్, సమస్తిపూర్ స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

హైదరాబాద్ - రక్షావుల్ - హైదరాబాద్ (26 ప్రత్యేక రైళ్లు): హైదరాబాద్ - రక్షావుల్ (07005) ప్రత్యేక రైలు ప్రతి గురువారం హైదరాబాద్‌లో 21:30 గంటలకు బయలుదేరి రెండవ రోజు 17:30 గంటలకు రక్షావుల్‌కు చేరుకుంటుంది. ఈ ట్రైన్ సెప్టెంబర్ 7, 14, 21, 28, అక్టోబర్ 5, 12, 29, 26, నవంబర్ 2, 9, 16, 23, 30 తేదీలలో బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో రక్సౌల్ - హైదరాబాద్ (070060 రైలు ప్రతి ఆదివారం రక్షావుల్‌లో 1:30 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 23:15 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ ట్రైన్ సెప్టెంబర్ 10, 17, 24, అక్టోబర్ 1, 8, 15, 22, 29, నవంబర్ 5, 12, 19, 26 తేదీలలో బయలుదేరుతుంది. ఒక ఏసీ టు టయర్, నాలుగు ఏసీ త్రి టయ ర్, పది స్లీపర్ క్లాస్, ఆరు జనరల్ సెకండ్ క్లాస్, రెండు లగేజీ బోగీలతో కాజీపేట, మంచిర్యాల, సిర్పూర్‌కాగజ్ నగర్, బాలార్షా, చంద్ర పూర్, నాగ్‌పూర్, గుండియా, దుర్గా, రాయ్‌పూర్, బిలాస్‌పూర్, జర్సుగూడ, రూర్కె లా, రాంచీ, మురే, బోకారో స్టీల్ సిటీ, గోమోచ్, ప్రశాంత్, కొడెర్మా, గయా, నవదక్, కుయల్, జమల్‌పూర్, షాహిబ్‌పూర్ కమల్, సమస్తిపూర్, దర్భాంగ్, కమ్‌తుల్, జనక్‌పూర్ రోడ్, సితామార్చ్ స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

ప్రత్యేక హోదా కొనసాగాల్సిందే..

ప్రధానికి వినతించిన జమ్మూ కాశ్మీర్ సిఎం
గంటకు పైగా అధికరణ 35(ఎ)పై చర్చ
సుప్రీం ధర్మాసనం విచారణలపై వివరించిన మెహబూబా



న్యూఢిల్లీ, ఆగస్టు 11 : జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి రాజ్యాంగ అధికరణం 35 (ఎ) ప్రకారం అందించిన హక్కులు శాశ్వతంగా ఉంచాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ప్రధానిని కోరారు. శుక్రవారం ఢిల్లీ వచ్చిన ఆమె ఈ అంశంపై ప్రధానితో గంటకు పైగా చర్చ జరిపారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కు మేరకు ఇక్కడి ప్రజల హక్కులను పరిరక్షించేలా అన్ని హక్కులూ రాష్ట్ర ప్రభుత్వానికే చెందుతాయి. అయితే ఇటీవల కాలంలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక ప్రతిపత్తిని తక్షణం రద్దు చేయాలన్న డిమాండ్ వినిపిస్తుండటంతో పాటు సుప్రీం కోర్టులోనూ వాజ్యం దాఖలైంది. 2014లో వుయ్ ది సిటిజన్స్ సంస్థ దాఖలు చేసిన ఈ వాజ్యంలో దేశంలోని ప్రజలంతా సమానులే అని రాజ్యాంగం చెప్తున్నప్పుడు ప్రత్యేకంగా అధికరణ 35 ఏ ఉండటమేంటని, ఈ దేశంలో పౌరులు ఎక్కడైనా నివాసం ఏర్పాటు చేసుకునే హక్కు ఉన్నప్పుడు 35ఏ ద్వారా కాశ్మీరీ ప్రభుత్వం స్థానికులు కాదంటూ ఇతరులు ఇక్కడ ఆస్తులు కొనుగోళ్లకు గానీ, ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు కల్పించేందుకు కానీ నిరాకరిస్తోందని సవాల్ చేసింది. దీనిని స్వీకరించిన సుప్రీం ధర్మాసనం ముందు విచారణల క్రమంలో ఉన్నదశలో ముఖ్యమంత్రి ముఫ్తీ ప్రధానితో సమావేశం కావటం సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రధానితో భేటీ అనంతరం ముఫ్తీ మీడియాతో మాట్లాడుతూ 35ఏను శాశ్వత ప్రాతిపదికన కొనసాగాలన్నదే తమ ఆశయమని, ఈ మేరకే గత ఎన్నికలలో పిడిపి-బిజెపిలు కూటమిగా ఏర్పడిన విషయాన్ని గుర్తించాలని అన్నారు. రాజ్యాంగం తమకిచ్చిన హక్కులను ప్రశ్నించేలా, వ్యతిరేకించేలా కొన్ని పార్టీలు మాట్లాడుతుండటం సరికాదని, అధికరణ 370, 35 ఏల అమలు విషయంలో రాజీ పడబోమని ప్రధాని తనకు హామీ ఇచ్చినట్లు ఆమె చెప్పారు.

డోక్లాంపై భారత్, భూటాన్‌ల చర్చ

సుష్మాస్వరాజ్, దోర్జీల ప్రత్యేక సమావేశం
చైనా కవ్వింపు చర్యలపై సుష్మా ఆగ్రహం
ట్రై జంక్షన్ పరిస్థితి త్వరలో మారుతుందన్న దోర్జీ



శుక్రవారం ఖాట్మండ్‌లో భేటీ అయిన విదేశాంగమంత్రి సుష్మాస్వరాజ్ భూటాన్ విదేశాంగ మంత్రి డామ్మోడోరి

ఖాట్మండ్, ఆగస్టు 11 : గత కొంత కాలంగా భారత్, చైనా సరిహద్దులలో ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్న క్రమంలో విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్ భూటాన్ విదేశాంగ మంత్రి డామ్మోడోర్జితో భేటీకావటం ప్రాధాన్యత సంతరించుకుంది. శుక్రవారం ఖాడ్మం డ్‌లో జరిగిన మల్టీ సెక్టోల్ టెక్నికల్ ఎకనామిక్ కోపరే షన్ సమావేశంలో పాల్గొన్న సుష్మా సరిహద్దు సమస్య విషయంలో భారత్ అనుసరిస్తున్న విధానాలను దోర్జితో చర్చించారు. దొక్లాం ప్రాంతం మీదుగా చైనా పాకిస్థాన్‌కు రహదారి నిర్మాణం జరుపుకుం టోందని, ఇది అంతర్జాతీయ సరిహద్దు వివాదాలను రెచ్చగొట్టేదేనని సుష్మా ఈ సందర్భంగా దొర్జికి వివ రించారు. ఈ రోడ్డు నిర్మాణం అడ్డుకునేందుకు తమ భూభాగంలోనే సేనలను ఉంచినా, చైనా ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందని, తమ భూభాగం లోనికి భారత సేనలు దూసుకువచ్చినట్లు అసత్య ప్రచారం చేస్తూ ప్రపంచ సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు సుష్మా. ఈ క్రమంలోనే డొక్లాంలో తిరిగి శాంతి నెలకొనేలా తగిన పరిష్కారాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు మంత్రులూ ముఖాముఖి చర్చించుకు న్నారు. సమావేశ అనంతరం దోర్జి మీడియాతో మాట్లాడుతూ, సుష్మా స్వరాజ్‌తో జరిగిన సమావేశం అర్ధవంతంగా ముగిసిందని, పూర్తి సంతృప్తి ఇచ్చిందని అన్నారు. డొక్లాం ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారాయన. ట్రై జంక్షన్ వద్ద నెలకొన్న పరిస్థితి పూర్తిగా మారిపోతుందని తను భావిస్తున్నట్లు వెల్లడించారు దోర్జీ.

పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును అడ్డుకోవాలని ప్రతిపక్ష నేతకు విజ్ఞప్తి చేసిన జి.చెన్నయ్య

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 11 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాలలో ఎస్సీ రిజర్వేషన్‌ను ఎబిసిడీలుగా వర్గీకరించేందుకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టనీయకుండా అడ్డుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య శుక్రవారం న్యూఢిల్లీలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖార్గెకు, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు డా.యోగేంద్రపాశ్వాన్‌కు వినతపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ఎస్సీలను చీల్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రపన్నుతున్నదని ఆరోపించారు. రాజకీయ పార్టీలు తమ పబ్బం గడుపుకునేందుకు దళితుల మధ్య చిచ్చుపెడుతున్నాయని, గతంలో సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్, ఉషామెహ్రా కమిషన్ వర్గీకరణను వ్యతిరేకించాయని ఆయన గుర్తు చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రాజకీయ పార్టీలు వర్గీకరణ చేసి దళితులను రాజ్యాధికారంలోకి రానీవ్వకుండా కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని, ముఖ్యంగా గోరక్ష పేరుతో హత్యలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ఎస్సీలు తగిన గుణపాఠం చెపుతారని, వర్గీరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడితే బిజెపి పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. వర్గీకరణకు మద్దతు ఇచ్చే అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో మాలలు తగిన గుణపాఠం చెపుతారని జి.చెన్నయ్య హెచ్చరించారు.

తొమ్మిది రాష్ట్రాల్లో 29 గనుల వేలం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కేంద్ర ఖనిజవనరులశాఖ ఆధ్వర్యంలో తొమ్మిది రాష్ట్రాలపరిధిలోని 29 గనుల క్షేత్రాలను వేలం వేసినట్లు వెల్లడించింది. వీటివిలువ మొత్తం 1.56 లక్షలకోట్లుగా ఉంటుందని, మరో 28 బ్లాక్‌లను కూడా వేలం వేయనున్నట్లు గనులశాఖ వివరించింది. ఇప్పటికిప్పుడు 29 గనుల క్షేత్రాలను మొత్తం 1,56,746 కోట్ల రూపాయల విలువైన బ్లాక్‌లను వేలం వేసామని ఇవి ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, గుజరాత్; జార్ఖండ్, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఉన్నాయని విద్యుత్,బొగ్గుశాఖల మంత్రి పియూష్‌గోయల్ వెల్లడించారు. వీటితోపాటే మరో 27 ఖనిజవనరుల క్షేత్రాలను కూడా వేలం వేస్తామని ఇవి జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్, ఒడిశా రాష్ట్రాల్లో ఉన్నట్లు వివరించారు. 29 బ్లాక్‌లలో 21 గనులు మొత్తం 0.93 లక్షలకోట్లుగా ఉన్నాయని ఈ ఏడాదిమార్చి31వతేదీవరకూ వీటిని వేలం వేయడం పూర్తిచేశామని గోయల్ వివరించారు. టెక్నాలజీ సంస్థలు ఐబిఎం, ఎంఇసిఎల్, ఎంఎస్‌టిసి, మెకాన్, ఎస్‌బిఐ క్యాప్స్ వంటి ఆర్థిక, టెక్ సంస్థల సాంకేతిక, ఆర్థికసలహా సహకారంతో ఆయా రాష్ట్రప్రభుత్వాలకు పూర్తి సహకారం అందిస్తున్నట్లు వివరించారు.

ఔరా..ట్యూషన్ ఫీజులపైనా జిఎస్‌టి!

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ప్రధాని నరేంద్రమోడీ సర్కారు ఒకేదేశం, ఒకేమార్కెట్, ఒకేపన్ను నినాదంతోప్రవేశపెట్టిన జిఎస్‌టి చట్టంతో పేద మధ్యతరగతి ప్రజలకు భారం అవుతోంది. కేవలం ఆహార ఉత్పత్తులేకాకుండా ప్రతి నిత్యావసర వస్తుఉ సరుకులు హోటల్, తినుబండారాలు, వస్త్రాలు ఇలా ప్రతి ఒక్క ఉత్పత్తిపైనా జిఎస్‌టి వసూలుచేస్తున్నారు. జాతీయ,రాష్ట్రస్థాయిల్లో నిర్వహించే పోటీపరీక్షలకు తమ పిల్లలను సమాయత్తంచేసేందుకు నిర్వహించే శిక్షణకూడా వాణిజ్యపరమైన లావాదేవీగానే కేంద్రం భావించి జిఎస్‌టిని విధించింది. పేద మధ్యతరగతి కుటుంబాలపై ఈ పన్ను పెను ఆర్థికభారం మోపుతుందని అంచనా. తాజాగా ట్యూషన్ చెల్లించే ఫీజుపై కూడా ఓ విద్యాసంస్త జిఎస్‌టిని వసూలుచేసింది. చెన్నైలో ఓపాఠశాలలోచదువుకుంటున్న ఓ విద్యార్థి రూ.10వేలు ట్యూషన్ ఫీజు చెల్లించాల్సి ఉండగా జిఎస్‌టి పన్నురూపేణా రూ.1800 చెల్లించాలని పాఠశాల యాజమాన్యం పేర్కొనడంతో ఆవిద్యార్థి తల్లితండ్రులు షాక్‌కు గురయ్యారు. ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలకోసం పోటీపరీక్షలయినప్పటికి నీట్ వంటి ఉన్నతవిద్యకుగాను నిర్వహించే పోటీ పరిక్షలు ఆయినా శిక్షణ కేంద్రాలను ఆశ్రయించాల్సిన పిరిస్థితి ఉంది. ఈ శిక్షణ కేంద్రాలకు జిఎస్‌టి మినహాయింపు ఇస్తేతప్ప విద్యార్థులు ప్రతిభకు పదును పెట్టుకోలేరన్న వాదన వస్తోంది. ట్యూషన్‌ఫీజులపై జిఎస్‌టిమినహాయింపులివ్వాలని కోచింగ్‌కేంద్రాల నిర్వాహకులు ఆర్థికశాఖకు విజ్ఞప్తిచేస్తున్నారు.

ఆర్టీసీలో విరమణ వయస్సును 60కి పెంచాలి : ఎస్‌డబ్ల్యుఎఫ్

హైదరాబాద్, అగస్టు 11, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ)లో పనిచేస్తున్న కార్మికుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ఆర్టీసీ ఎండి పూనం మాలకొండయ్యకు వినతి పత్రం సమర్పించినట్లు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కె జిలానీభాష, సిహెచ్ సుందరరావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులకు 60 సంవత్సరాల పదవీ విరమణ వయస్సును అమలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లతోపాటు ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులకు కూడా దీన్ని వర్తింపచేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల వయోపరిమితిని 60 ఏళ్లకు పెంచాలని తమ సంఘం జూన్ 2004 నుండి ప్రభుత్వంపై వత్తిడి తెస్తోందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 60 ఏళ్లకు పెంచడాన్ని తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ కార్మికులకు దీన్ని అమలు చేయడంలో జాప్యం చేస్తే కార్మికుల్లో తీవ్రమైన అసంతృప్తి, గందరగోళం నెలకొంటుందని, వీటిని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ ఆర్టీసీ సర్వీస్ రెగ్యులెషన్స్ 1964లోని క్లాజు 6(1ఎ)ను సవరించి వెంటనే తగు ఆదేశాలు ఇవ్వాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిలాని, సుందరయ్యలు డిమాండ్ చేశారు.

మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు 16న సిఎం శంకుస్థాపన



హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: వరంగల్ చరిత్ర మారే మరోఘట్టానికి తెరలేవనుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. స్థానికులకు ఉద్యోగం, నేతన్నకు ఉపాధినిచ్చే భారీ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా మోగా టెక్స్‌టైల్ పార్క్‌ను ఈ నెల 16వ తేదీన ఉదయం ప్రారంభించనున్నారని తెలిపారు. ఉదయం 11 గంటలకు సీఎం చేతులమీదుగా పార్క్‌కు శంకుస్థాపన జరగనుందన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం, సంగెం మండలాల మధ్య ఈ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దాదాపు 1,150కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణమయ్యే పార్క్‌కు 11,500 కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసినట్లు చెప్పారు. పెట్టుబడులతో పాటు పార్క్ ద్వారా 1,13,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. తెలంగాణ నుంచి బతుకుదెరువు కోసం వలస వెళ్ళిన చేనేత కార్మికులు స్వరా ష్ట్రానికి తిరిగి వచ్చే అవకాశం ఈ పార్క్ కల్పించనుందన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా సీఎం ఇచ్చిన హామీ మేరకు ఈ పార్క్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పార్క్‌లో పెట్టుబడులు పెట్టే ఔత్సాహికులకు అత్యంత వేగంగా వసతులు కల్పించి, వారి పనులు ప్రారంభించేందుకు వెసులుబాటు కల్పించేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్క్ ఏర్పాటుకు 190 ఎకరాలు సేకరించినట్లు చెప్పారు. ఇందుకోసం ముందుకు వచ్చిన రైతులు, చొరవ తీసుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులుకు ఉప ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ పార్క్‌కు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయడానికి అంగీకరించినందుకు కడియం కృతజ్ఞతలు తెలిపారు.

బంగారు తెలంగాణ సాధనకు ఉద్యోగులు కీలకపాత్రను నిర్వహించాలి: నాయిని



హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: త్యాగాలతో ఉద్యమం నడిపి తెలంగాణ తెచ్చుకున్నామని... తెచ్చుకున్న తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేసుకునేందుకు అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు కీలక మైన పాత్రను నిర్వహించారని తెలిపారు. బంగారు తెలంగాణను నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రజలంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇందులో కూడా ఉద్యోగులు కీలకమైన పాత్రనే నిర్వహిం చాలని సూచిచారు. నాన్ గజిటెడ్ ఉద్యోగులు శుక్రవారం సచివాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డితో పాటు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ సచివాలయ ఉద్యో గులు రాష్ట్రానికే ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేం దర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ఉద్యోగులకు ఫైళ్ళు రాయోస్తా దానే విమర్శలు ఎదుర్కొన్నామన్నారు. కానీ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మూడేళ్లల్లో మన పనితనాన్ని నిరూపించుకున్నా మన్నారు. ఉద్యోగుల పనితనం మీదనే ప్రభుత్వానికి పేరు వస్తుందని స్పష్టం చేశారు.

విక్రం గౌడ్ బెయిల్ పిటిషన్ తిరస్కరణ

కాల్పుల ఘటనలో ముగిసిన నిందితుల విచారణ

చంచల్‌గూడ జైలుకు తరలింపు

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు విక్రంగౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనలో ప్రధాన నిందితుడుగావున్న విక్రంగౌడ్‌కు నాంపల్లి కోర్టు బెయిలు మరోమారు నిరాకరించింది. విక్రంగౌడ్‌కు కోర్టు బెయిలు నిరాకరించడం ఇది రెండవసారి. ఈ ఘటన జరిగిన రెండవరోజే ఇదంతా నాటకమని పోలీసులు తేల్చడం తెలిసిందే. దీని తరువాత ఈ కేసులో నింది తులుగా తేలిన వున్న నందకుమార్ అలియాస్ నందు, గోవింద్ రెడ్డి, షేక్ అహ్మద్ ఖాన్, రయీస్ ఖాన్, బాబూ జాన్‌లను బంజారాహిల్స్ పోలీసులు మొదట అరెస్టు చేసి ఆసుపత్రిలో వున్న విక్రం గౌడ్‌ను మరుసటి రోజు అరెస్టు చేశారు. వీరిని చంచల్‌గూడ జైలుకు తరలించిన తరువాత దీనిపై మరింత లోతుగా విచారించేందుకు అందరిని కస్టడీలోకి తీసుకున్నారు. ఇందులో విక్రం గౌడ్‌ను ఒక రోజు మిగతా వారిని మూడు రోజుల పాటు విచారించారు. విక్రంగౌడ్‌ను బుధవారం విచారించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మిగతా ఐదుగురిని శుక్రవారం వరకు విచారించి కాల్పుల ఘటనలో అసలు ఏం జరిగిందనే కోణంలో విచారించి కీలక ఆధారాలు సేకరించారు. వీరిని శుక్రవారం సాయంత్రం చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా విక్రంగౌడ్ తనకు బెయిలు ఇవ్వాలని గురువారం పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారించిన నాంపల్లి కోర్టు శుక్రవారం దీనిని డిస్మిస్ చేసింది.

బ్యాంకులను కోట్లాది రూపాయలు ముంచిన నేరగాడి పట్టివేత

సిసిఎస్‌కు చిక్కి 20కి పైగా కేసుల్లో నిందితుడు బషీద్



సిసిఎస్‌కు చిక్కిన మోసగాడు షేక్ బషీద్ ముఠా

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: ఒకటి కాదు, రెండు కాదు 20కి పైగా కేసులు. అన్నీ చీటింగ్‌కు సంబంధించినవే. తప్పుడు పత్రాలు తయారు చేయడం, తగా దాల్లో వున్న ఆస్తుల పత్రాలను మార్చడం వీటిని బ్యాంకుల్లో తనఖా పెట్టి గోల్‌మాల్ కంపెనీల పేరిట కోట్లాది రూపాయలను రుణంగా పొందడం ఆనక బ్యాంకులను ముంచుతున్న హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన షేక్ బషీద్ (42) అనే బడా నేరగాడు, ఛీటర్‌ను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి కీలక పత్రాలు స్వాధీనం చేసు కున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతి శుక్రవారం మీడియాకు వెల్లడిం చారు. షేక్ బషీ ద్‌తో పాటు విమల్ గోయల్ మరికొందరు కలిసి ఒక ముఠాగా ఏర్పడి తప్పుడు పత్రాలు తయారు చేయడం, గొడవల్లో వున్న ఇతరుల ఆస్తులను తారుమారు చేసి తమ విగా చెప్పుకోవడంలో దిట్టగా పేరుగాంచారు. దీని తరువాత ఈ పత్రాలతో ఆయా ప్రాంతాలలోని బ్యాంకుల నుంచి 25 లక్షల రూపాయల నుంచి రెండు కోట్ల రూపాయల వరకు రుణాలు పొందడం, ఇందుకోసం ఊరూపేరూ లేని కంపెనీలను కాగితా లపై తయారు చేసి, చివరగా బిచాణా ఎత్తి వేయడం ఈ ముఠాకు వెన్నతో పెట్టిన విద్య. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రెండు కోట్ల రూపాయలను ఈ ముఠా తప్పుడు పత్రాలు చూపి రుణంగా పొందింది. ఇందుకుగానూ ఈ ముఠాలోని విమల్ గోయల్‌తో పాటు షేక్ బషీద్ బంజారాహిల్స్‌లోని ఒక ఆస్తిని బ్యాంకుకు తనఖా పెట్టాడు. ఈ బ్యాంకులో తన పే రిట వున్నట్లుగా చెప్పిన ఆస్తిని బషీద్ తనఖా పెట్టి క్రెడిట్ క్యాష్ లోన్ కింద రెండు కోట్ల రూపాయలు రుణం పొందాడు. ఇందుకుగానూ విమల్ గోయల్ సహాకరించా డు. ఇందుకుగానూ జిఎం జ్వెల్లర్స్ పేరిట ఓ గోల్‌మాల్ సంస్థను బ్యాంకుకు చూపారు. 2013లో జరిగిన ఈ ఉదంతంపై ఏడాది తరువాత బ్యాంకు అధికారులకు అ సలు విషయం తెలిసింది. దీంతో ఆ బ్యాంకు అధికారులు 2014లో సిసిఎస్‌కు ఫిర్యాదు చేయగా దీనిపై బషీద్, విమల్ గోయల్‌తో పాటు మరికొందరిపై సిసిఎస్ పో లీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. దీనిపై విచారించిన సిసిఎస్ పోలీసులు అప్పట్లోనే విమల్ గోయల్‌తో పాటు మరికొందరు నేరగాళ్లను అరెస్టు చేయగా ఇంత కాలం పరారీలో వున్న బషీద్ శుక్రవారం దొరికిపోయాడు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఇంటర్ బోర్డుపై కడియం సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సిఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డులో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 30 శాతం అడ్మిషన్లు పెరిగాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. 1600 కాలేజీలకు అప్లియేషన్లకు దరఖాస్తు చేశాయన్నారు. 1250 కాలేజీలకు అనుమతి ఇచ్చామని కడియం తెలిపారు. లోపాలు సరిచేసుకునేందుకు 350 కాలేజీలకు గడువు ఇచ్చామన్నారు. వాసవీ కాలేజీ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వీస్ రూల్స్‌పై టీచర్ ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాలతో సమీక్షించాలని కమిషనర్‌కు డిప్యూటీ సిఎం కడియం ఆదేశించారు.

యుపిలో ఆక్సిజన్ అందక 30 మంది చిన్నారుల మృతి

సిఎం నియోజకవర్గం గోరఖ్‌పూర్‌లో విషాదం

గోరఖ్‌పూర్, ఆగస్టు 11 : ప్రాణవాయువు అందక గత రెండు రోజుల్లో 30మంది చిన్నారులు మరణించిన హృదయవిదారకర ఘటన ఉత్తరప్రదేశ్‌లో జరిగింది. గోరక్‌పూర్‌లోని బిఆర్‌డి ఆసుపత్రిలోని అత్యవసర విభాగంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆక్సిజన్ సరఫరాదారుకు చెల్లించాల్సిన మొత్తాలు ఆసుపత్రి వర్గాలు చెల్లించక పోవటంతో గత వారం రోజులుగా ఆక్సిజన్ నిలిపివేసాడు గుత్తేదారు. ఈ విషయమై తక్షణం స్పందించాల్సిన అధికారులు మీన మేషాలు లెక్కించడంతో వారం రోజులలో సిలెండర్లు ఖాళీ అవ్వటంతో అత్యవసర విభాగంలోని చిన్నపిల్లల వార్డులో చికిత్స పొందుతున్న చిన్నారులకు తగిన ఆక్సిజన్ అందక కేవలం నలభై ఎనిమిది గంటల్లో 30 మంది మరణించారు.

గురువారం 23 మంది, శుక్రవారం 7గురు ప్రాణ వాయువు అందకనే మృతి చెందినట్లు గోరఖ్‌పూర్ కలెక్టర్ రాజీవ్ రౌటేలా మీడియాకు చెప్పారు. ఆక్సిజన్ సరఫరాదారుకు 66 లక్షల రూపాయలకు పైగా ఆసుపత్రి బకాయి పడటం వల్లనే సదరు కంపెనీ సరఫరా నిలిపివేసినట్లు తెలుస్తోందని ఆయన అన్నారు. వీనిలో అనేకమంది మెదడు వాపువ్యాధితో బాధ పడుతున్న వారేనని చెప్పారు. కాగా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఈ తరహా ఘటన జరగటం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

60 లక్షల బకాయితో ఆగిన ఆక్సిజన్ సరఫరా ఘటనపై యోగి సీరియస్ - విచారణకు ఆదేశాలు



శుక్రవారం గోరక్‌పూర్‌లోని బిఆర్‌డి ఆసుపత్రిలోని అత్యవసర విభాగంలో ఆక్సిజన్ అందక మృతి చెందిన చిన్నారి

సిఎం వచ్చి వెళ్లినా అంతే...

బుధవారం బిఆర్‌డి ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీకి వచ్చిన యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇక్కడి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పినా అమలు ఆచరణలోనికి రాక పోవటంతో చిన్నారులు ప్రాణాలు పోయినట్లు విమర్శలు వస్తున్నాయి. ఇది ఖచ్చితంగా సర్కారు హత్యేనని, విషయం తెలిసినా ప్రభుత్వం నిధులు విడుదలచేయనందునే ఇది జరిగిందని చెప్పారు. ఈ ఘటనలపై ప్రత్యేక విచారణకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

డబ్బులు చెల్లించాం...

ఆక్సిజన్ సరఫరాదారుకు బకాయిపడ్డ మొత్తంలో రూ 75 లక్షల రూపాయలు చెల్లించామని, అయినప్పటికీ ఆక్సిజన్ సరఫరా కాలదేని బిఆర్డీ మెడికల్ కళాశాల సూపరెంటెండెంట్ మీడియాకు వివరించారు. అత్యవసర విభాగంలో ఉన్న చిన్నారులకు ఆక్సిజన్ సిలెండర్లను ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసామని, చిన్నారుల మృతి ఆక్సిజన్ అందని కారణం అంటూ వస్తున్న కథనాలను ఆయన ఖండించారు. మరోవైపు రాష్ట్ర వైద్య విద్య సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.కె. గుప్తా సైతం ఆసుపత్రిపై వస్తున్న ఆరోపణలను తిరస్కరిస్తూ, మెడికల్ కాలేజీలో ఆక్సిజన్ తయారు చేసుకునే ఏర్పాటు ఉందని సరఫరాలో అంతరాయాలను నిలువరించుకునేందుకు ఇక్కడి నుంచి ఆసుపత్రికి ఆక్సిజన్ సిలెండర్లు తరలివెళ్లియని అన్నారు. అనారోగ్యకారణాలతోనే ఎక్కువ మంది శిశువులు చనిపోయారని. వైద్యపరమైన లోపంలేదని స్పష్టం చేసారు గుప్తా.

కొత్తగా మంజూరైన ఎన్‌హెచ్‌ల పనుల నత్తనడకపై

ప్రభుత్వం అసంతృప్తి!

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: రాష్ట్రంలో నూతనంగా సాధించుకున్న జాతీయ రహదారుల పనుల నత్తనడకపై ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. డిపిఆర్ పనుల జాప్యంపై మంత్రి తమ్మల నాగేశ్వరరావు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది కేంద్రం అనుమతించిన ఎన్‌హెచ్ అభివృద్దిసంస్థకు బదిలీ చేసిన 5 రాష్ట్ర రోడ్డపనుల జాప్యంపై సంబందిత అధికారులపై ఆయన అసహానం వ్యక్తం చేశారు. తీవ్ర జాప్యం పట్ల ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమీక్షలో అధికారులకు మంత్రి తెలిపారు. శుక్రవారం తుమ్మల నిర్వహించిన ఈసమావేశంలో ఎన్‌హెచ్, సింగరేణి, రాష్ట్ర ఎన్‌హెచ్ విభాగం అధికారిని వసంత, కన్సల్టెంట్స్, ఇతర జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఇందులో ప్రధానంగా 15 రోజులో భూసేకరణకు ల్యాండ్‌ప్లాన్ షెడ్యూల్ సిద్ధంచేయాల్సిందిగా తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.

కాగా గత సంవత్సరం కేంద్రం 5 జాతీయ రహదారుల అభివృద్ది కొరకు రూ.8 వేల కోట్ల అనుమతులను ప్రకటించిన విషయం తెలిసిందే. వీటిపై గత 6 నెలలుగా కన్సల్టెంట్లు, అధికారులు సరైన పురోగతి సాధించలేకపోయారని, కొన్నిచోట్ల ఇంకా బైపాస్‌లను ఖరారు చేయలేకపోయారని, అసంతృప్తిని ఆయన వ్యక్తం చేశారు. డిపిఆర్‌ల రూపకల్పన పేరిట

డిపిఆర్ పనుల జాప్యంపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం

తీవ్ర జాప్యం జరగిందిన ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా అంశాలు పొందుపర్చాలని ఆదేశించారు. కన్సల్టెంట్ల సంస్థలపై అజమాయిషీ మరింత పకడ్బందీగా ఉండాలని అధికారులు ఆలక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. భూసేకరణ షెడ్యూల్ అందించిన జిల్లా కలెక్టర్లు భూసేకరణ ప్రక్రియ వెంటనే చేపట్టి పనులు త్వరగా మొదలుపెట్టాలని ఆదేశించారు. సంబంధిత జిల్లా కలెక్టర్లు, అధికారులకు, ఇంజినీర్లకు ఎన్‌హెచ్ అధికారులకు ఈ రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని ఒక క్రమపద్దతిలో కాలనియామావళి ప్రకారం ముందుకు పోవాలని సూచించారు. ఎన్‌హెచ్‌ల నిర్మాణంలో లేదా రాష్ట్ర రహదారుల నిర్మాణంలో అవసరమైన భూసేకరణకు కూడా చర్యలు తీసకోవాలన్నారు. ఈవిషంలో ఏమరుపాటు సహించనన్నారు. త్వరలో ప్రధాన కార్యదర్శి స్థాయిలో జిల్లా కలెక్టర్లతో ఒక వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలనీ భూసేకరణకు అత్యంత ప్రాధాన్యనిచ్చి అన్ని రోడ్ల ప్రాజెక్టులను త్వరగా చేపట్టాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఎన్‌హెచ్‌ల అభివృద్ది సంస్థ విధానపరంగా పట్టణాలకు బైపాస్‌లను వ్యతిరేకిస్తుందన్నారు. భూసేకరణ భారం నుండి వెసులుబాటు, వ్యయ పరిమితులకు లోబడి పాతరోడ్లనే ఎక్కువగా ఉపయోగించేలా 6 రోడ్లను ఎలైన్‌మెంట్‌లను రూపొందించిన ఎన్‌హెచ్‌ల్లో ఎందులో ఉన్న అన్ని పట్టణాలకు బైపాస్‌ల ఏర్పాటుకు సుముఖంగా లేదని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు భూసేకరణ, కట్టడాల కూల్చివేత వంటి ఇబ్బందులు లేకుండా ఎన్‌హెచ్‌ల ఎలైన్‌మెంట్ ఖరారు చేయాలనీ వారిని తుమ్మలకోరారు. ప్రజల అభిష్టాలకు సుముఖంగా ఖమ్మం-సూర్యాపేట, ఖమ్మం-అశ్వరావుపేట, వంటి రోడ్ల ఎలైన్‌మెంట్‌లను రూపొందించాలని, వీలైన ప్రాంతాల్లో, పట్టణాల్లో బైపాస్‌లను ఏర్పాటు చేయాలనీ ఎన్‌హెచ్ అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరాన్ని బట్టి భారత రైల్వేస్, సింగరేణి, ఇరిగేషన్ వంటి సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి ఈరోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సంబంధిత కలెక్టర్ల సమన్వయంతో భూసేకరణ ప్రక్రియ వెంటనే చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

ఓపెన్ యాక్సిస్ విద్యుత్ వినియోగదారులపై

తప్పని అదనపు సర్‌చార్జీ భారం!

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు సర్‌చార్జీలు మోపాలని నిర్ణయించిన నేపథ్యంలో త్వరలో పలు సంస్థలకు భారం తప్పేలా లేదు. తెలంగాణ డిస్కంలు ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే సంస్థల నుంచి సర్‌చార్జీలు వసూలు చేసేందుకు అనుమతించాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిని ఆశ్రయించాయి.

గత 2005-06 నుంచి 2014-15 ఆర్థిక సంవత్సరం వరకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు ఎంబెడెడ్ కాస్ట్ మెథడ్ ప్రకారం విద్యుత్ పంపిణీ సంస్థలు ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోలు చేసే విద్యుత్ వినియోగదారుల నుంచి క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీలు వసూలు చేసే వారు. దీని ప్రకారం ప్రతీ యూనిట్‌కు రూ.0.30పైసల నుంచి రూ.1.90పైసల వరకు విద్యుత్ పంపిణీ సంస్థలు ఓపెన్ యాక్సెస్ వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేసే వారు. అయితే ఎంబెడెడ్ కాస్ట్ మెథడ్ ప్రకారం క్రాస్ సబ్సిడీ చార్జీలు వసూలు చేయడం చట్ట విరుద్ధమని నేషనల్ టారీఫ్

కొంటే మాదగ్గరే కొనాలి: డిస్కం - రంగం సిద్ధం చేసుకుంటున్న టిఎస్‌ఎస్‌పిడిసిఎల్

తక్కువకు వస్తుందని వేరే ఎక్కడ కొన్నా సర్‌చార్జీలు చెల్లించాల్సిందే?

ప్రకారం ఈ చార్జీలు వసూలు చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలను ఆదేశించాలని కోరుతూ గతంలో ఓపెన్ యాక్సెస్ వినియోగదారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు నేషనల్ టారీఫ్ పాలసీ ప్రాతిపదికన క్రాస్ సబ్సిడీ వసూలు చేయాలని అప్పటి డిస్కంలను ఆదేశించింది. సుప్రీం తీర్పు నేపథ్యంలో నేషనల్ టారీఫ్ పాలసీ ప్రకారం క్రాస్ సబ్సిడీలను వసూలు చేయాలని తెలంగాణ డిస్కంలు నిర్ణయించాయి. దీనిలో భాగంగా సర్‌చార్జీలు వసూలు చేసుకునేందుకు అనుమతించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిని ఆశ్రయించింది. టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ సెక్షన్ 42,2003విద్యుత్ చట్టం ప్రకారం ఓపెన్ యాక్సిస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లకు అనుమతించేందుకు ఈఆర్‌సికి దరఖాస్తు చేసుకుంది.

బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే పరిశ్రమలు, సంస్థలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు సర్‌చార్జీలు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థలపై అదనపు సర్‌చార్జీలను వేసేందుకు నిర్ణయించాయి. ఈ విషయంపై 2017-18కు సంబంధించి అదనంగా సర్‌చార్జీలను అనుమతించాలని డిస్కంలు ఇఆర్‌సిని కోరాయి. ఈ నేపథ్యంలోనే వచ్చేనెల 6వ తేదీ లోగా అభ్యంతరాలను, సూచనలు, సలహాలను తెలపాల్సిందిగా ఇఆర్‌సి ఉత్వర్వులు జారీ చేసింది. ఈఆర్‌సి విచారణ జరిపి అనుమతిస్తే ఓపెన్‌యాక్సెస్ వినియోగదారులకు భారం తప్పేలా లేదనేది నిర్వివాదాంశం.

ముత్తూట్ ఫైనాన్స్ దోపిడి కేసులో ప్రధాన నిందితుడు షరీఫ్ అరెస్ట్

నిందితుడి వద్ద రెండు పిస్తోళ్లు స్వాధీనం

పోలీసుల నుంచే బుల్లెట్లు అందాయని అనుమానం: సిపి సందీప్ శాండిల్య

జైలు పరిచయాలతో రాటుదేలిన షరీఫ్

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 11 ప్రభాతవార్త: నగరంలో సంచలనం స ృష్టించిన మైలార్‌దేవ్‌పల్లి ముత్తూట్ ఫైనాన్స్ దోపిడీ యత్నం కేసులో ప్రధాన నిందితుడు షరీఫ్‌ను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతని వద్ద నుంచి రెండు ఫిస్తోళ్లను, 15 రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా నలభయ్యేళ్ల పైబడిన షరీఫ్ జీవితం మొత్తం నేరచరిత్ర కాగా జైలుకు వెళ్లిన ప్రతిసారి జైలులో జరుగుతున్న పరిచచయాలతో రాటుదేలి బయటకు వస్తున్నాడు. చివరికి ముత్తూట్ దోపిడీ కోసం సైతం జైలు పరిచయాలనే ఉపయోగించుకున్నాడు. ఇతని వద్ద లభించిన బుల్లెట్లు పోలీసుల వద్ద నుంచే వీరికి చేరి ఉంటాయని సైబరాబాద్ పోలీసులు అనుమానిస్తున్నారు. ముత్తూట్ దోపిడీ యత్నంలో మొత్తం 8మంది సభ్యుల ముఠా పాల్గొనగా గతంలోనే నలుగురు నిందితులు అర్షద్ ఫలుముద్దీన్ ఖాన్, షఫీయుద్దీన్ నవాబుద్దీన్ సయ్యద్, సంతోష్ దశరథ్ వీర్‌కర్, మహ్మద్ దస్తగిర్‌లను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా ఈ దోపిడీ యత్నానికి సూత్రదారి, కరుడుగట్టిన నేరస్థుడు ముంబయి మలాద్ వెస్ట్‌కు చెందిన మహ్మద్ షరీఫ్ అబ్దుల్ ఖాదర్ ఖాద్రి(42)ని అరెస్ట్ చేశారు. మొత్తం దోపిడీ యత్నానికి ఇతనే సూత్రదారి కాగా ఈ ముఠాలో మరో ముగ్గురు నిందితులు రాజేశ్, ఫారుఖ్, షేరుఖాన్‌లు పరారీలో ఉన్నారు.

రాటుదేల్చిన జైలు జీవితం...

ఉత్తరప్రదేశ్‌కు చెందిన షరీఫ్ 20ఏళ్ల క్రితమే ముంబయికి వలస వచ్చాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉండగా, తాజాగా మరో పెళ్లి చేసుకునేందుకు యత్నిస్తున్నట్లు విచారణలో తేలింది. ముంబయికి వచ్చిన కొత్తలో హేర్ కటింగ్ చేస్తూ జీవించిన షరీఫ్ తరువాత స్క్రాప్ వ్యాపారంలోకి ప్రవేశించాడు. ఈ వ్యాపారం చేస్తూనే 2000 సంవత్సరంలో ముంబయిలో దోపిడీకి పాల్పడి థానే సెంట్రల్ జైలుకు వెళ్లాడు. అక్కడ దోపిడీ, దొంగతనాలతో అరెస్టయిన ఫిరోజ్‌తో పరిచయం ఏర్పడింది. జైలులో ఫిరోజ్ నుంచి దోపిడీ మెలుకువలు నేర్చుకున్న షరీఫ్ విడుదలైన తరువాత కూడా తరచూ జైలుకు వెళ్లి ఫిరోజ్‌ను కలిసేవాడు. అతని సూచనల మేరకు సర్దార్‌సింగ్ అనే ఆయుధాల సరఫరా చేసే వక్తిని కలిశాడు. ఈ సమయంలోనే తనకు స్నేహితుడిగా మారిన అర్షద్‌తో పాటు మరికొంత మందితో కలిసి 2008లో మహారాష్ట్ర నందుర్‌బార్‌లో ఓ బంగారం దుకాణంలో దోపిడీ చేసి 1కిలో బంగారం ఎత్తుకెళ్లారు. ఈ కేసులో అక్కడి పోలీసులు ఈ ముఠా మొత్తాని అరెస్ట్ చేయగా షరీఫ్‌కు 7ఏళ్ల జైలు శిక్ష పడింది. దుళై జైలుకు వెళ్లిన షరీఫ్‌కు అక్కడ దొంగనోట్ల కేసులో అరెస్టై శిక్ష అనుభవిస్తున్న షఫీతో పరిచయం ఏర్పడింది. ఈ జైలులో షరీఫ్ దురుసు ప్రవర్తన కారణంగా పోలీసులు ఇతన్ని నాసిక్ జైలుకు తరలించగా అక్కడి నుంచి 2014లో విడుదలయ్యాడు. విడుదలైన అనంతరం షేరుఖాన్ అనే వ్యక్తిని కలిసి 35వేల రూపాయలతో ఒక 9ఎంఎం, ఒక 7.5ఎంఎం ఫిస్తోళ్లను, బుల్లెట్లను కొనుగోలు చేశాడు. వాటిని ఉపయోగించి అక్కడే పరీక్షించి తెచ్చుకున్నాడు.



పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు షరీఫ్, వివరాలు వెల్లడిస్తున్న కమీషనర్ సందీప్ శాండిల్యా

ముత్తూట్ దోడిపీకి పథకం

కాగా ఫిస్తోళ్ల కొనుగోలు అనంతరం ముత్తూట్‌లో దోడిపీ చేయాలని పథకం వేసిన షరీఫ్ ఇందుకోసం ఓ గ్యాంగ్‌ను తయారు చేశాడు. ఇందులో దుళై జైలులో పరిచయం అయిన షఫీతో పాటు మరో 6గురు సభ్యులు ఉన్నారు. షరీఫ్ ఆదేశాల మేరకు గ్యాంగ్ సభ్యులు గుజరాత్‌లో ఓ టవేరా వాహనాన్ని దొంగిలించారు. దోపిడీ కోసం పలు రాష్ట్రాల్లో తిరిగిన వీరు చివరికి హైదరాబాద్‌లో దోపిడీ చేయాలని నిర్ణయించారు. అనంతరం పలుమార్లు హైదరాబాద్‌కు వచ్చి మైలార్‌దేవ్‌పల్లి ముత్తూట్ కార్యాలయంలో దోపిడీ చేయాలని నిర్ణయించి రెక్కీ నిర్వహించారు. ఇందులో భాగంగా జూలై 4వ తేదీన షరీఫ్, అర్షద్‌లు ఫిస్తోళ్లతో, మిగిలిన 6గురు ముఠా సభ్యులు ఆయుదాలతో ముత్తూట్‌పై దాడి చేసి దోపిడీకి యత్నించారు. కానీ సిబ్బంది కేకలు వేయడం, సైరన్ మోగడంతో వీరి ప్రయత్నం విఫలం కావడంతో అక్కడి నుంచి పారిపోయారు. ఈదోపిడీ కోసం షరీఫ్ మొత్తం 3లక్షల రూపాయలు ఖర్చు పెట్టినట్లు విచారణలో వెల్లడించగా, ఇతని వద్ద లభించిన బుల్లెట్లు పోలీసుల నుంచే సరఫరా అయి ఉంటాయని సైబరాబాద్ పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. షరీఫ్‌తో పాటు దోపిడీకి యత్నించిన అర్షద్, షఫీయుద్దీన్, సంతోష్ దశరథ్, మహ్మద్ దస్తగిరిలను జూలై 21వ తేదీన సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేయగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ప్రధాన నిందితుడు షరీఫ్‌ను అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులను కమీషనర్ అభినందించారు.

ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో అరుదైన ఘటన

ఒక్కడే పరుగెత్తి ఫైనల్‌కు అర్హత

జావెలిన్ త్రోలో ఫైనల్‌కు చేరిన భారత క్రీడాకారుడు దావీందర్ సింగ్




ఇసాక్ మక్వాలా

లండన్: ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఓ అరుదైన సంఘటన చోటు చేసుకుంది. పురుషుల 200 మీటర్ల పరుగు పందెంలో బోట్స్‌వానా స్ప్రింటర్ ఇసాక్ మక్వాలా ఒక్కడి కోసం హీట్స్ నిర్వహించారు. అసలు హీట్స్ ముగిసిన రెండు రోజుల తర్వాత అదీ సెమీస్‌కు రెండు గంటల ముందు. వివరాల్లోకి వెళితే షెడ్యూల్ ప్రకారం సోమవారం నిర్వహించిన హీట్స్-5లో మక్వాలా బరిలోకి దిగాల్సి ఉంది. అయితే నోరోవైరస్ కారణంగా అతను గ్యాస్ట్రో ఎంటరైటిస్‌కు గురయ్యాడు. దీంతో రేసు నుంచి వైదొలిగాడు. అంతేకాదు ఈ వ్యాధి సోకిన వారిని పోటీలకు దూరంగా ఉంచారు. వారందరినీ ఓ హోటల్‌లో ఉంచి వైద్య చికిత్స అందిస్తున్న నిర్వాహకులు 48 గంటలు అబ్జర్వేషన్‌లో పెట్టారు. అయితే మక్వాలా అబ్జర్వేషన్ సమయం బుధవారం మధ్యాహ్నంకు పూర్తికావడంతో అతను ఫిట్‌గా ఉన్నాడని డాక్టర్లు సర్టిఫికెట్ ఇచ్చారు. 400 మీటర్ల ఫైనల్లో పోటీ పడేందుకు అతడు ఫిట్‌గా ఉన్నప్పటికీ నోరోవైరస్ బాధితుడు కావడంతో అంతర్జాతీయ అథ్లెటిక్స్ సంఘాల సమాఖ్య (ఐఏఏఎఫ్) అతడిని ఫైనల్‌కు అనుమతించలేదు. 400 మీటర్ల ఫైనల్ ముందు వార్మప్ ట్రాక్ దగ్గరకు వచ్చిన మక్వాలా నాపై కుట్ర జరిగింది. అది చేసింది, బ్రిటనా, ఐఏఏఎఫా అనేది తేలాలి అని ఆరోపించాడు. మరోవైపు రెండురోజుల్లో అతడి శరీరంలోని వైరస్ నశించడంతో బోట్స్‌వానా అథ్లెటిక్స్ సమాఖ్య ఈవిషయాన్ని ఛాంపియన్‌షిప్ నిర్వాహకుల దృష్టికి తీసుకురావడంతో రేసును నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సెమీస్‌కు అర్హత సాధించాలంటే ఈ రేసును 2.53 సెకన్ల టైమింగ్‌లో పూర్తిచేయాలని మక్వాలాకు లక్ష్యాన్ని నిర్దేశించారు. హీట్స్‌లో తనకు కేటాయించిన ఏడో నంబర్ లైన్‌లో ఒంటరిగా పరుగెత్తిన మక్వాలా 20.20 సెకన్లలో రేసును ముగించాడు. ఆ తర్వాత రెండు గంటల్లోనే జరిగిన సెమీస్‌లో మిగతా అథ్లెట్లతో పోటీ పడిన అతడు 20.14 సెకన్లలో రేసును పూర్తి చేసి రెండో స్థానంతో ఫైనల్‌కు చేరాడు.

జావెలిన్ త్రోలో ఫైనల్‌కు చేరిన భారత క్రీడాకారుడు దావీందర్ సింగ్: ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన జావెలిన్ త్రోయర్ దావీందర్ సింగ్ కంగ్ ఫైనల్స్‌కి అర్హత సాధించి చరిత్ర సృష్టించాడు. భారత్‌కు చెందిన ఓ జావెలిన్ త్రోయర్ ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్స్‌కు అర్హత సాధించడం ఇదే తొలిసారి. దావీందర్ సింగ్ జావెలిన్‌ను 83 మీటర్లు విసిరి ఫైనల్‌కి అర్హత సాధించాడు. తొలి ప్రయత్నంలో 82.22 మీటర్లు, రెండో ప్రయత్నంలో 82.14 మీటర్లు విసిరి విఫలమైన దావీందర్ సింగ్ మూడో ప్రయత్నంలో నిర్వాహకులు నిర్దేశించిన 83 మీటర్లు దాటడంతో అతడు ఫైనల్‌కి అర్హత సాధించాడు. ఫైనల్‌లో గ్రూప్-ఏ నుంచి 5గురు, గ్రూప్-బి నుంచి 7గురు మొత్తం 12మంది ఫైనల్‌కి అర్హత సాధించారు. మరోవైపు ఇదే ఈవెంట్‌లో భారత్‌కు చెందిన మరో జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఫైనల్‌కి అర్హత సాధించలేకపోవడం విశేషం. ఈవెంట్ అనంతరం దావీందర్ సింగ్ మీడియాతో మాట్లాడాడు. నేను బరిలో దిగే సమయానికి నీరజ్ ఫైనల్‌కి అర్హత సాధించలేదని తెలిసింది. ఎలాగైనా ఫైనల్‌కి అర్హత సాధించాలని అప్పుడే నిర్ణయించుకున్నాను. దేశానికి ఏదైనా చేయాలి.

గతంలో ఏ ఇండియన్ అందుకోలేని ఘనత ఇప్పుడు నేను అందుకున్నాను. ఇదంతా దేవుడి దయ అని అన్నాడు. గత 3-4 నెలలుగా పోటీల్లో పాల్గొంటూనే ఉన్నాను. శిక్షణ పొందేందుకు కూడా సమయం దొరకలేదు. త్వరలో కోచ్ వద్దకు వెళ్లి తనలోని బలహీనతలను అతడితో చర్చిస్తా. గతంలో జరిగిన ఛాంపియన్ షిప్స్‌లో 82.26 మీటర్లు జావెలిన్ విసిరిన నీరజ్ చోప్రా తప్పకుండా ఫైనల్‌కు అర్హత సాధిస్తాడని భావించా అని అన్నాడు. మరో రెండేళ్లపాటు అతడు వేచి చూడాల్సిందే. గ్రూప్ బిలో ఎక్కువ మంది త్రోయర్లు అర్హత మార్కుని అందుకున్నారు. నిజానికి ఈ ఏడాది మేలో ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ పోటీలు జరిగే సమయంలో కుడి భుజానికి గాయమైంది. ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాను. ఫైనల్‌లో మెరుగైన ప్రదర్శన చేసి దేశానికి పతకం అందిస్తాను అని దావీందర్ సింగ్ తెలిపాడు.



దావీందర్ సింగ్



ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పించిన ఒలింపిక్ టాస్క్‌ఫోర్స్

న్యూఢిల్లీ: రానున్న మూడు ఒలింపిక్స్‌లో భారత్ మెరుగ్గా రాణించాలంటే ఏం చేయాలో సూచిస్తూ, ఒలింపిక్ టాస్క్‌ఫోర్స ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పించింది. బ్యాట్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, హాకీ జట్టు మాజీ కెప్టెన్ వీరెన్ రస్కిన్హా, కేంద్ర క్రీడల శాఖ కార్యదర్శి ఇంజేటీ శ్రీనివాస్‌ఉక తమన నివేదికను సమర్పించారు. రియో ఒలింపిక్స్ ముగిశాక ప్రధాని నరేంద్ర మోడీ 8మంది సభ్యులో ఈ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. తీసుకోవాల్సిన ముఖ్య చర్యలు, కార్యనిర్వాహక అంశాలు, మెయిన్ రిపోర్ట్ అని మూడు విభాగాలుగా ఈనివేదిక రూపొందించింది. వివిధ క్రీడాంశాల్లో ఏయే సమస్యలు ఎదురవుతున్నాయి. కోచ్‌లు, సదుపాయాలు, ప్రతిభావంతులు అన్వేషణ, విదేశీ కోచ్‌ల ఆవశ్యకత, ఇలా పలు అంశాలపై టాస్క్‌ఫోర్స దృష్టి పెట్టింది. 2020 టోక్యో ఒలింపిక్స్, పారాలింపిక్ గేమ్స్‌లను దృష్టిలో ఉంచుకొని, దీర్ఘకాలిక లక్ష్యంతో ఒలింపిక్ టాస్క్‌ఫోర్స్ తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శుక్రవారం ట్వీట్ చేసింది.

భారత జట్టులో ఫాస్ట్ బౌలర్లకు కొరత లేదు : కపిల్ దేవ్



న్యూఢిల్లీ: ప్రస్తుత భారత క్రికెట్ జట్టులో ఫాస్ట్ బౌలర్లకు కొరత లేదని భారత క్రికెట్ మాజీ సారథి కపిల్ దేవ్ అన్నారు. పేసర్ల వల్లే భారత జట్టు వరుసగా 8 టెస్టు సిరీస్‌లలో విజయం సాధిం చగలిగిందని ఆయన తెలిపారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా లాంటి దిగ్గజ స్పిన్నర్లతో ప్రస్తుత భారత జట్టు ఎంతో పటిష్టంగా ఉంది. ఉమేశ్ యాదవ్ లాంటి బౌలర్ మేము ఆడే సమయంలో లేదు. నాణ్యమైన బౌలర్లతో ప్రస్తుత భారత జట్టు మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానన్నారు.

ఫిట్‌నెస్ పరీక్షలు ముగిశాయి

లంక పర్యటనకు సిద్ధమైన ధోనీ, రైనా



కొలంబో: ఆగస్టు 20 నుంచి భారత్-శ్రీలంక జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. వన్డే సిరీస్‌లో పాల్గొనబోయే భారత జట్టుని ఆదివారం సెలెక్టర్లు ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే వన్డే సిరీస్‌కు జడేజా, అశ్విన్, మహ్మద్ షమికి బిసిసిఐ విశ్రాంతి ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ పరిమిత ఓవర్ల క్రికెట్‌కి పరిమితమయ్యాడు. దీంతో లంకతో జరిగే వన్డే సిరీస్‌కు ధోనీ, సురేస్ రైనా, కేదార్ జాదవ్ పూర్తి ఫిట్‌నెస్ సాధించారు. రైనా తన చివరి వన్డేని 2015 అక్టోబర్‌లో దక్షిణాఫ్రికాపై ఆడాడు. ఐదు వన్డేల సిరీస్‌లో ఎవరు చోటు దక్కించుకున్నారో తెలియాలంటే ఆదివారం వరకు వేచి చూడాల్సిందే.

వ్యూహ..ప్రతివ్యూహాలతో ఇరు జట్లు



85 ఏళ్లలో సాధించలేని రికార్డుపై కన్నేసిన కోహ్లీ సేన

పరువు నిలుపుకోవాలని లంక

నేటి నుంచి భారత్-శ్రీలంక మూడో టెస్టు

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్-శ్రీలంక జట్ల మధ్య చివరిదైన మూడో టెస్టు శనివారం ప్రారంభం కానుంది. శ్రీలంకతో టెస్టు సిరీస్‌ను గెలిచి మంచి ఊపు మీదున్న భారత క్రికెట్ జట్టు ఈ టెస్టులో విజయం సాధిస్తే సరికొత్త రికార్డుని సాధిస్తుంది. మూడు టెస్టుల సిరీస్‌ను వైట్ వాష్ చేసి అరుదైన ఘనతను సొంతం చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. అయితే ఇప్పటికే రెండు టెస్టుల్లో ఓడిపోయిన శ్రీలంక మూడో టెస్టులో గెలిచైనా పరువు నిలబెట్టుకోవాలని భావిస్తోంది. క్లీన్‌స్వీప్ చేయాలని భారత్, పరువు నిలుపుకోవాలని శ్రీలంక వ్యూహ, ప్రతివ్యూహాల్లో ఉన్నాయి.

85ఏళ్లలో సాధించలేని రికార్డుపై కన్నేసిన భారత్: పల్లెకలె వేదికగా జరిగే ఈ మూడో టెస్టులో కోహ్లీసేన విజయం సాధిస్తే విదేశాల్లో మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన జట్టుగా నిలుస్తుంది. భారత్ జట్టు తన 85 ఏళ్ల టెస్టు చరిత్రలో విదేశాల్లో మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన దాఖలాలు లేవు. ఆ రికార్డును ఇప్పుడు కోహ్లీ సేన తన ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ప్రస్తుతం ఆఘనతను సాధించేందుకు భారత జట్టు కసరత్తులు చేస్తోంది. శనివారం 10గం.లకు పల్లెకెల ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్-శ్రీలంక జట్ల మధ్య మూడో టెస్టు ఆరంభం కానుంది. ఇదిలా ఉంచితే మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా ఇప్పటికే తొలి రెండు టెస్టుల్లో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. గాలె వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత 304 పరుగుల తేడాతో విజయం సాధించగా, కొలంబోలో జరిగిన రెండో టెస్టులో ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇంకో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇప్పటికే సిరీస్‌ను గెలిచిన పక్షంలో మూడో టెస్టులో రిజర్వ్ బెంచ్‌ను పరీక్షించాలని కోచ్‌తోపాటు కెప్టెన్ కోహ్లీ చూస్తున్నాడు. ఇప్పటికే సస్పెన్షన్ కారణంగా రవీంద్ర జడేజా మూడో టెస్టుకి దూరం కాగా, అతని స్థానంలో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో ప్రధాన స్పిన్నర్ అశ్విన్‌కు జతగా కుల్దీప్ స్పిన్ విభాగాన్ని పంచుకునే అవకాశాలు ఉన్నాయి. ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యా స్థానంలో భువనేశ్వర్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. ఒకవేళ హార్థిక్ పాండ్యాకు తుది జట్టులో కొనసాగిస్తే మాత్రం కుల్దీప్‌కు చోటు కష్టం. ఇక్కడ స్పెషలిస్టు సీమర్‌ను ఆడించేందుకు కోహ్లీ మొగ్గు చూపుతున్నారు.

పరువు నిలుపుకోవాలని లంక: వరుసగా రెండు టెస్టుల్లో ఓడిపోయి సిరీస్ చేజార్చుకున్న శ్రీలంక కనీసం చివరి టెస్టులోనైనా గెలిచి సొంతగడ్డపై పరువు నిలుపుకోవాలని ఆశిస్తోంది. జట్టులోకి ఇద్దరు పేస్ బౌలర్లని తీసుకుంది. కొలంబో టెస్టులో గాయపడిన గుణతిలక, రంగనా హెరాత్ స్థానంలో చమీర, లాహిరు గామేజ్‌ని మూడో టెస్టు కోసం తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

శ్రీలంక తరుపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా ఉన్న సీనియర్ స్పిన్నర్ హెరాత్ వెన్నునొప్పితో దూరమవడం ఆజట్టుని ప్రస్తుతం కంగారు పెడుతోంది. గంటకి 140కి.మీ వేగంతో బంతులు విసిరే చమీరా, గత ఏడాది ఇంగ్లాండ్‌తో సిరీస్ అనంతరం వెన్నునొప్ప కారణంగా జట్టుకి కూడా టీమిండియాపై ప్రయోగించనున్నట్లు తెలుస్తోంది. కొత్త బౌలర్ బౌలింగ్‌ను అర్థం చేసుకునేందుకు కొంత సమయం పడుతుంది. ఇప్పటికే ముగిసిన రెండు టెస్టుల్లోనూ భారత్ తొలి ఇన్నింగ్స్‌లోనే 600 పైచిలుకు పరుగులు చేసిన విషయం తెలిసిందే.



దూరమయ్యాడు. అనంతరం దక్షిణాఫ్రికా పర్యటనకి ఎంపికైనా, నిలకడగా ప్రదర్శన చేయలేకపోవడంతో మళ్లీ జట్టులో చోటు కోల్పోయాడు. అతని వేగం తగ్గిందని, ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదనే కారణాలతో శ్రీలంక అతడ్ని పక్కన పెడుతూ వచ్చింది. అయితే చివరి టెస్టులో అతడికి అవకాశమిచ్చి భారత్ బ్యాట్స్‌మెన్‌కి షాకివ్వాలని లంకేయులు వ్యూహం రచిస్తున్నారు. అతనితో పాటు ఇంతవరకు ఒక టెస్టు కూడా ఆడని ఫాస్ట్ బౌలర్ లాహిరు గామేజ్‌ని

భారత జట్టు: విరాట్ కోహ్లీ (కెప్టెన్), శిఖర్ దావన్, కెఎల్ రాహుల్, ఛటేశ్వర పుజారా, అజింక్యా రహానె, రవిచంద్రన్ అశ్విన్, వృద్ధిమాన్ సాహా (వికెట్ కీపర్), ఉమేశ్‌యాదవ్, భువనేశ్వర్ కుమార్, మహ్మద్‌షమీ, కుల్దీప్ యాదవ్ లేదా అక్షర్ పటేల్

శ్రీలంక: దినేష్ ఛండీమాల్ (కెప్టెన్), దిముత్ కరుణరత్నె, ఉపుల్ తరంగా, కుశాల్ మెండిస్, మాథ్యూస్, నిరోషన్ డిక్‌వెల్లా (వికెట్ కీపర్), ధనుంజయ డిసిల్వా, దిల్రువన్ పెరీరా, రంగనా హెరాత్, మలిందా పుష్పకుమార, నువాన్ ప్రదీప్.

సెలెక్టర్లకు రివార్డు ఇవ్వడాన్ని తప్పుపట్టిన మాజీ కోచ్ మదన్‌లాల్



న్యూఢిల్లీ: మంచి జట్లను ఎంపిక చేశారన్న కారణంతో భారత మహిళా, పురుష క్రికెట్ జట్టు సెలెక్టర్లకు రూ.15లక్షల నగదు ప్రోత్సాహకాలను అందజేయడాన్ని టీమిండియా మాజీ ప్లేయర్, కోచ్ మదన్‌లాల్ తప్పు పట్టారు. సెలెక్టర్లు ఉన్నదే మంచి జట్లను ఎంపిక చేయడానికేనని అన్నారు. అలాంటిది వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలివ్వాల్సిన అవసరం ఏముందని మదన్‌లాల్ ప్రశ్నించాడు. ఉత్తమ జట్లను ఎంపిక చేసేందుకు సెలెక్టర్లు నజరానాలు ఇచ్చినట్లు చది ఆశ్చర్యపోయా. వాళ్ల బాధ్యతమే ఉత్తమ జట్లను ఎంపిక చేయడమే తప్ప చెత్త జట్లను కాదు అని ట్విట్లర్‌లో పోస్టు చేశాడు. అయితే మదన్ లాల్ చేసిన వ్యాఖ్యల పట్ల బిసిసిఐ అధికారి ఒకరు తప్పు పట్టారు. భారత జట్టు మెరుగైన ప్రదర్శన చేసినప్పుడు ఆటగాళ్లతో పాటు సెలెక్టర్లకు కూడా ప్రోత్సాహకాలు అందించిన సందర్భాలు గతంలో కూడా ఉన్నాయని ఆయన అన్నారు. బుధవారం జరిగిన బిసిసిఐ ఆఫీస్ బేరర్లు, క్రికెట్ పరిపాలకుల కమిటీ సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ కప్‌లలో ఫైనల్‌కు చేరుకున్న పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేసిన సెలెక్టర్లకు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వాలని తీర్మానించిన సంగతి తెలిసిందే. సెలక్షన్ కమిటీలో ఒక్కో సభ్యుడికి రూ.15లక్షల చొప్పున నజరానా అందజేయనున్నారు. మంచి జట్లను ఎంపిక చేసినందుకే వాళ్లకు ఈ బహుమతి అని సిఓఏ సభ్యురాలు డయానా ఎడుల్జీ తెలిపింది.

డబ్ల్యుహెచ్‌ఓ అంబాసిడర్‌గా మిల్కాసింగ్



న్యూఢిల్లీ: ఫ్లయింగ్ సిక్కు మిల్కా సింగ్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) గుడ్‌విల్ అంబాసిడర్‌గా నియమించింది. ఆగ్నేయాసియా ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తునందుకు గాను ఆయనకు ఈ గుర్తింపు ఇస్తున్నట్లు పేర్కొంది. గుడ్‌విల్ అంబాసిడర్‌గా ఆయన..ఈ ప్రాంతంలో అసంక్రామిక వ్యాధులను క్రీడలు, వ్యాయామాల ద్వారా తగ్గించే కార్యాచరణలో పాల్గొంటారని తెలిపింది. ఆరోగ్యంగా జీవించేందుకు క్రీడలు, వ్యాయామాలు ఎంతగానో దోహదం చేస్తాయనేందుకు 80ఏళ్ల మిల్కాసింగ్ ఒక మంచి ఉదాహరణ అని సంస్థ పేర్కొంది. ఆగ్నేయాషియా ప్రాంతంలో అసంక్రామిక వ్యాధుల కారణంగా ఏటా 8.5మిలియన్ల మంది చనిపోతున్నారని డబ్ల్యుహెచ్‌ఓ పేర్కొంది. ఈ ప్రాంతంలో 70 శాతం బాలురు, 80శాతం బాలికలు ఎటువంటి ఆటలు, శారీరక వ్యాయామాలు చేయడం లేదని వివరించింది. మిల్కా సింగ్ కృషితో ఈప్రాంతంలో వ్యాయామాలు, ఆటలపై అవగాహన పెరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేసింది. ఆగ్నేయాసియా దేశాల్లో ఆట స్థలాల అభివృద్ధి, పౌరులు వ్యాయా మం చేసుకు నేందుకు, ఆటలు ఆడుకునేందుకు తగిన పరిస్థితులు కల్పించేలా ప్రభుత్వాలను కోరనున్నట్లు వెల్లడించింది.

యు ముంబాపై గుజరాత్ ఫర్చ్యూనెజియెంట్స్ విజయం

అహ్మదాబాద్: ప్రోకబడ్డీ లీగ్ 5వ సీజన్‌లో భాగంగా శుక్రవారం గుజరాత్ ఫర్చ్యూనెజియెంట్స్- యు ముంబా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ గుజరాత్‌జట్టు ముంబయిపై 39-21 తో విజయం సాధించింది. గుజరాత్ జట్టు 19 రైడ్ పాయింట్లు, 13టాకిల్ పాయింట్లు, 6 ఆల్ అవుట్ పాయిం ట్లు, ఒక అదనపు పాయింట్ సాధించగా ముంబయి జట్టు 13 రైడ్ పాయింట్లు, 5టాకిల్ పాయింట్లు, 3అదనపు పాయింట్లు సాధించింది. గుజరాత్ జట్టులో రోహిత్ గులియా 9 పాయింట్లు, సచిన్ 8పాయింట్లు సాధించగా ముంబయి జట్టులో కుల్దీప్ సింగ్, అనూప్ కుమార్‌లో చెరో నాలుగు పాయింట్లు సాధించారు. గుజరాత్ జట్టు మ్యాచ్ ప్రారంభం నుంచి ఆధిపత్యం సాధించింది. తొలి అర్ధభాగంలో గుజరాత్ 20పాయింట్లు సాధించగా, ముంబయి కేవలం 6పాయింట్లు సాధించింది. మలిఅర్ధభాగంలో గుజరాత్ 19పాయింట్లుసాధించగా, ముంబయి 15పా యింట్లుసాధించింది. దీంతో గుజరాత్18పాయింట్లతో విజయం సాధించింది.

అమెరికా వేదికగా మహిళల టీ20 క్రికెట్ పోటీలు

2018లో మహిళల వరల్డ్ టీ20

వాషింగ్టన్: 2018నవంబర్‌లో మహిళల వరల్డ్ టీ20 జరగనున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీని వెస్టిండీస్‌తో సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చేందుకు అమెరికా తొలిసారి ముందు కొచ్చింది. ఈమేరకు ఐసిసి నిర్వాహకులు తాజాగా వెల్లడించారు. దీనికి సంబంధించిన వివరాలను ఐసిసి అమెరికన్స్ డెవలప్‌మెంట్ మేనేజర్ జానీ గ్రేవ్, క్రికెట్ వెస్టిండీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఫరా గోర్సీ వెల్లడించారు. టోర్నీలో భాగంగా వీలైనన్ని ఎక్కువ మ్యాచ్‌లను ఫ్లోరిడాలోని లాడెర్‌హిల్ మైదానంలో నిర్వహిస్తామని తెలిపారు. ఇదే మైదానంలో గతంలో కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సిపిఎల్) నిర్వహించారు. ఈటోర్నీని తప్పక విజయవంతం చేస్తామని ఫరా గోర్సీ అన్నారు. అమెరికాలో ఎంతో మంది మహిళా క్రికెటర్లు ఉన్నారు. యూఎస్ఏ పేరుతో జట్టు కూడా ఉంది. అయినప్పటికీ అమెరికాలో క్రికెట్‌ను అభివృద్ధి చేయాల్సి ఉం దన్నారు. ఇందులో భాగంగా తాము వెస్టిండీస్‌తో కలిసి మహిళల ప్రపంచ టీ20 టోర్నీని నిర్వహించాలని భావించామని, జూన్‌లోనే ఐసిసిని సంప్రదింపులు జరిపామని ఫరా అన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.

ఆర్టీసీలో విరమణ వయస్సును 60కి పెంచాలి : ఎస్‌డబ్ల్యుఎఫ్

హైదరాబాద్, అగస్టు 11, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ)లో పనిచేస్తున్న కార్మికుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ఆర్టీసీ ఎండి పూనం మాలకొండయ్యకు వినతి పత్రం సమర్పించినట్లు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కె జిలానీభాష, సిహెచ్ సుందరరావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులకు 60 సంవత్సరాల పదవీ విరమణ వయస్సును అమలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లతోపాటు ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులకు కూడా దీన్ని వర్తింపచేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల వయోపరిమితిని 60 ఏళ్లకు పెంచాలని తమ సంఘం జూన్ 2004 నుండి ప్రభుత్వంపై వత్తిడి తెస్తోందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 60 ఏళ్లకు పెంచడాన్ని తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ కార్మికులకు దీన్ని అమలు చేయడంలో జాప్యం చేస్తే కార్మికుల్లో తీవ్రమైన అసంతృప్తి, గందరగోళం నెలకొంటుందని, వీటిని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ ఆర్టీసీ సర్వీస్ రెగ్యులెషన్స్ 1964లోని క్లాజు 6(1ఎ)ను సవరించి వెంటనే తగు ఆదేశాలు ఇవ్వాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిలాని, సుందరయ్యలు డిమాండ్ చేశారు.

మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు 16న సిఎం శంకుస్థాపన



హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: వరంగల్ చరిత్ర మారే మరోఘట్టానికి తెరలేవనుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. స్థానికులకు ఉద్యోగం, నేతన్నకు ఉపాధినిచ్చే భారీ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను ఈ నెల 16వ తేదీన ఉదయం ప్రారంభించనున్నారని తెలిపారు. ఉదయం 11 గంటలకు సీఎం చేతులమీదుగా పార్క్‌కు శంకుస్థాపన జరగనుందన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం, సంగెం మండలాల మధ్య ఈ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దాదాపు 1,150కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణమయ్యే పార్క్‌కు 11,500 కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసినట్లు చెప్పారు. పెట్టుబడులతో పాటు పార్క్ ద్వారా 1,13,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. తెలంగాణ నుంచి బతుకుదెరువు కోసం వలస వెళ్ళిన చేనేత కార్మికులు స్వరా ష్ట్రానికి తిరిగి వచ్చే అవకాశం ఈ పార్క్ కల్పించనుందన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా సీఎం ఇచ్చిన హామీ మేరకు ఈ పార్క్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పార్క్‌లో పెట్టుబడులు పెట్టే ఔత్సాహికులకు అత్యంత వేగంగా వసతులు కల్పించి, వారి పనులు ప్రారంభించేందుకు వెసులుబాటు కల్పించేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్క్ ఏర్పాటుకు 190 ఎకరాలు సేకరించినట్లు చెప్పారు. ఇందుకోసం ముందుకు వచ్చిన రైతులు, చొరవ తీసుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులుకు ఉప ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ పార్క్‌కు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయడానికి అంగీకరించినందుకు కడియం కృతజ్ఞతలు తెలిపారు.

బంగారు తెలంగాణ సాధనకు ఉద్యోగులు కీలకపాత్రను నిర్వహించాలి: నాయిని



హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: త్యాగాలతో ఉద్యమం నడిపి తెలంగాణ తెచ్చుకున్నామని... తెచ్చుకున్న తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేసుకునేందుకు అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు కీలక మైన పాత్రను నిర్వహించారని తెలిపారు. బంగారు తెలంగాణను నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రజలంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇందులో కూడా ఉద్యోగులు కీలకమైన పాత్రనే నిర్వహిం చాలని సూచిచారు. నాన్ గజిటెడ్ ఉద్యోగులు శుక్రవారం సచివాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డితో పాటు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ సచివాలయ ఉద్యో గులు రాష్ట్రానికే ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేం దర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ఉద్యోగులకు ఫైళ్ళు రాయోస్తా దానే విమర్శలు ఎదుర్కొన్నామన్నారు. కానీ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మూడేళ్లల్లో మన పనితనాన్ని నిరూపించుకున్నా మన్నారు. ఉద్యోగుల పనితనం మీదనే ప్రభుత్వానికి పేరు వస్తుందని స్పష్టం చేశారు.

విక్రం గౌడ్ బెయిల్ పిటిషన్ తిరస్కరణ

కాల్పుల ఘటనలో ముగిసిన నిందితుల విచారణ

చంచల్‌గూడ జైలుకు తరలింపు

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు విక్రంగౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనలో ప్రధాన నిందితుడుగావున్న విక్రంగౌడ్‌కు నాంపల్లి కోర్టు బెయిలు మరోమారు నిరాకరించింది. విక్రంగౌడ్‌కు కోర్టు బెయిలు నిరాకరించడం ఇది రెండవసారి. ఈ ఘటన జరిగిన రెండవరోజే ఇదంతా నాటకమని పోలీసులు తేల్చడం తెలిసిందే. దీని తరువాత ఈ కేసులో నింది తులుగా తేలిన వున్న నందకుమార్ అలియాస్ నందు, గోవింద్ రెడ్డి, షేక్ అహ్మద్ ఖాన్, రయీస్ ఖాన్, బాబూ జాన్‌లను బంజారాహిల్స్ పోలీసులు మొదట అరెస్టు చేసి ఆసుపత్రిలో వున్న విక్రం గౌడ్‌ను మరుసటి రోజు అరెస్టు చేశారు. వీరిని చంచల్‌గూడ జైలుకు తరలించిన తరువాత దీనిపై మరింత లోతుగా విచారించేందుకు అందరిని కస్టడీలోకి తీసుకున్నారు. ఇందులో విక్రం గౌడ్‌ను ఒక రోజు మిగతా వారిని మూడు రోజుల పాటు విచారించారు. విక్రంగౌడ్‌ను బుధవారం విచారించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మిగతా ఐదుగురిని శుక్రవారం వరకు విచారించి కాల్పుల ఘటనలో అసలు ఏం జరిగిందనే కోణంలో విచారించి కీలక ఆధారాలు సేకరించారు. వీరిని శుక్రవారం సాయంత్రం చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా విక్రంగౌడ్ తనకు బెయిలు ఇవ్వాలని గురువారం పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారించిన నాంపల్లి కోర్టు శుక్రవారం దీనిని డిస్మిస్ చేసింది.

బ్యాంకులను కోట్లాది రూపాయలు ముంచిన నేరగాడి పట్టివేత

సిసిఎస్‌కు చిక్కి 20కి పైగా కేసుల్లో నిందితుడు బషీద్

హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త: ఒకటి కాదు, రెండు కాదు 20కి పైగా కేసులు. అన్నీ చీటింగ్‌కు సంబంధించినవే. తప్పుడు పత్రాలు తయారు చేయడం, తగా దాల్లో వున్న ఆస్తుల పత్రాలను మార్చడం వీటిని బ్యాంకుల్లో తనఖా పెట్టి గోల్‌మాల్ కంపెనీల పేరిట కోట్లాది రూపాయలను రుణంగా పొందడం ఆనక బ్యాంకులను ముంచుతున్న హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన షేక్ బషీద్ (42) అనే బడా నేరగాడు, ఛీటర్‌ను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. షేక్ బషీ ద్‌తో పాటు విమల్ గోయల్ మరికొందరు కలిసి ఒక ముఠాగా ఏర్పడి తప్పుడు పత్రాలు తయారు చేయడం, గొడవల్లో వున్న ఇతరుల ఆస్తులను తారుమారు చేసి తమ విగా చెప్పుకోవడంలో దిట్టగా పేరుగాంచారు. దీని తరువాత ఈ పత్రాలతో ఆయా ప్రాంతాలలోని బ్యాంకుల నుంచి 25 లక్షల రూపాయల నుంచి రెండు కోట్ల రూపాయల వరకు రుణాలు పొందడం, ఇందుకోసం ఊరూపేరూ లేని కంపెనీలను కాగితాలపై తయారు చేసి, చివరగా బిచాణా ఎత్తి వేయడం ఈ ముఠాకు వెన్నతో పెట్టిన విద్య. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల బ్యంక్ ఆఫ్ బరోడా నుంచి రెండు కోట్ల రూపాయలను ఈ ముఠా తప్పుడు పత్రాలు చూపి రుణంగా పొందింది. ఇందుకుగానూ ఈ ముఠాలోని విమల్ గోయల్‌తో పాటు షేక్ బషీద్ బంరాహిల్స్‌లోని ఒక ఆస్తిని బ్యాంకుకు తనఖా పెట్టాడు. ఈ బ్యాంకులో తన పే రిట వున్నట్లుగా చెప్పిన ఆస్తిని బషీద్ తనఖా పెట్టి క్రెడిట్ క్యాష్ లోన్ కింద రెండు కోట్ల రూపాయలు రుణం పొందాడు. ఇందుకుగానూ విమల్ గోయల్ సహకరించా డు. ఇందుకుగానూ జిఎం జ్వెల్లర్స్ పేరిట ఓ గోల్‌మాల్ సంస్థను బ్యాంకుకు చూపారు. 2013లో జరిగిన ఈ ఉదంతంపై ఏడాది తరువాత బ్యాంకు అధికారులకు అ సలు విషయం తెలిసింది. దీంతో ఆ బ్యాంకు అధికారులు 2014లో సిసిఎస్‌కు ఫిర్యాదు చేయగా దీనిపై బషీద్, విమల్ గోయల్‌తో పాటు మరికొందరిపై సిసిఎస్ పో లీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. దీనిపై విచారించిన సిసిఎస్ పోలీసులు అప్పట్లోనే విమల్ గోయల్‌తో పాటు మరికొందరు నేరగాళ్లను అరెస్టు చేయగా ఇంత కాలం పరారీలో వున్న బషీద్ శుక్రవారం దొరికిపోయాడు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఇంటర్ బోర్డుపై కడియం సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సిఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డులో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 30 శాతం అడ్మిషన్లు పెరిగాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. 1600 కాలేజీలకు అప్లియేషన్లకు దరఖాస్తు చేశాయన్నారు. 1250 కాలేజీలకు అనుమతి ఇచ్చామని కడియం తెలిపారు. లోపాలు సరిచేసుకునేందుకు 350 కాలేజీలకు గడువు ఇచ్చామన్నారు. వాసవీ కాలేజీ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వీస్ రూల్స్‌పై టీచర్ ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాలతో సమీక్షించాలని కమిషనర్‌కు డిప్యూటీ సిఎం కడియం ఆదేశించారు.

యుపిలో ఆక్సిజన్ అందక 30 మంది చిన్నారుల మృతి

సిఎం నియోజకవర్గం గోరఖ్‌పూర్‌లో విషాదం

గోరఖ్‌పూర్, ఆగస్టు 11 : ప్రాణవాయువు అందక గత రెండు రోజుల్లో 30మంది చిన్నారులు మరణించిన హృదయవిదారకర ఘటన ఉత్తరప్రదేశ్‌లో జరిగింది. గోరక్‌పూర్‌లోని బిఆర్‌డి ఆసుపత్రిలోని అత్యవసర విభాగంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆక్సిజన్ సరఫరాదారుకు చెల్లించాల్సిన మొత్తాలు ఆసుపత్రి వర్గాలు చెల్లించక పోవటంతో గత వారం రోజులుగా ఆక్సిజన్ నిలిపివేసాడు గుత్తేదారు. ఈ విషయమై తక్షణం స్పందించాల్సిన అధికారులు మీన మేషాలు లెక్కించడంతో వారం రోజులలో సిలెండర్లు ఖాళీ అవ్వటంతో అత్యవసర విభాగంలోని చిన్నపిల్లల వార్డులో చికిత్స పొందుతున్న చిన్నారులకు తగిన ఆక్సిజన్ అందక కేవలం నలభై ఎనిమిది గంటల్లో 30 మంది మరణించారు.

గురువారం 23 మంది, శుక్రవారం 7గురు ప్రాణ వాయువు అందకనే మృతి చెందినట్లు గోరఖ్‌పూర్ కలెక్టర్ రాజీవ్ రౌటేలా మీడియాకు చెప్పారు. ఆక్సిజన్ సరఫరాదారుకు 66 లక్షల రూపాయలకు పైగా ఆసుపత్రి బకాయి పడటం వల్లనే సదరు కంపెనీ సరఫరా నిలిపివేసినట్లు తెలుస్తోందని ఆయన అన్నారు. వీరిలో అనేకమంది మెదడు వాపువ్యాధితో బాధ పడుతున్న వారేనని చెప్పారు. కాగా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఈ తరహా ఘటన జరగటం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

60 లక్షల బకాయితో ఆగిన ఆక్సిజన్ సరఫరా

ఘటనపై యోగి సీరియస్ - విచారణకు ఆదేశాలు



శుక్రవారం గోరక్‌పూర్‌లోని బిఆర్‌డి ఆసుపత్రిలోని అత్యవసర విభాగంలో :ఆక్సిజన్ అందక మృతి చెందిన చిన్నారి

సిఎం వచ్చి వెళ్లినా అంతే...

బుధవారం బిఆర్‌డి ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీకి వచ్చిన యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇక్కడి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పినా అమలు ఆచరణలోనికి రాక పోవటంతో చిన్నారులు ప్రాణాలు పోయినట్లు విమర్శలు వస్తున్నాయి. ఇది ఖచ్చితంగా సర్కారు హత్యేనని, విషయం తెలిసినా ప్రభుత్వం నిధులు విడుదలచేయనందునే ఇది జరిగిందని చెప్పారు. ఈ ఘటనలపై ప్రత్యేక విచారణకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

డబ్బులు చెల్లించాం...

ఆక్సిజన్ సరఫరాదారుకు బకాయిపడ్డ మొత్తంలో రూ 75 లక్షల రూపాయలు చెల్లించామని, అయినప్పటికీ ఆక్సిజన్ సరఫరా కాలదేని బిఆర్డీ మెడికల్ కళాశాల సూపరెంటెండెంట్ మీడియాకు వివరించారు. అత్యవసర విభాగంలో ఉన్న చిన్నారులకు ఆక్సిజన్ సిలెండర్లను ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసామని, చిన్నారుల మృతి ఆక్సిజన్ అందని కారణం అంటూ వస్తున్న కథనాలను ఆయన ఖండించారు. మరోవైపు రాష్ట్ర వైద్య విద్య సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.కె. గుప్తా సైతం ఆసుపత్రిపై వస్తున్న ఆరోపణలను తిరస్కరిస్తూ, మెడికల్ కాలేజీలో ఆక్సిజన్ తయారు చేసుకునే ఏర్పాటు ఉందని సరఫరాలో అంతరాయాలను నిలువరించుకునేందుకు ఇక్కడి నుంచి ఆసుపత్రికి ఆక్సిజన్ సిలెండర్లు తరలివెళ్లియని అన్నారు. అనారోగ్యకారణాలతోనే ఎక్కువ మంది శిశువులు చనిపోయారని. వైద్యపరమైన లోపంలేదని స్పష్టం చేసారు గుప్తా.

కొత్తగా మంజూరైన ఎన్‌హెచ్‌ల పనుల నత్తనడకపై

ప్రభుత్వం అసంతృప్తి!

డిపిఆర్ పనుల జాప్యంపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: రాష్ట్రంలో నూతనంగా సాధించుకున్న జాతీయ రహదారుల పనుల నత్తనడకపై ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. డిపిఆర్ పనుల జాప్యంపై మంత్రి తమ్మల నాగేశ్వరరావు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది కేంద్రం అనుమతించిన ఎన్‌హెచ్ అభివృద్దిసంస్థకు బదిలీ చేసిన 5 రాష్ట్ర రోడ్డపనుల జాప్యంపై సంబందిత అధికారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. తీవ్ర జాప్యం పట్ల ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమీక్షలో అధికారులకు మంత్రి తెలిపారు. శుక్రవారం తుమ్మల నిర్వహించిన ఈసమావేశంలో ఎన్‌హెచ్, సింగరేణి, రాష్ట్ర ఎన్‌హెచ్ విభాగం అధికారిని వసంత, కన్సల్టెంట్స్, ఇతర జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా 15 రోజులో భూసేకరణకు ల్యాండ్‌ప్లాన్ షెడ్యూల్ సిద్ధంచేయాల్సిందిగా తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.

కాగా గత సంవత్సరం కేంద్రం 5 జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు రూ.8 వేల కోట్ల అనుమతులను ప్రకటించిన విషయం తెలిసిందే. వీటిపై గత 6 నెలలుగా కన్సల్టెంట్లు, అధికారులు సరైన పురోగతి సాధించలేకపోయారని, కొన్నిచోట్ల ఇంకా బైపాస్‌లను ఖరారు చేయలేకపోయారని, అసంతృప్తిని ఆయన వ్యక్తం చేశారు. డిపిఆర్‌ల రూపకల్పన పేరిట తీవ్ర జాప్యం జరగిందిన ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రమా దాల నివారణకు రహదారి భద్రతా అంశాలు పొందుపర్చాలని ఆదేశిం చారు. కన్సల్టెంట్ల సంస్థలపై అజమాయిషీ మరింత పకడ్బందీగా ఉండాలని అధికారులు ఆలక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. భూసేకరణ షెడ్యూల్ అందించిన జిల్లా కలెక్టర్లు భూసేకరణ ప్రక్రియ వెంటనే చేపట్టి పనులు త్వరగా మొదలుపెట్టాలని ఆదేశించారు. సంబంధిత జిల్లా కలెక్టర్లు, అధికారులకు, ఇంజినీర్లకు ఎన్‌హెచ్ అధికారులకు ఈ రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని ఒక క్రమపద్దతిలో కాలనియామావళి ప్రకారం ముందుకు పోవాలని సూచించారు. ఎన్‌హెచ్‌ల నిర్మాణంలో లేదా రాష్ట్ర రహదారుల నిర్మాణంలో అవసరమైన భూసేకరణకు కూడా చర్యలు తీసకోవాలన్నారు. ఈవిషంలో ఏమరుపాటు సహించనన్నారు. త్వరలో ప్రధాన కార్యదర్శి స్థాయిలో జిల్లా కలెక్టర్లతో ఒక వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలనీ భూసేకరణకు అత్యంత ప్రాధాన్యనిచ్చి అన్ని రోడ్ల ప్రాజెక్టులను త్వరగా చేపట్టాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఎన్‌హెచ్‌ల అభివృద్ధి సంస్థ విధానపరంగా పట్టణాలకు బైపాస్‌లను వ్యతిరేకిస్తుందన్నారు. భూసేకరణ భారం నుండి వెసులుబాటు, వ్యయ పరిమితులకు లోబడి పాతరోడ్లనే ఎక్కువగా ఉపయోగించేలా 6 రోడ్లను ఎలైన్‌మెంట్‌లను రూపొందించిన ఎన్‌హెచ్‌ల్లో ఎందులో ఉన్న అన్ని పట్టణాలకు బైపాస్‌ల ఏర్పాటుకు సుముఖంగా లేదని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు భూసేకరణ, కట్టడాల కూల్చివేత వంటి ఇబ్బందులు లేకుండా ఎన్‌హెచ్‌ల ఎలైన్‌మెంట్ ఖరారు చేయాలనీ వారిని తుమ్మలకోరారు. ప్రజల అభిష్టాలకు సుముఖంగా ఖమ్మం-సూర్యాపేట, ఖమ్మం-అశ్వరావుపేట, వంటి రోడ్ల ఎలైన్‌మెంట్‌లను రూపొందించాలని, వీలైన ప్రాంతాల్లో, పట్టణాల్లో బైపాస్‌లను ఏర్పాటు చేయాలనీ ఎన్‌హెచ్ అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరాన్ని బట్టి భారత రైల్వేస్, సింగరేణి, ఇరిగేషన్ వంటి సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి ఈరోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సంబంధిత కలెక్టర్ల సమన్వయంతో భూసేకరణ ప్రక్రియ వెంటనే చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

ఓపెన్ యాక్సిస్ విద్యుత్ వినియోగదారులపై

తప్పని అదనపు సర్‌చార్జీ భారం!

కొంటే మాదగ్గరే కొనాలి: డిస్కం - రంగం సిద్ధం చేసుకుంటున్న టిఎస్ఎస్‌పిడిసిఎల్

తక్కువకు వస్తుందని వేరే ఎక్కడ కొన్నా సర్‌చార్జీలు చెల్లించాల్సిందే?

హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు సర్‌చార్జీలు మోపాలని నిర్ణయించిన నేపథ్యంలో త్వరలో పలు సంస్థలకు భారం తప్పేలా లేదు. తెలంగాణ డిస్కంలు ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే సంస్థల నుంచి సర్‌చార్జీలు వసూలు చేసేందుకు అనుమతించాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిని ఆశ్రయించాయి.

గత 2005-06 నుంచి 2014-15 ఆర్థిక సంవత్సరం వరకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు ఎంబెడెడ్ కాస్ట్ మెథడ్ ప్రకారం విద్యుత్ పంపిణీ సంస్థలు ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోలు చేసే విద్యుత్ వినియోగదారుల నుంచి క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీలు వసూలు చేసే వారు. దీని ప్రకారం ప్రతీ యూనిట్‌కు రూ.0.30పైసల నుంచి రూ.1.90పైసల వరకు విద్యుత్ పంపిణీ సంస్థలు ఓపెన్ యాక్సెస్ వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేసే వారు. అయితే ఎంబెడెడ్ కాస్ట్ మెథడ్ ప్రకారం క్రాస్ సబ్సిడీ చార్జీలు వసూలు చేయడం చట్ట విరుద్దమని నేషనల్ టారీఫ్ ప్రకారం ఈ చార్జీలు వసూలు చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలను ఆదేశించాలని కోరుతూ గతంలో ఓపెన్ యాక్సెస్ వినియోగదారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు నేషనల్ టారీఫ్ పాలసీ ప్రాతిపదికన క్రాస్ సబ్సిడీ వసూలు చేయాలని అప్పటి డిస్కంలను ఆదేశించింది. సుప్రీం తీర్పు నేపథ్యంలో నేషనల్ టారీఫ్ పాలసీ ప్రకారం క్రాస్ సబ్సిడీలను వసూలు చేయాలని తెలంగాణ డిస్కంలు నిర్ణయించాయి. దీనిలో భాగంగా సర్‌చార్జీలు వసూలు చేసుకునేందుకు అనుమతించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిని ఆశ్రయించింది. టిఎస్ఎస్‌పిడిసిఎల్ సెక్షన్ 42,2003విద్యుత్ చట్టం ప్రకారం ఓపెన్ యాక్సిస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లకు అనుమతించేందుకు ఈఆర్‌సికి దరఖాస్తు చేసుకుంది.

బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే పరిశ్రమలు, సంస్థలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు సర్‌చార్జీలు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేపట్టే పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థలపై అదనపు సర్‌చార్జీలను వేసేందుకు నిర్ణయించాయి. ఈ విషయంపై 2017-18కు సంబంధించి అదనంగా సర్‌చార్జీలను అనుమతించాలని డిస్కంలు ఇఆర్‌సిని కోరాయి. ఈ నేపథ్యంలోనే వచ్చేనెల 6వ తేదీ లోగా అభ్యంతరాలను, సూచనలు, సలహాలను తెలపాల్సిందిగా ఇఆర్‌సి ఉత్వర్వులు జారీ చేసింది. ఈఆర్‌సి విచారణ జరిపి అనుమతిస్తే ఓపెన్‌యాక్సెస్ వినియోగదారులకు భారం తప్పేలా లేదనేది నిర్వివాదాంశం.

ముత్తూట్ ఫైనాన్స్ దోపిడి కేసులో ప్రధాన నిందితుడు షరీఫ్ అరెస్ట్

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 11 ప్రభాతవార్త: నగరంలో సంచలనం సృష్టించిన మైలార్‌దేవ్‌పల్లి ముత్తూట్ ఫైనాన్స్ దోపిడీ యత్నం కేసులో ప్రధాన నిందితుడు షరీఫ్‌ను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతని వద్ద నుంచి రెండు ఫిస్తోళ్లను, 15 రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా నలభయ్యేళ్లు పైబడిన షరీఫ్ జీవితం మొత్తం నేరచరిత్ర కాగా జైలుకు వెళ్లిన ప్రతిసారి జైలులో జరుగుతున్న పరిచయాలతో రాటుదేలి బయటకు వస్తున్నాడు. చివరికి ముత్తూట్ దోపిడీ కోసం సైతం జైలు పరిచయాలనే ఉపయోగించుకున్నాడు. ఇతని వద్ద లభించిన బుల్లెట్లు పోలీసుల వద్ద నుంచే వీరికి చేరి ఉంటాయని సైబరాబాద్ పోలీసులు అనుమానిస్తున్నారు. ముత్తూట్ దోపిడీ యత్నంలో మొత్తం 8మంది సభ్యుల ముఠా పాల్గొనగా గతంలోనే నలుగురు నిందితులు అర్షద్ ఫలుముద్దీన్ ఖాన్, షఫీయుద్దీన్ నవాబుద్దీన్ సయ్యద్, సంతోష్ దశరథ్ వీర్‌కర్, మహ్మద్ దస్తగిర్‌లను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా ఈ దోపిడీ యత్నానికి సూత్రదారి, కరుడుగట్టిన నేరస్థుడు ముంబయి మలాడ్ వెస్ట్‌కు చెందిన మహ్మద్ షరీఫ్ అబ్దుల్ ఖాదర్ ఖాద్రీ(42)ని అరెస్ట్ చేశారు. మొత్తం దోపిడీ యత్నానికి ఇతనే సూత్రదారి కాగా ఈ ముఠాలో మరో ముగ్గురు నిందితులు రాజేశ్, ఫారుఖ్, షేరుఖాన్‌లు పరారీలో ఉన్నారు.

రాటుదేల్చిన జైలు జీవితం...

ఉత్తరప్రదేశ్‌కు చెందిన షరీఫ్ 20ఏళ్ల క్రితమే ముంబయికి వలస వచ్చాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉండగా, తాజాగా మరో పెళ్లి చేసుకునేందుకు యత్నిస్తున్నట్లు విచారణలో తేలింది. ముంబయికి వచ్చిన కొత్తలో హేర్ కటింగ్ చేస్తూ జీవించిన షరీఫ్ తరువాత స్క్రాప్ వ్యాపారంలోకి ప్రవేశించాడు. ఈ వ్యాపారం చేస్తూనే 2000 సంవత్సరంలో ముంబయిలో దోపిడీకి పాల్పడి థానే సెంట్రల్ జైలుకు వెళ్లాడు. అక్కడ దోపిడీ, దొంగతనాలతో అరెస్టయిన ఫిరోజ్‌తో పరిచయం ఏర్పడింది. జైలులో ఫిరోజ్ నుంచి దోపిడీ మెలుకువలు నేర్చుకున్న షరీఫ్ విడుదలైన తరువాత కూడా తరచూ జైలుకు వెళ్లి ఫిరోజ్‌ను కలిసేవాడు. అతని సూచనల మేరకు సర్దార్‌సింగ్ అనే ఆయుధాల సరఫరా చేసే వక్తిని కలిశాడు. ఈ సమయంలోనే తనకు స్నేహితుడిగా మారిన అర్షద్‌తో పాటు మరికొంత మందితో కలిసి 2008లో మహారాష్ట్ర నందుర్‌బార్‌లో ఓ బంగారం దుకాణంలో దోపిడీ చేసి 1కిలో బంగారం ఎత్తుకెళ్లారు. ఈ కేసులో అక్కడి పోలీసులు ఈ ముఠా మొత్తాని అరెస్ట్ చేయగా షరీఫ్‌కు 7ఏళ్ల జైలు శిక్ష పడింది. దుళై జైలుకు వెళ్లిన షరీఫ్‌కు అక్కడ దొంగనోట్ల కేసులో అరెస్టై శిక్ష అనుభవిస్తున్న షఫీతో పరిచయం ఏర్పడింది. ఈ జైలులో షరీఫ్ దురుసు ప్రవర్తన కారణంగా పోలీసులు ఇతన్ని నాసిక్ జైలుకు తరలించగా అక్కడి నుంచి 2014లో విడుదలయ్యాడు. విడుదలైన అనంతరం షేరుఖాన్ అనే వ్యక్తిని కలిసి 35వేల రూపాయలతో ఒక 9ఎంఎం, ఒక 7.5ఎంఎం ఫిస్తోళ్లను, బుల్లెట్లను కొనుగోలు చేశాడు. వాటిని ఉపయోగించి అక్కడే పరీక్షించి తెచ్చుకున్నాడు.

ముత్తూట్ దోడిపీకి పథకం

కాగా ఫిస్తోళ్ల కొనుగోలు అనంతరం ముత్తూట్‌లో దోడిపీ చేయాలని పథకం వేసిన షరీఫ్ ఇందుకోసం ఓ గ్యాంగ్‌ను తయారు చేశాడు. ఇందులో దుళై జైలులో పరిచయం అయిన షఫీతో పాటు మరో 6గురు సభ్యులు ఉన్నారు. షరీఫ్ ఆదేశాల మేరకు గ్యాంగ్ సభ్యులు గుజరాత్‌లో ఓ టవేరా వాహనాన్ని దొంగిలించారు. దోపిడీ కోసం పలు రాష్ట్రాల్లో తిరిగిన వీరు చివరికి హైదరాబాద్‌లో దోపిడీ చేయాలని నిర్ణయించారు. అనంతరం పలుమార్లు హైదరాబాద్‌కు వచ్చి మైలార్‌దేవ్‌పల్లి ముత్తూట్ కార్యాలయంలో దోపిడీ చేయాలని నిర్ణయించి రెక్కీ నిర్వహించారు.